

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



# ఈద్ ముబారక్



పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలను ముగించుకుని ఈద్ ఉల్ ఫితర్ వేడుకను జరుపుకుంటున్న ముస్లిం సోదరులందరికీ ఈద్ ముబారక్. ఈ రంజాన్ మీ ఇంట సుఖశాంతులను కోరుకుంటున్నాను.



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


# ఈద్ ముబారక్

ముస్లీం సోదర, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు. భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు పూర్తి చేసుకొని ఈద్ – ఉల్ – ఫితర్ జరుపుకుంటున్న ముస్లీంలందరికీ ఆ అల్లా చల్లని దీవెన ఉండాలని కోరుకుంటూ ఈద్ ముబారక్.





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

అమెరికాలో నిన్న జరిగిన ఆంధ్ర విద్యార్థి సాయిష్ వీర హత్య గురించి తెలుసుకుని బాధపడ్డాను. దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులు, స్నేహితులకు నా హృదయపూర్వక సానుభూతి. మృత దేహాన్ని ఆంధ్రప్రదేశ్‌కి తీసుకురావడానికి ఎన్నారై టీడీపీ అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తుంది.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# నా ముందు కుప్పిగంతులు వేయొద్దు

## వైసీపీ శ్రేణులకు చంద్రబాబు హెచ్చరిక



యర్రగొండపాలెంలో రోడ్ షో అడ్డుకునేందుకు వైసీపీ యత్నం
మంత్రి క్యాంప్ కార్యాలయం ముందు ఉద్రిక్తత
రోడ్ షో పై రాళ్ళు రువ్విన వైసీపీ కార్యకర్తలు
చంద్రబాబు సెక్యూరిటీలోని ఎన్ఎస్‌జి కమాండెంట్ సంతోష్‌కుమార్ తలకు గాయం
గట్టిగా ప్రతిఘటించిన టిడిపి శ్రేణులు
హోరు గాలి, భారీ వర్షంలోనూ తగ్గని జనహోరు

ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం రాత్రి యర్రగొండపాలెం లో నిర్వహించిన రోడ్ షో లో ఉద్రిక్తత తలెత్తింది. రాష్ట్రమంత్రి నియోజకవర్గం కావటంతో ఆయన క్యాంప్ కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆ ప్రాంతంలో కొంతమంది వైసీపీ కార్యకర్తలు చంద్రబాబు కాన్వాయ్ పై రాళ్ళు రువ్వి నిలువరించే ప్రయత్నం చేశారు. వైసీపీ శ్రేణులు విసిరిన రాయి చంద్రబాబు సెక్యూరిటీలోని ఎన్.ఎస్.జి.కమాండెంట్ సంతోష్‌కుమార్ తలకు తగడంతో గాయమైంది.వెంటనే అక్కడున్న వైద్యులు సంతోష్ కుమార్‌కు మూడు కుట్లు వేసి ప్రాథమిక VIIIలో

## నేను మీ అందరి రుణం తీర్చుకోవాలనుకుంటున్నా: చంద్రబాబు

జనం రుణం తీర్చుకోవాలనుకుంటున్నా, నేను మీ గుండెల్లో ఉండటమే నా సంకల్పం అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెంలో శుక్రవారం రాత్రి జరిగిన భారీ బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. వైసీపీ పరిపాలనలో రౌడీలు రోడ్డుమీదకు వస్తున్నారు. నాముందు కుప్పిగంతులు వేయవద్దని వైసీపీ నేతలను చంద్రబాబు హెచ్చరించారు. గాలి, వాన భయపడింది. మా తమ్ముళ్ల VIIIలో

## లక్ష్య సాధనలో అలుపెరుగని పయనం



1000 కిలోమీటర్లు పూర్తి
యువగళం సైనికులకు లోకేష్ అభినందన
ఆదోని పట్టణంలో 21వ వార్డు దత్తత శిలాఫలకం ఆవిష్కరణ

లక్ష్యాన్ని చేరుకునే వరకు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలి! యువగళం సైనికులకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. 1000 కి.మీ. చేరుకున్న సందర్భంగా యువనేత పాదయాత్ర 1000 కి.మీ మైలురాయి చేరుకున్న సందర్భంగా ఇప్పటివరకు తనకు వెన్నంటి నిలచిన యువగళం సైనికులను యువనేత 2లో

## ప్రజలు చైతన్యవంతులై తిరుగుబాటు చేయాలి

ఆదోని సభలో నారా లోకేష్ పిలుపు



జగన్ ను తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉంది
జగన్ కుటుంబం బతుకంతా చంచల్ గూడా జైల్లోనే
మంత్రి సురేష్ కు దమ్ముంటే జగన్ ను నిలదీయాలి
ఎస్సీలను కించపర్చినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం
నిరూపించలేకపోతే సాక్షి టీవి, పేపర్లను మూసేస్తారా?
భారతీరెడ్డికి యువనేత నారా లోకేష్ సవాల్

ఈ గడ్డపై నా పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లకు చేరుకోవడం నా అదృష్టం. ఇంకా 3వేల కిలోమీటర్లు నడవాల్సి ఉంది. ప్రజల ఆశీర్వాదంతో వెయ్యి కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేశాను. పేదరికం లేని రాష్ట్రం చూడాలన్నదే నా కల. పాదయాత్ర పూర్తయ్యేలోపు ప్రజల్లో చైతన్యం వచ్చి తిరుగుబాటు చేయాలి. జగన్‌ను తరిమి కొట్టాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజలకు పిలుపు నిచ్చారు. ఆదోని శివారు కడికొత్త క్రాస్ వద్ద జరిగిన బహిరంగసభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ పాదయాత్ర VIలో




వార్నీ, ధరిత్రీ దినోత్సవం అంటే సువిశాలమైన భూములు నొక్కేసాకా ఆడగరు. భూమిని రక్షించుకోవడం గురించి నాలుగు సల్లని మాటలు చెప్పమంటారు, ఆ!



## నేను రైతుబిడ్డను.. రైతుకష్టం తెలిసినవాడిని

అన్నదాతలతో ఆత్మీయసమావేశంలో చంద్రబాబు

టిడిపి మేనిఫెస్టో లో రైతుల సలహాలు, సూచనలు
వ్యవసాయంలో సాంకేతికత ఉపయోగించాలి
రైతు కల సాకారం చేసేవరకు విశ్రమించను
నరేగా పనుల్ని వ్యవసాయంతో అనుసంధానం
నా తండ్రి రైతు అయినందుకు నాకు గర్వంగా వుంది

నేను రైతుబిడ్డను, వ్యవసాయం తెలిసిన మనిషిని. రైతుల కష్టాలు నేరుగా చూసినవాడిని. మీకేంచేయాలో తెలిసినవాడిని. మాతండ్రి రైతు అయినందుకు నిజంగా గర్వపడుతున్నాను. ఆయన బాగాచదివించాడు కాబట్టే, ఉన్నతస్థానానికి రాగలిగాను అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మార్కాపురం లో జరిగిన అన్నదాతల ఆత్మీయ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన పలు ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పారు. తన ఆలోచనలను రైతులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ "నేను రైతుబిడ్డను, వ్యవసాయం తెలిసినవాడిని, రైతులకష్టాలు చూసినవాడిని. మీరు చెప్పే సలహాలు, సూచనలతో తెలుగుదేశం మేనిఫెస్టో ఉంటుంది. పొలంబాట కార్యక్రమంతో అధికారుల్ని, ఎమ్మెల్యేలను రైతులవద్దకు పంపాను. ఈ ముఖ్యమంత్రి ఏనాడైనా ఒక్కరైతు ముఖమైనా చూశాడా? గడపదాటి బయటకు రాని ముఖ్యమంత్రి ఉండటం మన దౌర్భాగ్యం." అని పేర్కొన్నారు. గ్రామాల్ని ప్రపంచానికి అనుసంధానం చేయడం ద్వారా IVలో

ప్రత్యేకం

చైతన్యరథం

# పాదయాత్రలో వెల్లివిరిసిన ఆనందోత్సాహాలు



రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఆదోనిలో చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ఆదోని సిరిగుప్ప సర్కిల్ లో పాదయాత్ర 1000 కిలోమీటర్ల మైలు రాయి చేరుకోవడంతో పార్టీ



కార్యకర్తలు, అభిమానులు, యువగళం సైనికులు ఆనందంతో కేరింతలు కొట్టారు. యాత్ర వెయ్యి కిలోమీటర్ల మైలురాయిని చేరుకున్న సందర్భంగా యువనేత సిరిగుప్ప క్రాస్ వద్ద శిలాఫలకాన్ని



ఆవిష్కరించిన యువనేత... అధికారంలోకి వచ్చాక 21వవార్డును దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఇది తన జీవితంలో మరపురాని ఘట్టంగా అభివర్ణించారు. ఆదోనిలో 77వరోజు యువగళం పాదయాత్రకు జనం పోటెత్తారు. యువకలు, మహిళలు, చిన్నపిల్లలు రోడ్లవెంట బారులు తీరి యువనేతను కలిసేందుకు పోటీపడ్డారు. ప్రధానరహదారికి ఇరువైపులా లోకేష్ ని చూసేందుకు జనం బారులు తీరారు. యువనేతపై పూలవర్షం కురిపిస్తూ, హారతులిస్తూ నీరాజనాలు పట్టారు. తనను కలిసేందుకు వచ్చిన వివిధ వర్గాల ప్రజలను కలిసిన యువనేత ఆప్యాయంగా వారిని పలకరించి సమస్యలు తెలుసుకున్నారు. యువనేతతో ఫోటోలు దిగేందుకు యువతీయువకులు పోటీపడ్డారు. యువనేత వివిధ కూడళ్లకు చేరుకునే సమయంలో రోడ్లన్నీ కిక్కిరిసోయాయి. తనని కలవడానికి వచ్చిన వివిధ వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుంటూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వారి సమస్యలు పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి, పన్నుల భారంతో బతుకు భారంగా మారిందని మహిళలు లోకేష్ వద్ద తమ గోడు విన్నించారు. ఉద్యోగాలు లేక ఇతర ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాలు చేసుకోవాల్సి వస్తుందని యువకులు ఆవేదన వ్యక్తంచేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిత్యావసర సరుకుల ధరలు, పన్నులు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని చెప్పారు. స్థానికంగా పరిశ్రమలు తీసుకొచ్చి, ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని యువతకు భరోసా ఇచ్చి ముందుకు సాగారు. ఆదోని బైపాస్ రోడ్డు బాధితులు, రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్స్ ఫెడరేషన్ విద్యార్థులు, మాలమహానాడు, ఎంఆర్ పిఎస్, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, మోటారు



సైకిల్ మెకానిక్స్, ఫ్లెక్సీ ప్రింటింగ్ కార్మికులు యువనేతను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. సిరిగుప్ప సర్కిల్ లో జరిగిన బహిరంగసభకు ఆదోని నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన జనం పోటెత్తారు. యువగళం పాదయాత్ర వెయ్యికిలోమీటర్ల మైలురాయి చేరుకోవడంతో తెలుగుదేశం పార్టీ కేడర్ లో నూతనోత్సాహం నెలకొంది. ఆదోని శివారు క్యాంప్ సైట్ నుండి ప్రారంభమైన పాదయాత్ర బైపాస్ క్రాస్, ఆర్ట్స్ కాలేజి, దర్గా, ఎమ్మిగనూరు సర్కిల్, రైల్వే స్టేషన్ రోడ్డు, మేదరగేరి బ్రిడ్జి, రాయల్ మిల్ మీదుగా కడికొత్త క్రాస్ వరకు సాగింది. మైనారిటీలకు రంజాన్ తోఫా పంపిణీ రంజాన్ సందర్భంగా ఆదోనిలో మైనారిటీ సోదరులకు యువనేత లోకేష్ రంజాన్ తోఫా పంపిణీ చేశారు. రంజాన్ పర్వదినాన తాను ఆదోనిలో వెయ్యికిలోమీటర్ల మైలురాయి చేరుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. తన పాదయాత్ర దిగ్విజయంగా పూర్తికావడానికి మీ అందరి ఆశీస్సులు, దీవెనలు కావాలని ఈ సందర్భంగా కోరారు.1000 కి.మీ. చేరుకున్న సందర్భంగా 21వ వార్డు దత్తత యువగళం పాదయాత్ర వెయ్యి కిలోమీటర్ల మైలురాయిని చేరుకున్న సందర్భంగా యువనేత లోకేష్ సిరిగుప్ప క్రాస్ వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించిన లోకేష్ ఉద్వేగంగా మాట్లాడారు. 5కోట్ల మంది రాష్ట్రప్రజల ఆశీస్సులతో నా యువగళం పాదయాత్ర 1000 కి.మీ. మైలురాయికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆదోని టౌన్ వార్డ్ 21 ని దత్తత తీసుకోవాలని నిర్ణయించుకున్నాను. కనీస మౌలిక వసతులు లేక దళితులు, బీసీలు, మైనార్టీలు



పడుతున్న బాధలు నేను ప్రత్యక్షంగా చూశాను. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 21వ వార్డ్ ను ప్రగతి పథంలో నడిపించే బాధ్యత నేను తీసుకుంటాను. త్రాగునీరు, డ్రైనేజ్, మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇస్తూ శిలాఫలకం ఆవిష్కరిస్తున్నట్లు యువనేత లోకేష్ పేర్కొన్నారు. లిఈ గడ్డపై 1000 కి.మీ. చేరుకోవడం నా అదృష్టంలి లిఅరాచకాలను ఎండగట్టేందుకు ఆయుధంలా యువగళం. యాత్రపై యువత మనోభావాలను నాతో పంచుకోండి. యువగళం పాదయాత్ర రాయలసీమ గడ్డపై 1000 కిలోమీటర్ల మైలురాయి చేరుకోవడానికి సహాయ, సహకారాలు అందించిన యావత్ రాయలసీమ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ నేలపై 1000 కిలోమీటర్ల యాత్రను పూర్తిచేయడం నా అదృష్టంగా భావిస్తూ, నా యాత్రను సఫలీకృతం చేసిన ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాను. రాయలసీమ ప్రజలకు జగన్మోహన్ రెడ్డి చేసిన అన్యాయాలను ఎండగట్టేందుకు ఈ యాత్ర ఒక ఆయుధంలా ఉపయోగపడింది. రాయలసీమలోని ప్రతి కుటుంబాన్ని సుభిక్షంగా, సుభిక్షంగా మార్చాలన్నది నా ఆకాంక్ష. రాష్ట్రంలో జగన్ అరాచకపాలనను అంతమొందించేందుకు నేను యువగళం పాదయాత్రకు శ్రీకారం చుట్టాను. ఈ సందర్భంగా యువత ఆలోచనలు, అభిప్రాయాలను ఈ దిగువ వాట్సాప్ నెంబర్ లో నేరుగా నాకు తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. వాట్సాప్ నెం. 96862 96862, Registration form: https://yuvagalam.com//register, Email Id: suggestionsyuvagalam@gmail.com ద్వారా మీ మనోభావాలను నేరుగా నాతో పంచుకోవచ్చు.

పెంచుకుంటూ పోతానన్నది పెట్రోలు రేట్లా జగన్?! ఆదోనిలోని ఒక పెట్రోలు బంకువద్ద సెల్ఫీ దిగిన లోకేష్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో పెట్రోలు ధరలు జగన్ పాపాల చిట్టా మాదిరిగా రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఆదోనిలోని భారత్ పెట్రోలు బంకు వద్ద లీటరు పెట్రోలు ధర రూ.111.31, డీజిల్ ధర రూ.99.09 రూపాయలు కాగా, పొరుగున ఉన్న కర్నాటకతో పోలిస్తే పెట్రోలు 13రూపాయలు, డీజిల్ ధర 10రూపాయలు అధికం. ఎన్నికలప్పుడు జగన్ పెంచుకుంటూ పోతానంటే అమాయక ప్రజలు నమ్మి ఓట్లు గుద్దేశారు. అధికారంలోకి వచ్చాక ఆకాశమేహద్దుగా రోజురోజుకు పెంచుతూ పోతున్న పెట్రోలు, డీజిల్, నిత్యవసరాలు, ఇంటిపన్నులు, కరెంటు చార్జీలు చూశాక గానీ జలగన్న నిజస్వరూపమేమిటో జనానికి అర్థం కాలేదు. ఒక్కఛాన్స్ తో నిండామునిగిన ఎపి ప్రజలనోట ఇప్పుడు సైకో పోవాలి...సైకిల్ రావాలి అనే మాటలే వినవస్తున్నాయని యువనేత వ్యాఖ్యానించారు.

**అభివృద్ధి అంటే స్టిక్కర్లు, రంగులు వేసుకోవడమా?**

ఆదోనిలోని వెంకన్నపేట వార్డు సచివాలయం సెల్ఫీ దిగిన లోకేష్ ముఖ్యమంత్రి జగన్ పై ఘాటువ్యాఖ్యలు చేశారు. పూర్వాశ్రమంలో ఇక్కడ వేలాది పేదప్రజల ఆకలితీర్చే అన్న క్యాంటీన్ ఉండేది. అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ఎక్కడా ఒక్క ఇటుక పెట్టడం చేతకాలేదు కానీ, మేం ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ భవనాన్ని సచివాలయంగా మార్చేసి తమ పార్టీ రంగులు వేసుకున్నారు. ఇంకా ఎంతకాలం ఈ స్టిక్కర్ల బతుకు జగన్మోహన్ రెడ్డీ అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



# 1000 కిలోమీటర్ల మైలురాయికి చేరుకున్న యువగళం

## లక్ష్యం దిశగా దూసుకుపోతున్న అలుపెరగని యోధుడు లోకేష్





ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సాగుతున్న అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన చారిత్మాత్మక యువగళం పాదయాత్ర 5కోట్లమంది రాష్ట్రప్రజల ఆశీస్సులతో 1000 కిలోమీటర్ల మైలురాయిని చేరుకుంది. జనవరి 27వతేదీన చిత్తూరు జిల్లా కుప్పం నుంచి పాదయాత్ర ప్రారంభించిన యువనేత ఉక్కుసంకల్పంతో అవిశ్రాంతంగా లక్ష్యం దిశగా దూసుకుపోతున్నారు. 77రోజులపాటు 27 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో లక్షలాది ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువనేత సఫలీకృతమయ్యారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఉమ్మడి అనంతపురంలో 9 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఉమ్మడి కర్నూలు జిల్లాలో 4 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొనసాగిన యువగళం పాదయాత్ర 77వరోజు ఆదోనిలో వెయ్యి కిలోమీటర్ల మైలురాయిని చేరుకుంది. ఇంతింతై వటుడింతై అన్నచందంగా రోజురోజుకు యువనేత లోకేష్ పాదయాత్రకు ప్రజలనుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోంది. 400 రోజుల్లో 4వేల కిలోమీటర్లు చేరుకోవాలని పాదయాత్ర ప్రారంభించిన లోకేష్.. వడివడిగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నారు. రోజుకు సగటున 10కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించాలని తొలుత నిర్ణయించగా, లక్ష్యానికి మించి ఇప్పటివరకు పాదయాత్ర చేసిన 77రోజుల్లో సగటున రోజుకు 13కిలోమీటర్లు నడక సాగించారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా అడగడుగునా వేలాది ప్రజలు యువనేతను కలిసి సమస్యలు చెబుతుండగా, మరికొందరు వినతిపత్రాల రూపంలో సమస్యలు తెలియజేస్తున్నారు. వివిధ వర్గాల ప్రజల నుంచి ఇప్పటివరకు 1,300 వినతిపత్రాలు యువనేతకు అందాయి. యువత, మహిళలు, రైతులు, వ్యాపారులు, ఐటీ ప్రొఫెషనల్స్, కార్మికులు, విద్యార్థులు, వివిధ సామాజికవర్గాల ప్రతినిధులతో ముఖాముఖి సమావేశాలు ఏర్పాటుచేస్తూ అధికారంలోకి వస్తే ఆయా వర్గాలకు తాము ఏం చేస్తామన్నది స్పష్టంగా తెలియజేస్తున్న తీరు అందరినీ ఆకట్టుకుంటోంది. ముఖాముఖి సమావేశంలో వివిధ వర్గాల ప్రజలు అడిగే ప్రజలకు నిర్మొహమాటంగా సమాధానాలిస్తున్నారు.

**యువగళం గొంతునొక్కేందుకు విఫలయత్నాలు**

యువగళం పాదయాత్రకు ప్రజలనుంచి వస్తున్న అనూహ్య స్పందనతో ప్రభుత్వ పెద్దల్లో వణుకు మొదలైంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో యువనేత ప్రచారరథం మొదలు నిలబడే స్టూల్ వరకు అన్నీ లాగేసి గొంతునొక్కే ప్రయత్నం చేశారు. యువనేత లోకేష్ ఏ మాత్రం వెన్నుచూపకుండా కోట్లాదిమంది ప్రజల గొంతుకనే తనగళంగా వినిపిస్తూ రెట్టింపు ఉత్సాహంతో ముందుకుసాగారు. కుప్పంలో యువగళం పాదయాత్ర ప్రారంభం మొదలు తంబళ్లనియోజకవర్గం వరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రతి 20 కిలోమీటర్లకు ఒకటి చొప్పున మొత్తంగా 25పోలీసు కేసులు నమోదయ్యాయి. సగటున రెండురోజులకు ఒక కేసు చొప్పున బనాయించారంటే యువగళం గొంతునొక్కేందుకు ప్రభుత్వం ఎంత తీవ్రంగా ప్రయత్నించిందో అర్థం చేసుకోవచ్చు. ఇందులో యువనేత లోకేష్ పై 3కేసులు నమోదు చేశారు. ప్రచార రథం, సౌండ్ సిస్టమ్, మైక్, స్టూల్ తో సహా అన్నింటినీ పోలీసులు సీజ్ చేశారు. చివరకు వైసిపి పెద్దలు ఏస్థాయికి దిగజారారంటే పీలేరులో బాణాసంచా కాల్చారని కూడా అక్కడి ఇన్ చార్జి నల్లారికిషోర్ కుమార్ రెడ్డి, మరికొందరిపై పోలీసులు 3కేసులు నమోదు చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనకు ఇది పరాకాష్ట. యువనేత లోకేష్ తో పాటు టీడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, కుప్పం పీఎస్ మనోహర్, పలమనేరు ఇన్ చార్జి అమర్ నాథ్ రెడ్డి, చంద్రగిరి ఇన్ చార్జి పులివర్తి నాని, పీలేరు ఇన్ చార్జి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిలతో సహా పలువురు టీడిపి నేతలపై పోలీసులు తప్పుడు కేసులు నమోదుచేశారు.

**యువగళం దెబ్బకు మైండ్ బ్లాంక్**

యువగళం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో యాత్ర పూర్తయ్యే సమయంలో జరిగిన 3 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయదుందుభి మోగించడంతో పాటు, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానంలో టీడీపీ విజయకేతనం ఎగురవేసింది. దీంతో అధికారపార్టీ పెద్దల మైండ్ బ్లాంక్ అయింది. రాష్ట్రవ్యాప్తంగా 109 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో వైసిపి కోట్లాది రూపాయలు వెదజల్లినా విజ్ఞులైన యువఓటర్లు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకే పట్టం కట్టారు. ప్రజాచైతన్యమే లక్ష్యంగా సాగుతున్న యువగళం పాదయాత్రకు అడ్డంకులు సృష్టించడం వల్ల ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుండటంతో, ఈ విషయాన్ని పసిగట్టిన అధికారపార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి యువగళం యాత్రపై తప్పుడు కేసులకు స్వస్తిపలికింది. అయితే అక్కడక్కడా వైసిపి నేతలు రెచ్చగొడుతున్నా ఏ మాత్రం సంయమనం కోల్పోకుండా యువగళం లక్ష్యం దిశగా ముందుకు సాగిపోతోంది.

**పదునైన ప్రసంగాలు, స్థానిక ఎమ్మెల్యేల అవినీతి చిట్టాను ప్రజల్లో ఎండగట్టడంతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు:**

యువనేత లోకేష్ తాను పాదయాత్ర నిర్వహించే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకచోట బహిరంగసభ నిర్వహిస్తూ వాడి,వేడి వాగ్బాణాలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నారు. రాష్ట్రంలో నాలుగేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనా వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. ప్రతి బహిరంగసభలో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతిని ఆధారాలతో సహా బట్టబయలు చేస్తుండటంతో అధికారపార్టీ నేతలకు ముచ్చెమటలు పడుతున్నాయి. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఆయా నియోజకవర్గాల్లో తాము ఏంచేస్తామని స్పష్టంగా చెబుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరుతున్న తీరు ప్రజలను ఆకట్టుకుంటోంది. చిత్తూరు జిల్లా పర్యటనలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను ఎత్తిచూపుతూ పాపాల పెద్దిరెడ్డీ... అంటూ సింహగర్జన చేశారు. చిత్తూరు జిల్లాకు ఎవరేంచేశారో చర్చకు రావాలంటూ యువనేత విసిరిన సవాల్ కు ఉక్కిరిబిక్కిరైన మిథున్ రెడ్డి... చివరకు ఎన్నికల కోడ్ నెపంతో లోకేష్ ను జిల్లానుంచి పంపించేశారంటే ఎంతలా భయపడుతున్నారో అర్థం చేసుకోవచ్చు.

**సెల్ఫీ ఛాలెంజ్ తో ఉక్కిరిబిక్కిరి:**

యువనేత నారా లోకేష్ తమ హయాంలో తెచ్చిన పరిశ్రమల వద్ద సెల్ఫీలు దిగుతూ విసురుతున్న సవాళ్లకు అధికారపార్టీనేతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కియా, డిక్సన్, టిసిఎల్, జోహో కంపెనీల వద్ద సెల్ఫీలు దిగి నా హయాంలో తెచ్చిన పరిశ్రమలు ఇవి, మీరు ఏం తెచ్చారో చెప్పాలంటూ ప్రభుత్వానికి ఛాలెంజ్ చేశారు. ఇది ప్రజలను ముఖ్యంగా యువతీయువకులను ఆకట్టుకుంటోంది. అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ మూసివేసిన అన్నాక్యాంటీన్లు, దిశ పోలీస్ స్టేషన్, ఫిష్ ఆంధ్రా పాయింట్ల వద్ద సెల్ఫీ దిగుతూ పదునైన విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. దీంతో పాటు అధికారపార్టీ పెద్దల అవినీతిని ఎండగడుతూ చేస్తున్న సెల్ఫీ ఛాలెంజ్ లు ప్రకంపనలు సృష్టిస్తున్నారు. చిత్తూరు జిల్లాలోని పూతలపట్టు, సత్యవేడు, పుంగనూరు, పీలేరు, మదనపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గాలను పెద్దిరెడ్డి కుటుంబం తమ అక్రమాలకు అడ్డాగా మార్చుకుంది. పిఎల్ఆర్ కంపెనీకి చెందిన టిప్పర్లలో గ్రావెల్, ఇసుక ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్న తీరును లోకేష్ సెల్ఫీద్వారా ప్రజల కళ్లకట్టారు. ధర్మవరం అసెంబ్లీ నియోజకర్గంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ధర్మవరం చెరువు, ఎర్రగుట్టలను ఆక్రమించి నిర్మించిన ఫామ్ హౌస్ ను వీడియో ఆధారాలతో సహా బయటపెట్టారు. నియోజకవర్గం నుంచి పొరుగురాష్ట్రాలకు తరలిస్తున్న ఇసుక లారీల వద్ద సెల్ఫీ దిగి అవినీతిని ఎండగట్టారు. తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి అక్రమ ఇసుక తవ్వకాలను కూడా బట్టబయలు చేశారు. కర్నూలుజిల్లాలో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అవినీతి, అక్రమాలను



చైతన్యరథం

# 1000 కిలోమీటర్ల మైలురాయికి చేరుకున్న యువగళం

ఆధారాలతో సహా బయటపెట్టారు. బెంజిమంత్రి భూ కబ్జా బాగోతాలు, కర్ణాటక మద్యం అక్రమ వ్యాపారాన్ని బయటపెట్టారు. ప్రభుత్వ ధర ప్రకారం 180ఎకరాల ఇటీనా భూములను కొనుగోలు చేసి రైతులకు అందిస్తామని బెంజ మంత్రిని ఇరకాటంలో పెట్టారు.

**సెల్ఫీ విత్ లోకేష్ లోకేష్ కార్యక్రమానికి అనూహ్య స్పందన:**

ప్రతిరోజూ ఉదయం అభిమానులతో యువనేత నిర్వహిస్తున్న సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమానికి అనూహ్యమైన ఆదరణ లభిస్తోంది. ప్రతిరోజు సగటున 1000 నుంచి 1500 మంది కార్యకర్తలు, అభిమానులు యువనేతతో ఫోటోలు దిగుతున్నారు. అభిమానులు ఫోటోలు దిగిన తర్వాత ఫేస్ రికగ్నషన్ టెక్నాలజీ ద్వారా నేరుగా వారి వాట్సాప్ కు ఫోటో చేరుతోంది. తనను కలిసేందుకు వచ్చిన ఏ ఒక్కరినీ నిరాశపర్చకుండా ఆప్యాయంగా పలకరిస్తూ ఫోటోలు దిగుతున్నారు. ఈ ఫోటోల పట్ల అభిమానులు, కార్యకర్తలు అమితానందం పొందుతున్నారు.

**ప్రతి 100 కిలోమీటర్లకు ఓ వరం**

యువగళం పాదయాత్ర సందర్భంగా యువనేత నారా లోకేష్ సరికొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. ప్రతి వందకిలోమీటర్ల మజిలీలో ఒక శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తూ... తాము అధికారంలోకి వచ్చిన ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాన్ని చేపడతామని ప్రకటిస్తున్నారు.

యువనేత పాదయాత్ర 8వరోజు పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యంలో 100కిలోమీటర్ల మైలురాయిని చేరుకుంది.ఈ సందర్భంగా బంగారుపాళ్యంలో కిడ్నీవ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు శిలఫలకాన్ని ఆవిష్కరించారు.

16వరోజు జిడినెల్లూరు నియోజకవర్గం కత్తెరపల్లిలో 200 కిలోమీటర్లకు చేరుకున్న సందర్భంగా అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో జిడి నెల్లూరులో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. 23వరోజు శ్రీకాళహస్తి నియోజకవర్గం తొండమానుపురం వద్ద యాత్ర 300 కిలోమీటర్లకు చేరుకున్న సందర్భంగా అక్కడ 13 గ్రామాలకు తాగునీరందించే రక్షిత మంచినీటి పథకాన్ని అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో చేపడతామని ప్రకటించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. యువగళం పాదయాత్ర 31వరోజు 400 కి.మీ చేరుకున్నసందర్భంగా పాకాల మండలం నేంద్రగుంట మజిలీలో ఆధునిక వసతులతో 10 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసేందుకు శిలాఫలకం వేశారు. 39వరోజు మదనపల్లి శివారు చినతిప్పసముద్రంలో పాదయాత్ర 500వరోజుకు చేరుకున్న సందర్భంగా మదనపల్లిలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్, కోల్డ్ స్టోరేజి ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. 47వరోజు కదిరి నియోజకవర్గం చిన్నయ్యగారిపల్లి వద్ద పాదయాత్ర 600 కి.మీ. చేరుకున్న సందర్భంగా ఆ ప్రాంతంలో టెంపుల్ టూరిజం సర్క్యూట్ ఏర్పాటుచేస్తామని ప్రకటించారు.55వరోజు పెనుగొండ నియోజకవర్గం గుట్టూరు వద్ద 700 కిలోమీటర్ల మైలురాయి చేరుకున్న సందర్భంగా గోరంట్ల, మడకశిర ప్రాంతాల తాగు,సాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి హంద్రీనీవా కాల్వ నుంచి ఎత్తిపోతల పథకం నిర్మిస్తామని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.యువగళం పాదయాత్ర 63వరోజు 800 కిలోమీటర్ల మైలురాయి చేరుకున్న సందర్భంగా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం మార్తాడు వద్ద చీనీ ప్రాసెసింగ్ యూనిట్ కు యువనేత శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.యువగళం పాదయాత్ర 70వరోజు నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం ప్యాపిలిలో ఈరోజు 900 కి.మీ. మైలురాయి చేరుకుంది. ఈ సందర్భంగా ఆలూరు, పత్తికొండ, డోన్, బనగానపల్లె నియోజకవర్గాల ప్రజలకు తాగు, సాగు నీరందించే గుండాల ప్రాజెక్టు నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరించారు.యువగళం పాదయాత్ర 77వరోజు ఆదోనిలోని సిరిగుప్ప క్రాస్ వద్ద 1000 కి.మీ. మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రకటించిన యువనేత అక్కడ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. లక్ష్యాన్ని చేరుకునేవరకు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలి!

**యువగళం సైనికులకు లోకేష్ అభినందనలు**



1000 కి.మీ. చేరుకున్న సందర్భంగా యువనేత పాదయాత్ర 1000 కి.మీ మైలురాయి చేరుకున్న సందర్భంగా ఇప్పటివరకు తనకు వెన్నంటి నిలచిన యువగళం సైనికులను యువనేత నారా లోకేష్ అభినందించారు. అధికారపార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా జనవరి 27న పాదయాత్ర ప్రారంభం నుంచి వివిధ కమిటీలు క్రమశిక్షణతో యాత్ర సజావుగా సాగేలా అహర్నిశలు పనిచేస్తున్నాయని కొనియాడారు. రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా తాను చేస్తున్న చారిత్రాత్మక యువగళం పాదయాత్రలో సేవలందిస్తున్న వివిధ కమిటీలు, వాలంటీర్లను యువనేత లోకేష్ పేరుపేరునా అభినందిస్తూ... లక్ష్యాన్ని చేరుకునేవరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని కోరారు. యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను ముందుకు నడిపించడంలో 13కమిటీలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. యువగళం ప్రధాన సమన్వయకర్త కిలారు.రాజేష్ నేతృత్వంలో ఈ కమిటీలు అనుక్షణం యువనేతను వెన్నంటి ఉండి యాత్ర సజావుగా సాగేందుకు సహకారం అందిస్తున్నాయి. వీరితోపాటు 100మంది పసుపు సైనికులు వాలంటీర్లుగా వ్యవహరిస్తూ యువనేతను రేయింబవళ్లు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు.

1. యువగళం పాదయాత్ర మెయిన్ కోఆర్డినేటర్ - కిలారు రాజేష్
2. యువగళం అధికార ప్రతినిధులు - ఎం ఎస్ రాజు, దీపక్ రెడ్డి.
3. మీడియా కమిటీ - మెయిన్ కోఆర్డినేటర్ బి.వి. వెంకట రాముడు. సభ్యుడు జస్వంత్.
4. భోజన వసతుల కమిటీ - మద్దిపట్ల సూర్యప్రకాష్, సభ్యుడు లక్ష్మీపతి.
5. వాలంటీర్ కోఆర్డినేషన్ కమిటీ - రవి నాయుడు. ప్రణవ్ గోపాల్.
6. రూట్ కోఆర్డినేషన్ కమిటీ - రవి యాదవ్.
7. అడ్వాన్స్ టీమ్ కమిటీ - డూండీ రాకేష్, నిమ్మగడ్డ చైతన్య, శ్రీరంగం నవీన్ కుమార్, ప్రత్తిపాటి శ్రీనివాస్.
8. వసతి ఏర్పాట్ల కమిటీ - జంగాల వెంకటేష్, నారా ప్రశాంత్, లీలా, శ్రీధర్, ఐనంపూడి.రమేష్.
9. యువగళం పిఆర్ టీమ్ - కృష్ణా రావు. మునీంద్ర, కిషోర్.
10. యువగళం సోషల్ మీడియా కోఆర్డినేషన్ - కౌశిక్. అర్జున్.
11. అలంకరణ కమిటీ - మలిశెట్టి వెంకటేశ్వర్లు. బ్రహ్మం.
12. రూట్ వెరిఫికేషన్ కమిటీ - అమర్నాథ్ రెడ్డి. కస్తూరి కోటేశ్వరరావు.
13. తాగునీటి సదుపాయం - భాస్కర్. వెంకట్

**విరామం లేని యువగళం**

యువగళం పాదయాత్ర విరామం లేకుండా ముందుకు సాగుతోంది. 77రోజుల ప్రయాణంలో యువనేత కేవలం మూడు సార్లు తప్పని పరిస్థితుల్లో మాత్రమే సెలవులు తీసుకోవాల్సి వచ్చింది. 1. తారకరత్న మరణం 2.ఎన్నికల కోడ్ 3.ఉగాది సందర్భంలో మాత్రమే లోకేష్ పాదయాత్రకు విరామం ఇచ్చారు. దీనిపై ప్రజల్లో విపరీతమైన చర్చ జరుగుతోంది. గతంలో వీక్లీ ఆఫ్ పాదయాత్రను చూసిన ప్రజలు నేడు విరామం లేని పాదయాత్రపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. కాళ్లకు బొబ్బలు వచ్చినా వాటిని సైతం లెక్కచేయకుండా కష్టాల్లో ఉన్న ప్రజల చెంతకు చేరేందుకు యువనేత వెనకడుగు వేయడం లేదు. శని, ఆదివారాల్లో కూడా లోకేష్ పాదయాత్రను కొనసాగిస్తున్నారు.

**యువగళం లోకేష్..తగ్గని జోష్**

- పాదయాత్రలో నారా లోకేష్ ఉరిమే ఉత్సాహం
- డైట్, వ్యాయామం, టైమింగ్, నిద్ర ప్లానింగ్ తో చక్కని ఫిట్నెస్
- యువనేతతో పోటీపడి నడవలేకపోతున్న టిడిపి నేతలు

యువగళం పాదయాత్ర 77రోజులు, వెయ్యి కిలోమీటర్ల మైలు రాయిని చేరుకుంది. అయినా లోకేష్ లో ఎక్కడా జోష్ తగ్గలేదు. ఉరిమే ఉత్సాహంతో దూసుకుపోతున్నారు. లోకేష్ని అందుకోలేక యువకులు సైతం పరుగులు పెట్టాల్సి వస్తోంది. పాదయాత్రలో పాల్గొనాలంటే ముందుగా ఓ ఐదు రోజులుగా పరుగు అలవాటు చేసుకోవాలి అంటూ టిడిపి గ్రూపుల్లో చర్చించుకుంటున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకూ యువగళం షెడ్యూల్ చూస్తే ఊపిరి సలపని విధంగా రూపొందించారు. ఉదయం క్యాంప్ సైట్ వద్ద సెల్ఫీ విత్ లోకేష్, తరువాత వివిధ సామాజికవర్గాలు, సంఘాలతో సమావేశాలు, పాదయాత్రలో ముఖాముఖిలు, బహిరంగసభలు, నాయకులతో సమీక్షలు.. పోలీసుల అడ్డంకులు-వైసీపీ కవ్వింపులను ఎదురొడ్డి మరీ పూర్తి చేస్తున్నారు. షెడ్యూల్‌లో ఏ ఒక్కటీ మిస్ కాకుండా ఓపిక, సహనం, శక్తితో నారా లోకేష్ పూర్తి చేస్తున్న తీరుతో పార్టీ నేతలే ఆశ్చర్యపోతున్నారు. లోకేష్ కష్టం దగ్గరుండి చూసిన వాళ్లు కన్నీళ్లు పెడుతున్నారు. పట్టుదల, క్రమశిక్షణ, ఫిట్నెస్ వంటి విషయాలలో తండ్రి చంద్రబాబును తనయుడు లోకేష్ మించిపోయాడు. 77రోజుల్లో గరిష్టంగా రోజుకి 20 కిలోమీటర్లు నడిచిన రోజులున్నాయి.నారా లోకేష్ తీసుకునే ఆహారం, వ్యాయామం, నిద్ర సమయంపై తెలుగుదేశం నేతలు ఆచరించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

**యువనేత నారా లోకేష్ దినచర్య-ఆహారపు అలవాట్లు:**

ఉదయం:-

6:00: క్యాంప్ సైటులో నిద్రలేస్తారు.

6:30: ఫ్రెష్ అయి బ్లాక్ కాఫీ తాగుతారు

7:00: పేపర్లు చదివి, పీఆర్ టీమ్ బ్రీఫింగ్ తీసుకుంటారు.

7:30: అరగంట సేపు వ్యాయామం.

8:15: స్నానం చేసి రెడీ అవుతారు.

8:15-8:30: అల్పాహారం తీసుకుంటారు.

8:30 -9:30: సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమం.

9:30: పాదయాత్ర ప్రారంభం అయ్యాక లీటర్ వరకూ నీరు తీసుకుంటారు.

మధ్యాహ్నం:

12.00 గంటలకు కొబ్బరినీళ్లు త్రాగుతారు.

1:00- 1:30 మధ్యాహ్న భోజనం (క్వినోవా విత్ వెజిటబుల్స్). అల్లం టీ

1:30-2:00 నాయకులతో భేటీ.

3:00: పాదయాత్ర ప్రారంభం

4:00: లీటర్ మంచినీరు తీసుకుంటారు.

5.00: కొబ్బరినీళ్లు త్రాగుతారు.

7:00: పాదయాత్ర ముగించుకుని విడిది కేంద్రానికి చేరుకుంటారు.

7:00-7:30: నాయకులతో సమీక్ష

8:00-8:15: రాత్రి భోజనం (లైట్)

# నేను రైతుబిడ్డను.. రైతుకష్టం తెలిసినవాడిని

(మొదటిపేజి తరువాయి)

రైతులు పండించే ఉత్పత్తుల్ని ఈ ట్రేడింగ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా అమ్ముకోవచ్చు. వ్యవసాయంలో సాంకేతికత ఉపయోగించాలి. భూమి ఎలాంటిది.. ఎలాంటి పంటవేయాలి..ఎలాంటి ఎరువులు వేయాలో ఆలోచిస్తే, అలాంటి ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుంది. ప్రకృతివ్యవసాయాన్ని రాష్ట్రంలో అమలుచేయడానికి రైతులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాము. మహారాష్ట్ర నుంచి సుభాష్ పాలేకర్ ను పిలిపించి. రైతులకు ఉపయోగపడే సూచనలు. సలహాలు ఇప్పించాము. అని చెప్పారు. రైతుల సమస్యలపై శ్రద్ధపెట్టాను కాబట్టే. వారికి నీటివసతి కల్పించడమే ప్రధాన ఉద్దేశ మని భావించి, నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టాను. వ్యవసాయరంగంలో ఆధునికీకరణ కోసం హార్వెస్టర్లు. స్ప్రింక్లర్లు. ట్రాక్టర్లు. ఇతరత్రా యంత్రపరికరాలు సబ్సిడీపై అందించాము. రైతులువారిఉత్పత్తుల్ని నిల్వచేసుకోవడానికి కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేయించామన్నారు. యాప్ లసాయంతో ట్యాక్సీలు. బైక్ లను బుక్ చేసుకొని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరినట్లే. రైతులుకూడా వారు పండించే ఉత్పత్తుల్ని మార్కెట్ చేసుకోవడానికి. మంచి ధరకు అమ్ముకోవడానికి కొనుగోలుదారులతో నేరుగా కనెక్ట్ కావొచ్చు. ఫోన్ లోని యాప్ తో మీవద్దఉంటే యంత్రాలు. ట్రాక్టర్లను కూడా ఇతరులకు అద్దెకు ఇవ్వొచ్చు. తగినరుసుం వసూలుచేయవచ్చు అని చెప్పారు. అలానే విపరీతమైన పురుగుమందుల వాడకంతో రైతులు నష్టపోతున్నారు. ఎలాప డతే అలా పురుగుమందులు పిచికారీ చేయడం వల్ల పంటలకు నష్టం కలుగుతోంది. డ్రోన్లతో పంటలకు వచ్చిన తెగుళ్ళు. పురుగుల్నికనిపెట్టి. వాటిసాయంతోనే పురుగు మందుల్ని చల్లితే చాలావరకు రైతులకు మేలుకలుగుతుందన్నారు.ఏ పంట పండించాలి? ఏ నేలలో ఏపంట అయితే బాగా పెరుగుతుంది? కాలానుగుణం గా ప్రజల అవసరాలకు తగినట్టు ఏపంటలు పండించాలనే ఆలోచన రైతులు చేయాలి . దానికి తగిన అధ్యయనంచేసి. మీకున్నభూముల్లో ఏపంటలు వేస్తే, మీకు ఆదా యం పెరిగి మీరు సంతోషంగా ఉంటారో ఆలోచిస్తున్నాను. ఏ రైతు ఇబ్బందిపడకూడ దు అన్నదే నాఆలోచన. దానికి అనుగుణంగా మీఆలోచనల్లో మార్పురావాలి అని సూచించారు. ఒకపని అనుకుంటే దాన్ని సాకారంచేసేవరకు నేను నిద్రపోను. ఆ విషయం మీకు కూడా తెలుసు. హైదరాబాద్ నగరాన్ని ఎలామార్చానో మీరుచూశారు. 25ఏళ్లలోనే ప్రపంచంలోనే ఎక్కువమంది కోటీశ్వరులు ఉండే నగరంగా హైదరాబాద్ మారిందంటే తెలుగుదేశం ముందుచూపే కారణం అని పేర్కొన్నారు.

**మోటార్లకు మీటర్ల తో రైతుల మెడకు ఉచ్చు**

మీ చుట్టూ ఉండే వారిపిల్లలే ప్రపంచంలో వివిధరంగాల్లో రాణిస్తున్నారు. ఒకప్పుడు రోడ్లు సరిగా లేనిప్రాంతాలు నేడు అభివృద్ధిచెందాయి. కరెంట్ ఉత్పత్తికి బొగ్గు, నీరే కాకుండా ఎండను వినియోగిస్తున్నాం. అదే ఆలోచనతో మీ పొలాల్లో మీరు ఎండద్వా రా కరెంట్ ఉత్పత్తిచేసుకునేలా ఫ్రీగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటుచేయించాను. కానీ మీరు ఒక్కఛాన్స్ అన్న వాడిని నమ్మి మోసపోయారు. ఇప్పుడు మీ పొలాల్లోని నీటిమోటార్లకు మీటర్లు పెడుతున్నాడు. మీ మెడలకు ఉచ్చు బిగిస్తున్నాడు అని చంద్రబాబు హెచ్చరించారు. రైతులకు పంటలబీమా ఉండేది. దానికి సంబంధించిన




సొమ్ములో కొంత కేంద్రం కడితే మిగిలింది రాష్ట్రప్రభుత్వం. రైతులు కట్టేవారు. పంటలు నష్టపోతే, ఆ సొమ్ము మీకు వస్తుందనే నమ్మకం ఉండేది. కానీ ఈముఖ్యమంత్రి పంటలబీమా సొమ్ముకట్టకుండా కట్టానని అసెంబ్లీలోనే అబద్ధాలు చెప్పాడు. మొట్టమొదటిసారి రైతులకోసం నాజీవి తంలో అసెంబ్లీలోని పోడియంవద్ద నేలపై కూర్చున్నాను. పంటలబీమా సొమ్ము కట్ట నిప్రభుత్వ డొల్లతనాన్ని బయటపెట్టాను. జగన్ నోరువిప్పితే అబద్ధమే. ఎవరైనా ప్రశ్నిస్తే దౌర్జన్యమే అని ఆవేదన వ్యక్తం చేశారు. 1995లో నేను ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా ఆదాయం లేదు. జీతాలు ఇవ్వ లేని పరిస్థితి. అలాంటిరాష్ట్రాన్ని బాగుచేయడంకోసం 9ఏళ్లుకష్టపడ్డాను. దానిఫలితమే రాష్ట్రం విడిపోయినా, హైదరాబాద్ లాంటి నగరం మనముందు ఉంది. అమరావతి నిర్మాణంకోసం రైతులు స్వచ్ఛందంగా 34వేలఎరాలు ఇచ్చారు. దాన్ని నిర్మించడం చేతగాని ముఖ్యమంత్రి కులం, ప్రాంతం అని విద్వేషాలు రాజేశాడు. శ్మశానమని, ఎడారని, నిర్మాణాలకు పనికిరాదని విషప్రచారంచేసి, బంగారం లాంటి నగరాన్ని నాశ నం చేశాడు. ప్రజలకోసం నిర్మించాలనుకున్న ప్రజారాజధాని అమరావతిని పాడుచేశాడు అని ఆరోపించారు. ప్రజలకోసం, రాష్ట్రంకోసం భూములిచ్చిన రైతులపై తప్పుడుకేసులు పెట్టి, వారిని వేధిస్తున్నాడు. ప్రశ్నించిన వారిని జైళ్లకు పంపుతున్నాడు. ఆఖరికి బాబాయ్ ని చంపి, ఎన్నివిన్యాసాలు చేస్తున్నాడో చూస్తున్నారు కదా! ఏంటీ అరాచకం...ఎన్నాళ్లు ఇలా? గొర్రె కసాయిని నమ్మినట్టు నరహంతకుడిని నమ్మితే ఏమవుతారు? అని ప్రశ్నించారు. రాష్ట్రంపై రూ.10లక్షలకోట్ల అప్పుఉంది. అదంతా జగన్మోహన్ రెడ్డో, నేనో తీర్చము. మీరే తీర్చాలి. ఆ భారం మీపైనే పడుతుంది. పరిపాలించేవాళ్లు శాశ్వతం కాదు.. సమాజం..రాష్ట్రం శాశ్వతమనే ఆలోచన లేని వ్యక్తి జగన్. అందుకే అన్నివర్గాల ప్రజ లు బాధపడుతున్నారన్నారు. మీరు చెప్పిన ప్రతిఅంశాన్ని గుర్తుపెట్టుకుంటాను. వచ్చే టీడీపీప్రభుత్వం రైతుకు అండగా ఉండటానికి ఏంచేయాలో అవన్నీచేస్తుందని హామీ ఇస్తున్నాను. రైతుల జీవి తాలు ఆనందంగా ఉండేలా, రైతుల రాజుల్లా బతికేలా ఏంచేయాలో చేస్తాను. మీరు కూడా చర్చించండి. నరేగాపనుల్ని వ్యవసాయానికి అనుసంధానంచేస్తే, కూలీల బాధ రైతులకు ఉండదని, కూలీలకు కూడా ఉపాధి దొరుకుతుందని ఆలోచించాను. నరేగా పనుల్ని వ్యవసాయానికి కచ్చితంగా అనుసంధానించాలి అని అభిప్రాయపడ్డారు. మీరు ఇచ్చిన సలహాలు, సూచనల్ని పరిగణనలోకి తీసుకొని ఎన్నికల మేనిఫెస్టోలో పెడతాం. మెరుగైన వ్యవసాయవిధానాలతో మీజీవితాల్ని మార్చే బాధ్యత నాదే అని హామీ ఇచ్చారు.

**అందకుండా అడ్డుకుంటున్నారు**

రెండు తెలుగురాష్ట్రాలు విడిపోయాక, రాష్ట్రం ఆర్థికలోటులోఉంది. అయినా కూడా రైతులకు ఒక్కొక్కరికి రూ.లక్షా50వేల రుణమాఫీ చేసింది. ఏపీలోని రైతులకు ఒకేసారి రూ.50వేలరుణాన్ని మాఫీచేసింది తెలుగుదేశంప్రభుత్వం. జగన్ ఈ ఐదేళ్ల లో రూ.7వేలచొప్పున మీకు ఇచ్చేది కేవలం రూ.35వేలు మాత్రమే. తొలిసారి మొత్తం రూ.50వేల రుణమాఫీచేసి. తరువాత మరలా 'అన్నదాతాసుఖీభవ' కింద 4, 5వ విడతల కింద ఒక్కోరైతుకి రూ.లక్షా50వేలు ఇస్తే, ఈదుర్మార్గుడు వచ్చి మీకు అంద కుండా అడ్డుకున్నాడు అని చంద్రబాబు చెప్పారు. రైతులకు భూసారపరీక్షలు అందుబాటులోకి తెచ్చాము. సబ్సిడీపై ఎరువులు. పురుగమందులు, యంత్రపరికరాలు. డ్రిప్ పరికరాలు, ట్రాక్టర్లు ఇచ్చాము. గిట్టుబాటు ధర అమలుచేశాం. ప్రతిమంగళవారం'పొలంబాట'కార్యక్రమంతో రైతుల వద్దకు అధికారుల్ని, ఎమ్మెల్యేలనుపంపించాను. ఈ ముఖ్యమంత్రి ఏనాడైనా ఒక్క రైతు ముఖమైనా చూశాడా? గడపదాటి బయటకురాని ముఖ్యమంత్రి ఉండటమే మన దౌర్భాగ్యం అని పేర్కొన్నారు.

**రైతులతో ముఖాముఖి**

ప్రశ్న-1 : మీనాన్నగారు రైతు. వ్యవసాయాన్ని వృత్తిగా ఎన్నుకోవాలని మీకుఎప్పుడైనా అనిపించిందా? (సత్యం-కనిగిరి)

జవాబు : ఒకప్పుడు రైతుకి గౌరవం మర్యాద ఉండేవి. రైతులు కష్టపడితేనే ప్రజల కడుపు నిండుతుంది. అప్పట్లో మెజారిటీశాతం ప్రజలు వ్యవసాయంపైనేఆధారపడేవారు. మా నాన్న వ్యవసాయం చేసేటప్పుడు కరెంట్ కూడాలేదు. ఊటకాల్వల నుంచి వచ్చేనీటితో పంటలు పండించేవారు. అప్పట్లో రైతాంగం చాలాకష్టపడేది. మా తండ్రిగారు చెరకు పండించేవారు. ఒక్కోసారి బాగాలాభాలువచ్చేవి, ఒక్కోసారి అసలు కొనేవారు ఉండేవారుకాదు. మాతండ్రి రైతు అయినందుకు నిజంగా గర్వపడుతున్నాను. ఆయన బాగాచదివించాడు కాబట్టే. ఉన్నతస్థానానికి రాగలిగాను. రైతులు, రైతుకూలీలు వారిపిల్లల్ని బాగా చదివించాలి. రైతు కుటుంబంలోని వారికుండే తెలివితేటలు, శక్తిసామర్థ్యాలు. వినియోగిస్తే మనదేశం ప్రపంచం లోనే నెంబర్ 1 గా నిలుస్తుంది.

ప్రశ్న-2 : మెట్టభూములకోసం నీటిని సద్వినియోగంచేసుకునేలా డ్రిప్ విధానాన్ని తీసుకొచ్చారు. జగన్ వచ్చాక అదిలేకుండా పోయింది. వ్యవసాయాన్ని నాశనంచేసిన దుర్మార్గుడు జగన్. వెలిగొండప్రాజెక్ట్ పూర్తిచేస్తేనే మా ప్రాంతం బాగుపడుతుంది. అపరాలు కొనేవారు లేరు సార్.. ఎరువులధరలు పెరిగాయి. పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగాయి సార్. (కీలం ఇంద్రభూపాల్ రెడ్డి, కనిగిరినియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు)

ప్రశ్న-3 : మీరు అధికారంలోకి రాగానే వీఆర్వోవ్యవస్థను రద్దుచేయాలి సార్. ఎమ్మార్వోలు. కలెక్టర్లు నేరుగా రైతులవద్దకు వచ్చి వారిసమస్యలు పరిష్కరించేలా చేయాలి సార్? సమస్య లపై స్పందించేవారు లేనప్పుడు స్పందన కార్యక్రమం ఎందుకుసార్? 50 ఏళ్లుదాటిన రైతుల కు రైతుపింఛన్ ఇప్పించండి సార్. జీతాలులేకుండా కష్టపడుతున్నది రైతులు మాత్రమేసార్. మీరుఅధికారంలోకి వచ్చాక

Vల



# నేను రైతుబిడ్డను.. రైతుకష్టం తెలిసినవాడిని





ఈ ముఖ్యమంత్రిలాగా ప్రధానిఇచ్చేసొమ్ముతో కలిపి రైతుభరోసా ఇవ్వకుండా. పెట్టుబడిరాయితీ కింద ప్రతి రైతుకి రూ.25వేలు ఇవ్వండి సార్. (బొగ్గు రామిరెడ్డి- మార్కాపురం)

జవాబు (రెండు ప్రశ్నలకు కలిపి) : మార్కాపురం నియోజకవర్గంతో పాటు. రాష్ట్రంలోనే పాలి చ్చే గేదెను కాదనుకొని. తన్నే దున్నపోతుని తెచ్చుకున్నారు. రైతుకి 5ఏళ్లపాటు ప్రతిఏటా వారిఆదాయం పెంచాను. సాగునీటిరంగానికి రూ.65వేలకోట్లు ఖర్చుపెట్టాం. రూ.1500 కోట్లతో వెలిగొండను 95శాతం పూర్తిచేశాను. తెలుగుదేశం ప్రభుత్వం మరలా వచ్చిఉంటే 2020నాటికి ఈ ప్రాంతం మొత్తం సస్యశ్యామలం అయ్యేది. ఈ ప్రాంతానికి నేను 1995లో వచ్చినప్పుడు నీళ్లు కావాలని అడి గారు. మీకు ఇవ్వడానికి నీళ్లు ఎక్కడున్నాయని అడిగాను. అప్పుడు రైతులు వరదలు వచ్చినప్పుడు మీరునీళ్లిస్తే, చెరువుల్లో నింపుకుం టామన్నారు. అందుకే వెలిగొండనిర్మాణం ప్రారంభించాము. నేను ప్రారంభించిన వెలిగొండను ఏప్రభుత్వాలుపూర్తిచేయలేదు. 2014లో ముఖ్యమంత్రి అయ్యాకే. పనులు వేగంగాపూర్తిచేసి. ప్రాజెక్ట్ ను 95శాతంపూర్తిచేయించాను. అంతపనిచేసిన పార్టీకి మీరుఓటేయలేదు. 5ఏళ్లలో 5శాతంపనులు చేయలేని దద్దమ్మను చూసి బాధపడుతున్నారు. రైతులఖర్చులు తగ్గి. ఆధునికవ్యవసాయపద్ధతులతో వారి ఆదాయం పెరగాలనే. ఇజ్రాయెల్ సాంకేతికతతో డ్రిప్ ఇరిగేషన్ తీసుకొచ్చాము. 90శాతం సబ్సిడీపై మైక్రోన్యూట్రియంట్స్ ఇచ్చాము. భూసార పరీక్షలు చేయించాము. జీరో బడ్జెట్ తో ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించాము. గోదావరి డెల్టాలో ఆక్వాసాగుని ప్రోత్సహించాము.

ఇప్పుడు ధాన్యం కొని రైతులకు డబ్బులు ఇవ్వడంలేదు. పంటలు నష్టపోయిన వారికి ఆర్థిక సాయంచేయడంలేదు. తాము గర్వంగా, గొప్పగా వ్యవసాయ చేయగలమని రైతులు అనుకు నేలా చేస్తాను. జగన్మోహన్ రెడ్డి అనేసైకో వచ్చాక ఏంజరుగుతుందో మీరే ఆలోచించాలి. అతని ఆదాయం పెరిగింది. రైతుల అప్పులుపెరిగాయి. రాష్ట్రంలోని ప్రతిరైతుపై రూ.2.45 లక్షల అప్పుఉంది. జగన్మోహన్ రెడ్డి తనపక్కనున్నవారిని ధనవంతుల్నిచేస్తున్నాడు. కానీ నేను పేదల్ని కోటీశ్వరుల్నిచేయాలి, రైతు రాజుగా బతకాలని ఆలోచిస్తున్నాను. హైదరాబాద్ చుట్టుపక్కల ఒకప్పుడు ఎకరం రూ.లక్షలోపు మాత్రమే ఉండేది. ఈరోజు ఎకరం రూ.100కో ట్లు అమ్ముతోంది. హైదరాబాద్ వల్లే తెలంగాణ మారుమూలప్రాంతాల్లోని భూములధరలు పెరిగాయి. పరిశ్రమలు, రోడ్లు, మౌలికవసతులు కల్పిస్తేనే భూములధరలు పెరుగుతాయి. అనంతపురం జిల్లాలో కియాపరిశ్రమ రాకముందు అక్కడ ఎకరం భూమిధర రూ.20వేలు, రూ.30వేలు ఉండేది. నీళ్లుతీసుకెళ్లి కియాపరిశ్రమను ఏర్పాటుచేశాక ఎకరం ధర రూ.కోటి, రూ.2కోట్లు అమ్ముతోంది. వ్యవసాయం చేయడం కాదు.. దానికోసం రైతులకుతగిన భరోసా ఉండాలి. పిల్లలచదువులు, వ్యవసాయంలోని కూలీలకుఎక్కువ ఖర్చు అవుతోంది. పిల్లల్ని చదివించే పరిస్థితికూడా రైతులకులేదు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తై, నదుల అనుసంధానం జరి గి వెలిగొండ పూర్తై ఉంటే మీ జీవితాలే మారిపోయేవి. అదే అభివృద్ధి. కానీ ఈసైకో ఏంచేశాడు ? రైతులు ఎవరైనా జగన్ ను ప్రశ్నించేస్థితిలో ఉన్నారా? రూ.12,500లు ఇస్తానన్న పెద్దమ నిషి రూ.7వేలు ఇస్తుంటే ప్రశ్నించరు. మీసమస్యలపై నాకు అవగాహన ఉంది. మీ జీవితా ల్ని బాగుచేసేవరకు ప్రతిరైతుకి అండగా ఉంటానని హామీ ఇస్తున్నాను.

---

## ఈ గడ్డపై 1000 కి.మీ.
# చేరుకోవడం నా అదృష్టం

అరాచకాలను ఎండగట్టేందుకు ఆయుధంలా యువగళం. యాత్రపై యువత మనోభావాలను నాతో పంచుకోండి.



యువగళం పాదయాత్ర రాయలసీమ గడ్డపై 1000 కిలోమీటర్ల మైలురాయి చేరుకోవడానికి సహాయ, సహకారాలు అందించిన యావత్ రాయలసీమ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ నేలపై 1000 కిలోమీటర్ల యాత్రను పూర్తిచేయడం నా అదృష్టంగా భావిస్తూ, నా యాత్రను సఫలీకృతం చేసిన ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాను. రాయలసీమ ప్రజలకు జగన్మోహన్ రెడ్డి చేసిన అన్యాయాలను ఎండగట్టేందుకు ఈ యాత్ర ఒక ఆయుధంలా ఉపయోగపడింది.

రాయలసీమలోని ప్రతి కుటుంబాన్ని సుభిక్షంగా మార్చాలన్నది నా ఆకాంక్ష. రాష్ట్రంలో జగన్ అరాచకపాలనను అంతమొందించేందుకు నేను యువగళం పాదయాత్రకు శ్రీకారం చుట్టాను. ఈ సందర్భంగా రాయలసీమ సమగ్ర అభివృద్ధి కోసం యువత ఆలోచనలు, అభిప్రాయాలను ఈ దిగువ వాట్సాప్ నెంబర్ లో నేరుగా నాకు తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. వాట్సాప్ నెం. 96862 96862, Registration form: https://yuvagalam.com//register, Email Id: suggestionsyuvagalam@gmail.com ద్వారా మీ మనోభావాలను నేరుగా నాతో పంచుకోవచ్చు.

మీ నారా లోకేష్,
టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి.

## బెంజ్ మంత్రి గారూ
# బీపీ, బూతులు ఎందుకు?

నేను అడిగిన దానికి తప్ప ప్రపంచంలో ఉన్న మిగిలిన అన్ని విషయాలు మాట్లాడుతూ నోరు పారేసుకోవడం ఎందుకు? ఈఎస్ఐ స్కాం పై చర్చకు సిద్ధం అంటున్నారు. ఈఎస్ఐ మందుల కొనుగోళ్ల లో స్కాంకి పాల్పడి మీరు బెంజ్ కారు గిఫ్ట్ గా తీసుకున్నారు అని ఆధారాలతో సహా ఎన్నో సార్లు బయటపెట్టాం. అదే కారులో మీ ముద్దుల కుమారుడు షికార్లు కొట్టడం రాష్ట్రం మొత్తం చూసింది. ఇప్పుడు ఏమి తెలియనట్లు ఈఎస్ఐ స్కాంపై చర్చకు సిద్ధమా అంటూ సవాల్ చెయ్యడం హాస్యాస్పదంగా ఉంది. ప్రభుత్వంలో ఉంది మీరు అనే విషయాన్ని మర్చిపోయినట్టు ఉన్నారు. మీకు దమ్ముంటే ఆధారాలు బయట పెట్టండి.బెంజ్ మంత్రి గారూ.... మీ ఆవు కథలు ఆపండి. నేను నా సవాల్ కి కట్టుబడి ఉన్నాను. ఎవరైనా ముందు కోస్తే భూములు రైతుల పేరిట రాయడానికి సిద్ధం అని మీరే పబ్లిక్ గా ప్రకటించారు.

ఇప్పుడు వెనక్కి తగ్గి బూతులతో విరుచుకుపడుతున్నారు. నేను మిమ్మలని స్ట్రయిట్ గా అడుగుతున్నా. ప్రభుత్వ ధర చెల్లించి ఆ భూములు రైతుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించాడని సిద్ధం. మీరు అక్రమంగా కొట్టేసిన భూములు వెనక్కి ఇవ్వడానికి సిద్ధమా? మీరు వందల ఎకరాలు అధిపతి అయ్యారు జిల్లాలో ఉన్న ఒక్క వాల్మీకి కుటుంబం అయినా ఒక్క ఎకరం భూమి కొనే స్థితిలో ఉన్నారా?మీరు బెంజ్ కారు లో విలాసవంతమైన జీవితాన్ని అనుభవిస్తున్నారు. జిల్లాలో ఉన్న ఒక్క వాల్మీకి కుటుంబం అయినా చిన్న కారు కొనే పరిస్థిత లో ఉన్నారా? అధికారంలో ఉంది మీరు, ప్రతిపక్షంలో ఉంది మేము అని గుర్తించి ఆరోపణలు చెయ్యగలరని ఆశిస్తూ.

...మీ నారా లోకేష్
(యువగళం పాదయాత్ర నుండి)

చైతన్యరథం

# ప్రజలు చైతన్యవంతులై తిరుగుబాటు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆపడానికి పరదాల జగన్ అనేక ప్రయత్నాలు చేశాడు. ఆయన రాజారెడ్డి రాజ్యాంగాన్ని నమ్ముకుంటే నేను అంబేద్కర్ రాజ్యాంగాన్ని నమ్ముకుని ముందుకు సాగాను. ప్రజల్లో మార్పు మొదలైంది. కమలాపురం ఎస్సీ కాలనీలో ప్రజలు తాళాలు వేసుకొని వెళ్లారు. జగన్ కు బైబై రోజు చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. తనకు సొంత పేపర్. టీవీలు లేవని జగన్ చెబుతున్నారు. సాక్షి పేపర్, టివి ఎవరివి? 5రూపాయల పేటీఎం బ్యాచ్ ఎవరిది? భారతదేశంలోనే అతి ధనవంతుడు ఎవరు? నన్ను నేరుగా ఎదుర్కోవడం చేతగాక భారతీరెడ్డిని రంగంలోకి దించాడు. దళితులకు జగన్ పీకింది. పొడిసింది ఏమి లేదు అని నేను అంటే ఆవిడ గారు లోకేష్ దళితుల్ని అవమానించాడు అంటూ గోబెల్స్ ప్రచారం మొదలుపెట్టింది. ఎస్సీలను నేను కించపర్చినట్లు సాక్షిలో తప్పుడు రాతలు రాశారు. దీనిపై భారతీరెడ్డికి సవాల్ విసిరా. సౌండ్ రాలేదు. ఇప్పుడు చెబుతున్నా...సాక్ష్యాధారాలతో నిరూపిస్తే రాజకీయాలనుంచి నేను తప్పుకుంటా. నిరూపించ లేకపోతే సాక్షిని మూసేస్తారా... ఇదే నా సవాల్? జగన్ ఒక ఊసరవెల్లి 3రాజధానుల నాటకమాడుతున్నాడు. కర్నూలుకు ఒక్క ఇటుక అయినా వేశాడా? ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా? ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రజలు చాచికొట్టారు. ఇప్పుడు ఉందిగా సెప్టెంబర్. మార్చిపైనా అని పాడుతున్నారు. జగన్ కుటుంబం మొత్తం చంచల్ గూడా జైలులో బతుకుతోంది. పోకిరి సినిమాలో ఫ్యామిలీ మొత్తం ఉప్మా తిని బ్రతికేస్తున్నారా అనే డైలాగ్ ఉంది. రేపో.మాపో అబ్బాయిలిద్దరూ చంచల్ గూడా జైలుకెళ్లి ఉప్మా తినాల్సిందే. కోడికత్తి డ్రామాను రక్తికట్టించేందుకు జబర్దస్త్ ఆంటీ కన్నీళ్లు పెట్టుకుంది. ప్రజలకు అంతా అర్ధమైంది. దళిత మంత్రి ఆదిమూలపు సురేష్ చొక్కా విప్పి మరీ చంద్రబాబును అడ్డుకుంటున్నారు. ఎందుకు అడ్డుకుంటున్నారు? అని ప్రశ్నించారు.

**మార్పు మొదలైంది. త్వరలో జగన్ కు బైబై**

యువగళంతో మార్పు మొదలైందని లోకేష్ చెప్పారు. పరదాల జగన్ మేనమామ కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి ప్రజలు షాక్ ఇచ్చారు. దేవరాజుపల్లె ఎస్సీ కాలనీలో గడపగడపకు కార్యక్రమానికి వెళ్తే ఊరు మొత్తం తాళం వేసుకొని వెళ్లిపోయారు. త్వరలో రాష్ట్రం మొత్తం తాళం వేసి పరదాల జగన్ కి బై బై చెప్పడం ఖాయం. నిసిగ్గుగా అబద్ధాలు చెప్పడంలో జగన్ దిట్ట. జగన్ కి డబ్బు లేదంట...వైసిపి భాషలో అడుగుతున్నా దేశంలోనే రిచెస్ట్ సీఎం ఎవరు? జగన్ మాటలు వింటే అబద్ధమే సిగ్గుపడుతుంది. విశాఖలో కాపుర పెడతానంటున్నాడు. నువ్వు బెంగుళూరు లో కాపురం పెట్టావ్, హైదరాబాద్ లో కాపురం పెట్టావ్, తాడేపల్లి లో కాపురం పెట్టావ్, ఇడుపులపాయలో కాపురం. కాపురం పెట్టడం కాదు... అమూల్ బేబీ ఏం పీకామ్ అన్నది ముఖ్యం. 2024 జగన్ లండన్ లో కాపురం పెట్టడం ఖాయం. ఆదోని అదిరిపోయింది. ఈ విజువల్ చూస్తే జగన్ ముఖచిత్రం మాడిపోవడం ఖాయం. ఆదోనిని రెండో ముంబై అని పిలిచేవారు. శ్రీ రణమండల ఆంజనేయ స్వామి ఆలయం, శ్రీ మహాయోగి లక్ష్మమ్మ దేవాలయము, షాహి జామియా మసీదు ఉన్న పవిత్రమైన నేల ఆదోని. రాష్ట్రంలోనే అతి పెద్ద పత్తి మార్కెట్ ఉన్న ప్రాంతం ఆదోని. ఎంతో ఘన చరిత్ర ఉన్న ఈ పుణ్యభూమి ఆదోని లో పాదయాత్ర చెయ్యడం నా అదృష్టమన్నారు.

**జగన్ మహానటుడు. మేలు చేస్తున్నట్లు కలరింగ్**

జగన్ బ్రహ్మాండమైన నటుడు. పైకి ప్రజలకు మేలు చేస్తున్నట్టు కలరింగ్ ఇస్తాడు. తెలియకుండా మొత్తం దోచేస్తాడు అని లోకేష్ హెచ్చరించారు. అందుకే ఆయనకి కోడికత్తి జగన్ అని పేరు పెడుతున్నా. కోడికత్తి జగన్ రెండు పనికిమాలిన కార్యక్రమాలు తెచ్చాడు అందులో ఒకటి శాశ్వత గృహ హక్కు పథకం. స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారి దగ్గర నుండి అనేక ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన ఇళ్లకు ఒన్ టైం సెటిల్మెంట్ స్కీం తెచ్చాడు. 10 వేలు కడితే ఇళ్ల రిజిస్ట్రేషన్ అంటూ 5వేల కోట్లు పేద ప్రజల నుండి కొట్టేసాడు. ఆ పత్రాలు పట్టికెళ్తే బ్యాంకులు లోన్లు ఇస్తారని ప్రచారం చేసారు. ఆ పత్రాలు పట్టికెళ్తే బ్యాంకులు ఇవి నాలుక గీసుకోవడానికి కూడా పనికిరావు అంటున్నాయి. కోడికత్తి జగన్ శాశ్వత భూహక్కు పథకం తెచ్చాడు. డ్రోన్ సర్వే అంటాడు. భూమి ఉన్న ప్రతి ఒక్కరి దగ్గరా ఎంతోకొంత భూమి లాగేస్తున్నాడు. అదేంటి నా భూమి ఎలా తగ్గింది అని ప్రశ్నిస్తే అధికారుల చుట్టూ తిరగమని ఉచిత సలహా ఇస్తున్నారు. పైగా ఆయన బాబు గారి సొమ్ము ఏదో మీకు రాసిచ్చినట్టు పాస్ బుక్ పై ఈయన ఏడుపు మొహం ఫోటో వేసుకుంటున్నాడు. కోడికత్తి జగన్ పెద్ద ఫిట్టింగ్ అండ్ కట్టింగ్ మాస్టర్. ఆయన ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతాను. కోడికత్తి జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది అని వివరించారు.



**పీల్చేగాలిపై కూడా పన్నేస్తాడు**

విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు. ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు. ఇంటి పన్ను బాదుడే బాదుడు. చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు. నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు అని లోకేష్ చెప్పారు. . మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. కోడికత్తి జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి. బస్సు టికెట్ మీద. పెట్రోల్. డీజిల్ బిల్లు మీద. చెత్త పన్ను మీద. ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. కోడికత్తి జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్, 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ కోడికత్తి జగన్ అని విమర్శించారు.

**యువత భవిష్యత్తును దెబ్బతీశాడు**

కోడికత్తి జగన్ యువతని భవిష్యత్తుని దెబ్బతీసాడని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6.500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బిసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. జగన్ విశాఖ, అనంతపురం, గుంటూరు లో మూసేసిన స్టడీ సర్కిల్స్ తిరిగి ప్రారంభించడంతో పాటు అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం. కోడికత్తి జగన్ మహిళల తాళిబొట్లు తాకట్టు పెడుతున్నాడు. మద్యపాన నిషేధం తరువాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు మద్యాన్ని ఏరులై పారిస్తున్నాడు. మహిళల తాళిబొట్లు తాకట్టు పెట్టి 25వేల కోట్లు అప్పు తెచ్చాడు. 45 ఏళ్లకే బీసీ. ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చాకా పన్నుల భారం తగ్గిస్తాం. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తాం అని హామీ ఇచ్చారు.

**మోటార్లకు మీటర్లతో రైతులకు ఉరితాళ్ళు**

కోడికత్తి జగన్ రైతుల్ని కోలుకోలేని దెబ్బతీసాడు. కోడికత్తి జగన్ పరిపాలనలో పురుగుల మందులు పనిచేయవు. జగన్ బ్రాండ్లు ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్ కొడితే మాత్రం పురుగులు చస్తాయి. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు అని లోకేష్ హెచ్చరించారు. రాయలసీమ లో 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్లు రావు....మరి కరెంట్ బిల్లు ఎంత వస్తుందో ఆలోచించండి. మోటార్లకు మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు. కోడికత్తి జగన్ ఉద్యోగస్తులను కూడా వేధించాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. పోలీసులకు 4 సరెండర్స్. 8 టిఎ. డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. మీకు తెలియకుండా మీ వస్తువు దొంగిలిస్తే దొంగ అంటాం. ఏకంగా పోలీసుల డబ్బులే కొట్టేసాడు కోడికత్తి జగన్. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని చెత్త ప్రభుత్వం ఇది అని విమర్శించారు.

**బిసిల బ్యాక్ బోన్ విరిచిన జగన్**

బీసీలకు బ్యాక్ బోన్ విరిచాడు కోడికత్తి జగన్. పేరుకే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసారు. నిధులు కేటాయించలేదు అని లోకేష్ చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేసాడు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల అక్రమ కేసులు బీసీల పై పెట్టాడు. బీసీలకు శాశ్వత కుల ధృవ పత్రాలు అందిస్తాం. బీసీలమని ఆరు నెలలకోసారి కుల ధృవపత్రాలు తీసుకోవాల్సిన దుస్థితి లేకుండా చేస్తాం. మొబైల్ లో ఒక్క బటన్ నొక్కగానే ఇంటికి బిసి కుల ధృవ పత్రాలు వచ్చే ఎర్పాటు చేస్తాం. అవి శాశ్వత కుల ధృవ పత్రాలు గా ఉపయోగపడేలా చట్టం లో మార్పులు తీసుకొస్తాం. దామాషా ప్రకారం బీసీ ఉపకులాలకు నిధులు. రుణాలు ఇస్తాం. దళితుల పై వైసిపి పాలనలో దమనకాండ కొనసాగుతూనే ఉంది. డాక్టర్ సుధాకర్ దగ్గర మొదలైంది. ఇప్పుడు డాక్టర్ అచ్చెన్న వరకూ వచ్చింది. ఇసుక అక్రమాలను ప్రశ్నించినందుకు వరప్రసాద్ కి గుండు కొట్టించారు, మాస్క్ పెట్టుకోలేదని కిరణ్ ని కొట్టి చంపారు. జగన్ లిక్కర్ స్కామ్ పై పోరాడినందుకు ఓం ప్రతాప్ కి చంపేసారు. పెద్దిరెడ్డి అవినీతి పై పోరాడినందుకు జడ్జ్ రామకృష్ణ ని హింసించారు. ఒక్క కేసులో అయినా దళితుల పై దాడి చేసిన వారికీ శిక్ష పడిందా? సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని చంపేసిన ఎమ్మెల్సీ అనంతబాబు కి సన్మానం చేసి ఊరేగించారని ఆరోపించారు.

VIIకి

## నా ముందు కుప్పిగంతులు వేయొద్దు



(మొదటిపేజి తరువాయి)

చికిత్స చేసారు. ఎన్ఎస్‌జి బృందం అడ్డుగా లేకపోతే చంద్రబాబుపై రాళ్లు పడేవని సెక్యూరిటీ సిబ్బంది తెలిపారు. ఒకదశలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో చంద్రబాబు అగ్రహోదగ్రులయ్యారు. ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని వైసీపీ నాయకులను తీవ్రస్థాయిలో హెచ్చరించారు. చంద్రబాబు చుట్టూ ఎస్పీజీ దళాలు రక్షణ వలయంగా ఏర్పడ్డాయి. పోలీసులు భారీ ఎత్తున మోహరించారు. టిడిపి శ్రేణులు సైతం గట్టిగానే ప్రతిఘటించాయి. తీవ్ర ఉద్రిక్తతల మధ్యనే చంద్రబాబు కాన్వాయ్ మంత్రి క్యాంప్ కార్యాలయాన్ని దాటి వెళ్ళింది. చంద్రబాబు రోడ్ షో కు జనం వెల్లువలా వచ్చారు. వీధులన్నీ క్రిక్కిరిసిపోయాయి. ఇదే సమయంలో ఈదురు గాలులతో కూడిన వర్షం ప్రారంభం అయింది. అయినప్పటికీ జనసమూహం ఏమాత్రం చెక్కు చెదరకుండా వర్షంలో నూ అదే జోరు కొనసాగించారు. గాలుకు, వర్షం తీవ్రత అధికంగా కావటంతో చంద్రబాబు ప్రచార వాహనం నుంచి కిందకు దిగి తన వాహనంలో కూర్చుండి పోయారు.

## నేను మీ అందరి రుణం తీర్చుకోవాలనుకుంటున్నా



కాదు అని చెప్పారు. మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరును అభివృద్ధి చేయాలని కంకణం కట్టుకున్నా. ఎర్రగొండపాలెం అభివృద్ధి బాధ్యత టీడీపీది అని పేర్కొన్నారు. పేదలను సంపన్నులు చేసే కార్యక్రమానికి సంకల్పం చేశానన్నారు. ప్రతి నిరుపేదకు అండ. టీడీపీ జెండా అన్నారు. పేదవాళ్లను కోటీశ్వరులను చేసేందుకు ఏయే మార్గాలున్నాయో అన్నిటినీ అన్వేషిస్తానని చెప్పారు. సంపద సృష్టించడమే కాదు. దాన్ని పేదవాళ్లకు చేర్చాలని అభిప్రాయపడ్డారు. జగన్ అవినీతితో డబ్బు సంపాదిస్తే, కష్టపడి మనం కోట్లు సంపాదించలేమా? అని ప్రశ్నించారు. వైసీపీ పనైపోయింది. ఎవ్వరూ కాపాడలేరు. వైసీపీకి ఇవే చివరి ఎన్నికలు అని చెప్పారు. ముద్దులు పెట్టాడు. తల నిమిరాడు. ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నాడు అని విమర్శించారు. చేతగాని పాలనలో చిన్న గాలికే కరెంటు పోయిందన్నారు. నాసిరకం మద్యంతో పేదల జీవితాలతో ఆడుకుంటున్నాడని ఆరోపించారు. ఈ రాష్ట్రానికి పట్టిన శని జగన్ అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చుంటే పోలవరం పూర్తయ్యుండేదని చెప్పారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్ళు ఇస్తానని హామీ ఇచ్చారు. మూలాలు లేని ఆదిమూలం. మార్కాపురం కేంద్రంగా జిల్లా ఎందుకు చేయలేదు? అని ప్రశ్నించారు. టీడీపీ అధికారంలో రాగానే మార్కాపురం కేంద్రంగా జిల్లా ఇస్తానని ప్రకటించారు. ప్రకాశం జిల్లాకు కృష్ణా జలాలు తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. రాష్ట్రంలో రౌడీ రాజ్యం నడుస్తోంది. జగన్ కోర్టులకు కూడా ఒక సవాల్ గా మారాడన్నారు.

## బైపాస్ రోడ్డు బాధితులకు అండగా నిలుస్తా

### నారా లోకేష్ హామీ



ఆదోని బైపాస్ రోడ్డు బాధితులకు న్యాయం జరిగే వరకు వారికి అండగా నిలుస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఆదోని బైపాస్ రోడ్డు బాధితులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నేషనల్ హైవే 167 లో భాగంగా ప్రతిపాదించిన ఆదోని బైపాస్ రోడ్డు ఎలైన్ మెంట్ -2 ఆదోని పట్టణ మాస్టర్ ప్లాన్ కు విరుద్ధమైనది. దీనివల్ల 40సంవత్సరాల క్రితం ఆమోదించిన లేఅవుట్లు, అవాసాలు దెబ్బతిని, 40 ఏళ్లనుంచి ఉంటున్న 400 కుటుంబాలను ప్రభావితం చేస్తుంది. కేవలం కొద్దిపాటి వ్యవసాయ భూములు మాత్రమే ప్రభావితమయ్యే ఎలైన్ మెంట్ -3ని పరిగణనలోకి తీసుకొని బైపాస్ రోడ్డు నిర్మాణం చేయాలి. స్థానిక ఎమ్మెల్యే, ఆయన మనుషులకు చెందిన భూములకు విలువ పెంచుకునేందుకు, ఆభూములకు సమీపం గుండా జాతీయరహదారి వెళ్లేలా ఎలైన్ మార్పులు చేస్తున్నారు. ఆదోని పట్టణంలో 4దశాబ్దాలుగా నివసించే ప్రజలకు నష్టం జరగకుండా ఎలైన్ మెంట్ -3 ప్రకారం బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి వినతులపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. వైసిపి నేతలు వారి స్వార్థం కోసం ఎన్ని వందలమంది ప్రయోజనాలైనా దెబ్బతీయడానికి వెనకాడటం లేదు.

ఎమ్మెల్యే, ఆయన అనుచరుల భూములు రేట్లు పెంచుకునేందుకు ప్రజలను ఇబ్బంది పెట్టడం దారుణం. అదోని మాస్టర్ ప్లాన్ కు విరుద్ధంగా ఎలైన్ మెంట్ మార్పుపై హైవే అథారిటీకి లేఖరాస్తాం అని వెల్లడించారు.

## ఎస్సీ సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

### నారా లోకేష్ హామీ

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో అమలుచేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా శు క్రవారం అదోని డివిజన్ మాలమహానాడు సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా వారు పలు సమస్యలపై లోకేష్ కు వినతిపత్రం అందజేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ నిర్వీర్యమ య్యాయి. అదోని అంబేద్కర్ నగర్ సర్వే నెం. 420,422ఎ లోని షేర్ ఖాన్ వారి స్థలంలో పేద ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ ప్రజలు 45సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చాక ఈ స్థలాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి పేదప్రజలకు పట్టాలు ఇవ్వాలి. మహిళలకు మరుగుదొడ్లు, బిరప్పకొండపై విద్యుత్, రోడ్లు, లైబ్రరీ, కమ్యూనిటీ హాలు నిర్మించాలి. ఎస్సీల కులాంతర వివాహాలకు ఇచ్చే ఆర్థిక ప్రోత్సాహకాలను ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేసింది.

దళితులకు గత ప్రభుత్వం అమలుచేసిన 27సంక్షేమ పథకాలను తిరిగి కొనసాగించాలి. ప్రైవేటురంగంలో ఎస్సీ రిజర్వేషన్ అమలుచేయాలి, సబ్ ప్లాన్ నిధులను దళితుల అభివృద్ధికే ఖర్చుచేయాలి. దళితులపై దాడులు చేసిన వారికి చట్టపరంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి. కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలి అని వారు లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులకు తీరని ద్రోహం చేసింది. ఎస్సీల సక్షేమానికి ఖర్చుచేయాల్సిన రూ.28వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించిన దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి. వైసిపి అరాచకాలను ప్రశ్నించిన దళితులపై దాడులు, వేధింపులు నిత్యకృత్యంగా మారాయి. దళితులను హతమార్చిన, వేధింపులకు గురిచేసిన వారిని కఠినంగా శిక్షిస్తాం. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దళితుల సంక్షేమం, అభివృద్ధికే కేటాయిస్తాం. ఆదోని అంబేద్కర్ నగర్ వాసులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చారు.





## పశ్చిమ రాయలసీమలో వలసల నివారణకు చర్యలు

### నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక పశ్చిమ రాయలసీమలో విద్యాసంస్థలు, పరిశ్రమలు ఏర్పాటుచేసి వలసలను నివారిస్తామని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఆదోనిలో రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్స్ ఫెడరేషన్ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు.ఆదోనిలోని ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలి. పత్తి పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. రాయలసీమలో మైనింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి. అప్పర్ భద్ర నిర్మాణాన్ని ఆపకపోతే వచ్చే రాయలసీమకు వచ్చే కొద్దిపాటి నీళ్లు కూడా ఆగిపోయే ప్రమాదముంది. కౌతళం మండలం మెలిగనూరు వద్ద వరదకాల్వ నిర్మించాలి. వేదవతి ప్రాజెక్టు సామర్థ్యాన్ని 8 టీఎంసీలకు పెంచాలి. ప్రస్తుతం ఆర్ డిఎస్ కుడికాల్వలను 4 టిఎంసిలతో నిర్మిస్తున్నారు. కుడికాల్వ 8టిఎంసిలతో నిర్మిస్తేనే సాగు,తాగునీరు అందుతుంది.

పులికనుమ ప్రాజెక్టును 5 టిఎంసిల సామర్థ్యానికి పెంచాలి. మా ప్రాంతంలో పేదల విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని ఆసక్తి ఉన్నా కళాశాలలు లేని కారణంగా చదువు ఆపేసి వలసలు వెళ్తున్నారు. పశ్చిమ రాయలసీమలో అత్యంత వెనుక బడిన తమ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉద్యోగావకావకాశాలు కల్పించే పరిశ్రమలు ఏర్పాటుచేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాయలసీమ బిడ్డ అని చెప్పుకునే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాయలసీమ ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు అందించడానికి చేతులురావడంలేదు. అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మిస్తే సీమ ఎడారవుతుంది..దీనిపై జగన్ నోరుమెదపడం లేదు. ముఖ్యమంత్రి జగన్ కు రాయలసీమ ఓట్లపై తప్ప రాయలసీమ ప్రజలపై ఎటువంటి ప్రేమ లేదు. వేదవతి ప్రాజెక్టును ఈ ప్రభుత్వం 4 టీఎంసీలకు తగ్గించింది..మేము వచ్చాక 8 టీఎంసీలకు పెంచుతాం. అని హామీ ఇచ్చారు.

## మోటారు మెకానిక్‌లకు షెడ్ లకోసం సబ్సిడీ రుణాలు

### నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రాగానే మోటారు సైకిల్ మెకానిక్ లు షెడ్లు ఏర్పాటు చేసుకునేం దుకు సబ్సిడీ రుణాలు అందజేస్తాం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఆదోనిలో మోటారు సైకిల్ మెకానిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మందికి పైగా మెకానిక్ లు ఉన్నాం. 2020 నుండి అన్ని కంపెనీలు బిఎస్-6 వర్షన్ వాహనాలను ప్రవేశపెట్టారు. వీటి రిపేర్లపై మాకు పెద్దగా అవగాహన లేదు. టీడీపీ అధికారంలో ఉండగా స్కిల్ డెవల్మెంట్ కేంద్రాల ద్వారా చేతివృత్తుల వారికి నైపుణ్య శిక్షణ ఇచ్చేవారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఈ కార్యక్రమం కనుమరుగైంది.

మీరు అధికారంలోకి వచ్చాక టూ వీలర్ మెకానిక్ లను గుర్తించి శిక్షణ ఇప్పించాలి.

బిఎస్-6 వాహనాలు రిపేర్లకు ఉపయోగపడే టూల్ కిట్ ఇవ్వాలి.

మాకు సొసైటీ లేదా కార్పొరేషన్ ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలు అందించాలి.

ఆటో నగర్ లలో మెకానిక్ లకు మూడు సెంట్ల స్థలాన్ని ఇవ్వాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో నైపుణ్య శిక్షణ కోసం ఏర్పాటుచేసిన సంస్థను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. మోటారు సైకిల్ మెకానిక్ లు కోరిన విధంగా అధునాతన వాహనాలపై నైపుణ్య శిక్షణ ఇచ్చి, టూల్ కిట్లు అందించేలా చర్యలు తీసుకుంటాం.

ఆటోనగర్లలో అందుబాటులో ఉన్న స్థలాలను పరిశీలించి మెకానిక్ లకు కేటాయించేలా చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు.

## మాదిగల సామాజిక న్యాయానికి టిడిపి కట్టుబడి వుంటుంది

### నారా లోకేష్ హామీ



మాదిగల సామాజికవ న్యాయానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి వుంటుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఎంఆర్ పిఎస్ ప్రతినిధులు యువనేతను కలసి సమస్యలు విన్నవించారు. ఎస్సీల్లోని 59 ఉపకులాలకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో 15శాతం రిజర్వేషన్ కల్పించారు. రిజర్వేషన్ ఫలాలు అన్ని ఉపకులాలకు అందాలన్న ఉద్దేశంతో ఎంఆర్ పిఎస్ విజ్ఞప్తిమేరకు టిడిపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుచేసింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి మాదిగలకు కేవలం 20వేల ఉద్యోగాలు మాత్రమే రాగా, వర్గీకరణ తర్వాత 25వేల ఉద్యోగాలు వచ్చాయి.

2004 తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కొంతమంది స్వార్థపరులతో చేతులు కలిపి సుప్రీంకోర్టుకు వెళ్లి వర్గీకరణను అడ్డుకుంది. రాష్ట్రంలో ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలను నిలిపివేసింది.

ఎస్సీ వర్గకరణకు చర్యలు తీసుకోవాలి. సబ్సిడీ రుణాలపై మా తరపున పోరాడండి అని వారు లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ రూ.28వేల కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించడమేగాక, ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసింది. గతంలో ఎన్ఎస్ఎఫ్ డిసి ద్వారా ఎస్సీ యువతకు వివిధ రకాల వాహనాలను సబ్సిడీపై అందించాం. వైసిపి ప్రభుత్వం వచ్చాక గతంలో ఎస్సీల సంక్షేమం కోసం అమలుచేసిన 27పథకాలను రద్దుచేసింది. ఎస్సీ సంక్షేమపథకాల రద్దు, సబ్ ప్లాన్ నిధులపై అసెంబ్లీ, మండలిలో ప్రభుత్వాన్ని నిలదీశాం అని లోకేష్ చెప్పారు.

## ఫ్లెక్సీ నిషేధం జీవోలను రద్దుచేస్తాం

### నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చాక ఫ్లెక్సీలను నిషేధిస్తూ జగన్ ప్రభుత్వం జారీచేసిన జిఓలను రద్దుచేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో శుక్రవారం ఫ్లెక్సీ ప్రింటింగ్ అసోసియేషన్ ప్రతినిధులు లోకేష్ ను కలిసి వారి సమస్యలపై విన్నవించారు. ఫ్లెక్సీ ప్రింటింగ్ పై నిషేధం విధిస్తూ ప్రభుత్వం తెచ్చిన జిఓ నెం. 65,75లను రద్దు చేయాలి.

ప్రభుత్వ నిబంధనల మేరకే మేము ఫ్లెక్సీలు ప్రింట్ చేస్తున్నాం. మేము ముద్రించే ఫ్లెక్సీలు 180 మైక్రాన్ ల పరిమాణంలో ఉంటాయి. ఫ్లెక్సీ ప్రింటింగ్ వృత్తిని కుటీర పరిశ్రమగా గుర్తించి, ప్రభుత్వ రాయితీలు అందించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రిగా జగన్ కు కొత్తగా ఉద్యోగాలివ్వకపోగా, ఫ్లెక్సీ ప్రింటింగ్ పై నిషేధం విధిస్తూ జిఓలు తెచ్చి లక్షలాదిమంది పొట్టగొట్టే ప్రయత్నం చేశారు. రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధింపు కోసం నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ఫ్లెక్సీలను బ్యాన్ చేయడం దారుణం. నిబంధనలకు లోబడి ఏర్పాటుచేసుకునే ఫ్లెక్సీ ప్రింటింగ్ యూనిట్లకు సహకారం అందిస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

## అమరావతిలో శ్రీపొట్టిశ్రీరాములు మెమోరియల్ ఏర్పాటు: పరిశీలనకు నారా లోకేష్ హామీ

అమరావతిలో శ్రీపొట్టిశ్రీరాములు మెమోరియల్ భవనం ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఆదోని ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములు మెమోరియల్ భవనాన్ని అమరావతి రాజధానిలో ఏర్పాటుచేయాలి. ఆర్యవైశ్య కార్పొరేషన్ కు రూ.వెయ్యికోట్ల నిధులు కేటాయించి, పేద ఆర్యవైశ్యులకు సబ్సిడీ రుణాలు అందించాలి. ఆర్యవైశ్యులకు ఎమ్మెల్యే, ఎంపి, నామినేటెడ్ పోస్టుల్లో 10శాతం సీట్లు కేటాయించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ఆర్యవైశ్యులకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి మంత్రి పదవి కేటాయించింది తెలుగుదేశం పార్టీ. వైసిపి అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్యులపై దాడులు, వేధింపులు పెరిగిపోయాయి. ఒంగోలులో సుబ్బారావుగుప్తాపై గంజాయి కేసు బనాయించి జైలులో పెట్టారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించి, పేద ఆర్యవైశ్యులకు సబ్సిడీ రుణాలిస్తాం అని హామీ ఇచ్చారు.

# ఖండాంతరాలలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



ఎన్నారై టిడిపి, ఆస్ట్రేలియా ఆధ్వర్యంలో మెల్బోర్న్‌లో జరిగిన చంద్రబాబు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మురళి గుర్రం, పరిపూర్ణ, దేవేంద్ర, ధర్మేష్, ప్రశాంత్, గోపి, కిషోర్, సతీష్ అచంట, శ్రీనాథ్, బసంత్, శ్రీ చరణ్, చౌదరి తదితరులు పాల్గొన్నారు.



టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ప్రపంచ దేశాలలోని ఆయన అభిమానులు, టిడిపిఎన్నారై కమిటీలు ఘనంగా జరుపుకున్నాయి. టిడిపి ఎన్నారై ఐర్లాండ్ కమిటీ ప్రధాన కార్యదర్శి ముత్తుమూల జగన్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో డబ్బలినలో చంద్రబాబు జన్మదిన వేడుకలు జరిగాయి. వేడుకల్లో టిడిపి కార్యకర్తలు విమానాలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముత్తుముల మాట్లాడుతూ ఈ వేడుకలు చంద్రబాబు నాయుడుకు భారతదేశంలోనే కాకుండా ఐర్లాండ్ తెలుగువారి అభిమానానికి నిదర్శనం అని అన్నారు.



నవయువమేధో శ్రామికులు స్వాప్నికులు భావితరాల భవిష్యత్తుకు భరోసా నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు ఐర్లాండ్ రాజధాని డబ్లిన్ నగరంలో ఎన్నారై టీడీపీ ఐర్లాండ్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా చంద్రబాబు నాయుడు గారు మళ్ళీ ఆంధ్రప్రదేశ ముఖ్యమంత్రి అవ్వాల్సిన ఆవశ్యకతని వ్యక్తం చేస్తూ ఆయన ముఖ్యమంత్రిగా రాష్ట్రము అధిరోహించిన ప్రగతి శిఖరాలను చూసి నేడు ప్రస్తుతం రాష్ట్రములో నెలకొన్న పరిస్థితులను బేరీజు వేస్తూ సభ్యులు విచారం వ్యక్తం చేసి సైకో పాలనకు స్వస్తి పలికి సైకిల్ పాలనకు నాన్దిపలకాలనీ పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో రీజియనల్ కోఆర్డినేటర్ డా.కిషోర్ బాబు చలసాని సమన్వయంతోటీడీపీ ఐర్లాండ్ తెలుగు మహిళా అధ్యక్షురాలు సీత కేకే కట్ చేసి సభ్యులకు పంచారు. ప్రెసిడెంట్ భాష్యం భరత్ అద్వర్యంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు రంగ గల్లా, యశ్వంత్ మదకశిర, కాట్రగడ్డ వెంకట కృష్ణ ప్రసాద్, నరేంద్ర, శివబాబు, రామకృష్ణ , విజయ్, రాంబాబు పరిస , అరుణ్ అంధవరపు తదితరులు పాల్గొని విజయవంతం చేసారు.



నారా చంద్రబాబు నాయుడు జన్మదిన పురస్కరించుకొని సౌదీ అరేబియా రియాదు లో సౌదీ అరేబియా తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వల్లమూడి సారథి నాయుడు సారధ్యంలో ఎన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ సోదరులంతా ఒకచోట చేరి కేకు కోసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వల్లమూడి సారథి నాయుడు మాట్లాడుతూ దేశ విదేశాలలో తెలుగువారి సత్తాను చాటిన నాయకుడు, తెలుగు ప్రజల ఆత్మవిశ్వాసం, నవ్యాంధ్రప్రదేశ్ రూపశిల్పి, తెలుగు వారి గుండె చప్పుడు, ప్రపంచం గర్వించదగిన నేత, అనితర సాధ్యుడు, నవ్యాంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రి, నిరంతర శ్రామికుడు, నదులు అనుసంధానం చేసిన అపర భగీరథుడు, అపర చాణుక్యుడు, ఆయన ఆరాటం రాష్ట్రం కోసం, ఆయన పోరాటం ప్రజల కోసం, విజనరీ లీడర్ అయిన మాజీ ముఖ్యమంత్రి, మళ్లీ ఆంధ్రప్రదేశ్ కు కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామర కుప్పం రమేష్, కడియాల గౌరయ్య, పోకూరి దేవరాజులు, ముండ్లూరు చలపతిరావు, నగరం కుమార్, వాల దాసరి చక్రపాణి, కాలూరు కిరణ్ కుమార్ నగరం గుణశేఖర్, కొమాల్లగుంట చంద్రబాబు, కొడవటి ప్రసాద్, రాజు, నరసింహనాయుడు, వి ప్రసాద్, భరత్ కుమార్, చీరాల నరేందర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



బెల్జియంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

## శాంతి, ప్రేమలకు ప్రతీక రంజాన్.. అచ్చెన్నా శుభాకాంక్షలు



రంజాన్ శాంతి, ప్రేమ, దయ సౌభ్రాతృత్వం గుణాలను పంచుతుంది. ఉపవాస దీక్షల ద్వారా క్రమశిక్షణ, సహోదరత్వం, దైవభక్తి, ఆధ్యాత్మికచింతన పరిడవిల్లుతుంది. ఈ పవిత్ర రంజాన్ మాసంలో అందరూ శాంతిసౌభాగ్యాలతో వర్ధిల్లాలని, అభాగ్యుల కష్టాలు తీరాలని మహిమాన్వితుడైన అల్లాను ప్రార్థిద్దాం. చిత్తశుద్ధితో మీరు చేసే ప్రార్థనలు, మంచిపనులు, అల్లాపై అచంచల విశ్వాసం మిమ్మల్ని మహనీయుగా మార్చి సమాజానికి మేలు చేస్తాయి.

## ప్రభుత్వ సాయం అందడం లేదు

### మార్కాపురంలో చంద్రబాబును దివ్యాంగులు ఫిర్యాదు



ఉమ్మడి ప్రకాశం జిల్లా మార్కాపురం పర్యటనలో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడిని పలువురు దివ్యాంగులు కలిశారు. తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా మార్కాపురం మండలం, నాయుడుపల్లి పంచాయతీ పరిధిలోని మన్నెంవారిపల్లికి చెందిన మన్నెం వెంకటనాగేంద్ర చంద్రబాబుతో తమ బాధలు చెప్పుకున్నారు. డిగ్రీ చదివినా, రాష్ట్ర ప్రభుత్వం జాబ్ నోటిఫికేషన్స్ ఇవ్వకపోవడంతో ఉద్యోగాలు రాక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చంద్రబాబుకు వివరించారు. ఈ సందర్భంగా పార్టీ తరపున ఎలక్ట్రికల్ ట్రైసైకిల్ అందిస్తామని, అధికారంలోకి వచ్చాక దివ్యాంగుల కోటాలో ఆదుకుంటామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఒంగోలుకు చెందిన వన్నెబోయిన లక్ష్మి నారాయణ కూడా చంద్రబాబు ను కలిసి తన సమస్యలు వివరించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత దివ్యాంగులకు సాయం అందడం లో తీవ్ర జాప్యం జరుగుతుందని.. వైసీపీ ప్రభుత్వం తమను చిన్న చూపు చూస్తుంది అని వారు చంద్రబాబు దృష్టికి తెచ్చారు.

# ప్రజా మద్దతుతో దిగ్విజయంగా సాగుతున్న యువగళం పాదయాత్ర

**లోకేష్ పాదయాత్ర 1000కి.మీ. పూర్తయిన సందర్భంగా వేడుకలు - టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో వేడుకలు**

**- కేక్ కట్ చేసి బాణసంచా పేల్చిన టీడీపీ నేతలు, కార్యకర్తలు -**







వైసీపీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల మద్దతుతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా 1000 కి.మీ పూర్తి చేసుకోవడం అభినందనీయమని టీడీపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. లోకేష్ యువగళం పాదయాత్ర 1000 కి.మీల మైలు రాయిని చేరుకోవడం పట్ల మంగళగిరిలో కేంద్ర కార్యాలయం వద్ద నేతలు కేక్ కట్ చేసి లోకేష్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో ప్రజల్ని చైతన్యవంతం చేయడంలో లోకేష్ విజయవతం అయ్యారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలతో రోజుకో అంశంపై చర్చించి రాబోయే టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఏవిధంగా మేలు చేస్తామో చెప్పడంతో పాటు కొన్ని కొన్ని సమస్యలకు పరిష్కార మార్గాలను చూపిస్తున్నారని అన్నారు. ప్రతి 100 కి.మీ స్థానిక సమస్యలపై ఒక హామీ ఇస్తూ అధికారంలోకి రాగానే నెరవర్చేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తున్నారు. జగన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో యువతకు ఉపాధి, ఉద్యోగాలు లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. టీడీపీతోనే యువత భవిత అని నమ్మి యువత అంతా లోకేష్ కి బ్రహ్మరధం పడుతున్నారు. యాత్రలో భాగంగా ఆయా నియోజకవర్గాల్లో వైసీపీ నేతలు చేస్తున్న అవినీతిని, అధికార పార్టీ దోపిడీని ప్రశ్నిస్తూ ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం ఇప్పటికే 25కు పైగా కేసులు పెట్టినా.. అనేక ఇబ్బందులు సృష్టించినా.. వెనకడుగు వేయకుండా ప్రజలతో మమేకమౌతున్నారని అన్నారు. లోకేష్ యువగళం పాదయాత్రతో జగన్ రెడ్డి వెన్నులో వణుకుపడుతుంది. వైసీపీ నాయకులు రోజులు లెక్క పెట్టుకుంటున్నారు. రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని ప్రజలు గుర్తించారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ మండుటెండలో సైతం అనారోగ్య సమస్యలను లెక్కచేయక 1000 కి.మీ ల మేర యాత్ర పూర్తి చేసిన నేపథ్యంలో పుల్లారావు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరావు మాట్లాడుతూ లోకేష్ చేపట్టిన యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. లోకేశ్ పాదయాత్రతో జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది. ఆ భయంతోనే పాదయాత్రకు అడుగడుగునా ఆటంకాలు సృష్టించారు. ప్రజలతో మాట్లాడకుండా మైక్ లాక్కున్నారు, స్టూల్ లాక్కున్నారు. టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించారు. జగన్ రెడ్డి తన స్వార్థం కోసం పోలీసు వ్యవస్థను దిగజార్చారు. జగన్ రెడ్డి ఎన్ని ఆటంకాలు సృష్టించిన ప్రజల మద్దతులో లోకేష్ దిగ్విజయంగా 1000 కి.మీ పూర్తి చేశారని అన్నారు. లోకేష్ చేపట్టిన 4000 కి.మీ పాదయాత్రను కూడా పూర్తి చేసి రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చబోతున్నారు. లోకేష్ యాత్రకు అండగా ఉంటాం. తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర 1000 కి.మీ పూర్తి చేసుకుని లక్ష్యం వైపు వడివడిగా అడుగులేస్తున్నారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన పట్టుదలతో ముందుకు సాగుతున్నారు. యువగళం పాదయాత్రకు యువత పెద్ద ఎత్తున సంఘీభావం తెలియజేస్తుంది. వైసీపీ ప్రభుత్వంలో దగాపడ్డ యువత లోకేష్ వైపు ఆశగా చూస్తున్నారు. స్థానిక సమస్యలు, టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి, ప్రస్తుత ప్రభుత్వ అవినీతిపై ప్రధానంగా చర్చించడంతో లోకేష్ లోని రాజకీయ పరిణితి పెరిగింది. రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం. దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పట్టుదల, సంకల్పంతో లోకేష్ ప్రజలతో మమేకమౌతున్న తీరు అద్భుతం. ప్రతికూల పరిస్థితుల్లో సైతం 1000 కి.మీ పాదయాత్ర పూర్తి చేయడం అభినందనీయం. ప్రతి 100 కి.మీ పాదయాత్ర పూర్తి చేసిన నేపథ్యంలో ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం అభినందనీయం. టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి, వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను ప్రజలకు అర్థమయ్యేలా విడమరిచి చెబుతున్నారు. కాబట్టే తాడేపల్లి ప్యాలెస్ వర్గాలు భయపడుతున్నారు. యువగళం పాదయాత్ర ద్వారా వైసీపీ నేతల అవినీతిని సెల్ఫీ రూపంలో ఎండగడుతున్నారు. కాబట్టే పాదయాత్రను అడ్డుకునేందుకు అనేక కుట్రలు చేశారు. పోలీసులు సైతం అధికార పార్టీ నేతలకు ఊడిగం చేస్తూ అడ్డంకులు సృష్టించిన వెనకడుగు వేయకుండా లోకేష్ ముందుకు సాగుతున్నారు. పట్టాభిరామ్ మాట్లాడుతూ... లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజలే రక్షణ కవచంలా ఉంటూ కాపాడుకుంటున్నారు. ముఖ్యంగా యువత పాదయాత్రకు పూర్తిస్థాయిలో మద్దతు పలుకుతున్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకుంటూ భవిష్యత్తులో వారికి ఏవింధంగా భరోసా కల్పిస్తామో తెలయజేస్తూ లోకేష్ ముందుకు సాగుతున్నారు. ప్రతి మైలు రాయి పూర్తి చేసుకున్న తరుణంలో ఒక మంచి చేసే కార్యక్రమాని శ్రీకారం చుట్టడం అభినందనీయం. కోవెలమూడి రవీంద్ర కుమార్ మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర చూసి తాడేపల్లి ప్యాలెస్ ఉలిక్కిపడుతుంది. యువగళం పాదయాత్రలో ప్రజలకు భరోసా కల్పిస్తూ భవిష్యత్తులో రాష్ట్రాన్ని ఏవిధంగా అభివృద్ధి చేస్తామో చెబుతూ 1000 కి.మీ పాదయాత్ర పూర్తి చేయడం శుభపరిణామం. బాబాయి హత్య కేసులో అడ్డంగా ఇరుక్కుపోయిన జగన్ కు రాబోయే రోజుల్లో శిక్ష పడటం ఖాయం. ఎన్ని అడ్డంకులు సృష్టించిన లోకేష్ తన 4000 కి.మీ పాదయాత్ర పూర్తి చేయాలని ఆ భగవంతుడ్ని కోరుకుంటున్నాను.

## మంత్రి అదిమూలపు సురేష్‌ను తక్షణమే బర్తరఫ్ చేయాలి

**ఓ వీధిరౌడీలా మంత్రి తీరు ప్రభుత్వానికి సిగ్గుచేటు: వర్ల.రామయ్య**

మంత్రి ఆదిమూలపు సురేష్‌ను గవర్నర్ తక్షణమే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని తెలుగుదేశంపార్టీ డిమాండ్ చేస్తోందని, మంత్రి ఆదిమూలపు సురేష్ తన అధికారాన్ని హింసాకాండను ప్రోత్సహించేందుకు ఉపయోగించడం రౌడీ పాలనకు నిదర్శనమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల.రామయ్య విమర్శించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన మంత్రే స్వయంగా రౌడీలా చొక్కా విప్పి రోడ్డుపై వీరంగం సృష్టించడం ప్రజాస్వామ్యానికి కళంకం. కుట్రపూరితంగా జడ్ ప్లస్ క్యాటగిరీ భద్రత మధ్య ఉన్న చంద్రబాబుపై దాడి చేసేందుకు మంత్రి అదిమూలపు సురేష్, తన అనుచరులు ప్రయత్నించారు.మంత్రి కుట్రపూరిత కార్యక్రమాలను తెలుసుకుని తగు చర్యలు తీసుకోవాలని కమాండ్ కంట్రోల్ రూమ్, డీజీ, ప్రకాశంజిల్లా ఎస్పీ లకు మధ్యాహ్నం 3గంటల నుండి 4గంటల మధ్య మెసేజ్ రూపంలో వినతిపత్రం పంపాను. వాళ్లు తన మెసేజ్ చూసి కూడా ఎటువంటి ముందస్తు భద్రతా చర్యలూ తీసుకోలేదన్నారు. మంత్రి, తన అనుచరులు చేసిన దాడిలో ఓ ఎన్.ఎస్.జీ కమాండో తలకి గాయమైందని.ఎన్.ఎస్.జీ అధికారులు అత్యవసర స్థితిలో తమ శైలిలో నిర్ణయాలు తీసుకుని ఉంటే రాష్ట్రం పరువు మంటగలిసేది కాదని, తీవ్రమైన శాంతిభద్రతలకు విఘాతం కలిగేది కాదని అన్నారు.

## సురేష్... యర్రగొండపాలెం నీయబ్బా జాగీరా ?

**వచ్చే ఎన్నికల్లో సీటు కోసం వీధి నాటకాలకు తెరలేపారు: కింజరాపు అచ్చెన్నాయుడు**

యర్రగొండపాలెంలో చంద్రబాబు నాయుడి పర్యటనలో వైసీపీ అల్లరి మూకల తీరు దుర్మార్గం. సురేష్ యర్రగొండపాలెం ఎవడబ్బ జాగీర్ ? ప్రతిపక్ష నేతకు పర్యటించే హక్కు లేదా? మంత్రి సురేష్ వచ్చే ఎన్నికల్లో సీటు కోసం వీధినాటకాలకు తెరలేపారు. తాగుబోతుల్ని పోగు చేసుకుని చంద్రబాబు పర్యటనలో అలజడికి కుట్ర పన్నారు. నీ నియోజకవర్గంలో దళితులపై దాడులు జరుగుతుంటే స్పందించలేని దద్దమ్మని నువ్వు దళితుల గురించి మాట్లాడుతావా? జగన్ దగ్గర మెప్పు కోసం నీ చొక్కా నువ్వే విప్పుకున్నావ్..రేపు ఎన్నికల్లో ప్రజలే నీ చొక్కా చింపి కొడతారు. జెడ్ ప్లస్ క్యాటగిరి ఉన్న చంద్రబాబు కాన్వాయ్ పై రాళ్ల విసురుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారు? ఈ ఘటనలో ఎన్.ఎస్ .జీ కమాండర్ సంతోష్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారని అన్నారు.

## వైసిపి ఆరాచకాలకు ప్రజలే బుద్ధి చెబుతారు: కన్నా లక్ష్మీ నారాయణ

ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌పై వైసీపీ గూండాలు రాళ్ల దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తునంటు మాజీ మంత్రి కన్నా లక్ష్మీ నారాయణ ట్వీట్ చేశారు. చంద్రబాబు భద్రతా సిబ్బంది దాడిలో గాయపడ్డారు. వైసీపీ అరాచకాలు, దౌర్జన్యాలకు త్వరలోనే ప్రజలు స్వస్తి పలుకుతారని అ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్

## బాలకృష్ణ శుభాకాంక్షలు

ప్రేమ, దయ, సహనం, ఆనందం, సంతోషాల కలయిక రంజాన్ మాసం. మానవాళికి హితాన్ని బోధించే రంజాన్ పండుగ... సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక. అల్లా అనుగ్రహం మీకు ఎల్లవేళలా ఉండాలని మీ జీవితాన్ని సుఖశాంతులతో ఆనందంగా గడపాలని కోరుకుంటూ రంజాన్ మాస ఉపవాస దీక్షలను ముగించుకుని ఈద్ ఉల్ ఫితర్ వేడుక జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు ఈద్ ఉల్ ఫితర్ ( ఈద్ ముబారక్ ) శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

చైతన్యరథం

https://www.telugudesam.org/



గ్రామంలో ప్రతీ ఇంటికి తిరుగుతూ. ఈ జగన్ ప్రభుత్వంలో సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి వివరిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలి. చంద్రబాబు సీఎం కావాలి.

- కోళ్ల లలిత కుమారి, మాజీ ఎమ్మెల్యే

## కారుమూరి కూతలు మానుకో : బుద్దా వెంకన్న హెచ్చరిక



కారుమూరి కారు కూతలు మాని కామ్ గా కూర్చోబోతే కామన్ మ్యాన్ చేతిలో బడిత పూజ ఖాయమని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఒక ప్రకటనలో హెచ్చరించారు. గజ దొంగల పార్టీలో 420 గాళ్లకు కొదవే లేదు. అసలు గజ దొంగ మీ జగన్ రెడ్డే అన్న విషయాన్ని కారుకూతల కారుమూరి మర్చిపోయారా? తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్ష కోట్లు. తన అధికారాన్ని అడ్డం పెట్టొకొని రూ.2 లక్షల కోట్లు దోచిన ప్రపంచపు అతి పెద్ద ఆర్ధిక ఉగ్రవాది జగన్ రెడ్డి. 38 కేసుల్లో ఏ1 ముద్దాయి, 16 నెలల పాటు జైల్లో చిప్పకూడు తిన్న జగన్ రెడ్డి మోచేతి నీళ్లు తాగిన కారుమూరి నోటి నుండి శ్రీరంగ నీతులు వస్తాయా? చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత కారుమూరికి నాగేశ్వరరావుకు లేదు. సొంత బాబాయ్ ని హత్య చేయించిన నీచుడి పంచ చేరి నోటికి హద్దు లేకుండా మాట్లాడుతున్నావు. తల్లికి, చెల్లెళ్లనే తరిమేసినోడికి ప్రజలో లెక్కా? తండ్రిని హత్య చేయించారని ఆరోపించిన వాళ్లకే రాజ్యసభ పదవులు కట్టబెట్టిన దుర్మార్గపు పుత్రుడు జగన్ రెడ్డి కాదా? వివేకానందరెడ్డి హత్య కేసు, కోడికత్తి కేసులు తీర్పులు దగ్గర పడే కొద్ది జగన్ రెడ్డికి ముచ్చెమటలు పడుతున్నాయి. జగన్ రెడ్డి చేసిన పాపాలు ఊరికే పోవు. కాకపోతే కొంచెం ఆలస్యం అవుతుంది కాని పాపప్రక్షాళన మాత్రం తప్పదు. చేసిన కర్మ అనుభవించాలి. తెలుగు దేశం ప్రభుత్వం అందించిన పథకాలకు పేర్లు మార్చి, గత భవనాలకు రంగులు మార్చి గోరంత సంక్షేమానికి కొండంత ప్రచారం చేసుకొని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను నయవంచనకు గురి చేస్తున్నారు. 4 ఏళ్ల పాలనలో చేసింది ఏమీ లేక స్టిక్కర్లు అంటించుకోవడం సిగ్గుగా లేదా? ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీ నాయకుడిని విమర్శించడం వైసీపీ నాయకులకు పరిపాటిగా మారిందన్నారు.

## వైసిపి పాలనను ఎండగడుతూ ఇంటింటికి ప్రచారం : జీవి ఆంజనేయులు



పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమము వినుకొండ పట్టణంలోని 6.7 వార్డులలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి.వి.సురేష్ బాబు ఆధ్వర్యంలో ఇదేం కర్మ కార్యక్రమం నిర్వహించగా జీ.వి.ఆంజనేయులు హాజరై వైసిపి ప్రజా వ్యతిరేక పాలనను ఎండగడుతూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తూ సమస్యలు అడిగి తెలుసు కున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తీవ్రంగా నష్టపోయారన్నారు. నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి సామాన్య మధ్యతరగతి కుటుంబాలు అవస్థలు పడుతుంటే నియంత్రించాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు.

## గిరిజన భూముల విషయంలో వైసిపి జాప్యం : కోళ్ల లలిత



శృంగవరపుకోట నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి 526 ఎకరాల గిరిజన భూములను, భూమికి భూమి ఇస్తూ స్థానిక గిరిజన రైతులు, ప్రజలు నుండి సేకరించడం జరిగిందని శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జ్ , మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. ఈ భూములను ఇచ్చిన గిరిజన రైతులకు, ప్రజలకు కేటాయించిన ఇళ్ళ పట్టాల పంపిణీ కూడా చేయడం జరిగింది. భూమికి భూమి ఇవ్వడం అభివృద్ధి పరచడంలో ప్రభుత్వం ఇంకా జాప్యం చేస్తుంది. ఈ 526 ఎకరాల కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయము చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం కావలసిన నిధులు కూడా మంజూరు చేసి అప్పగించడం జరిగింది. కానీ ఇప్పటివరకూ కూడా కార్యరూపం దాల్చలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## నిమ్మలపాలెంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి', రచ్చబండ కార్యక్రమాలు



కొత్తవలస మండలం, నిమ్మలపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రాన్ని కార్యక్రమానికి మాజీ శాసనసభ్యురాలు , శృంగవరపుకోట నియోజకవర్గం ఇన్చార్జి శ్రీమతి కోళ్ల లలిత కుమారి మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళబాలాజీ అప్పల రాంప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం కొత్తవలస మండలం, నిమ్మల పాలెం గ్రామంలో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను పట్టణంలోని ప్రజలకు వివరిస్తూ, 2024 సంవత్సరంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని, ఈ ఎన్నికలలో టీడీపీ గెలిపించేలా కృషి చేసి చంద్రబాబు నాయుడుకి 2024 లో రాష్ట్ర ముఖ్య మంత్రిని చేసి బర్త్ డే గిఫ్ట్ గా ఇవ్వాలని పిలుపునిచ్చారు. గడిచిన నాలుగేళ్ళ కాలంలో ఈ వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాలను నిర్వీర్యం చేసిందన్నారు. దీనివలన విద్యారంగంలో పాటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, నూతన పరిశ్రమలు నెలకొల్పలేకపోవడం, తదితర అంశాలలో ఆంధ్రప్రదేశ్ 40 ఏళ్లు వెనుకబడిందన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలు, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ మోతలతో సామాన్య పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. రాజధాని లేని రాష్ట్రాన్ని చేసిన రాజకీయ నేతగా, ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి చరిత్రహీనుడగా ఉండిపోతాడని ఆమె మాట్లాడుతూ అన్నారు. మరి అదేవిధంగా ఈ వైసీపీ ప్రభుత్వం వలన ఉత్తరాంధ్ర ప్రజలకు మరియు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లేపోవడంతో వలస బాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు తగిన సమయంలో వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## అమెరికాలో ఏలూరు యువకుని దారుణ హత్య



అమెరికాలోని ఒహాయోలో దుండగులు జరిపిన కాల్పుల్లో ఏలూరు అశోక్ నగర్ కు చెందిన వీరా సాయేశ్ మృతి చెందడం బాధాకరమని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బడేటి చంటి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వీరా సాయేశ్ మృతి చెందిన సంఘటన వివరాలు తెలుసుకున్న వెంటనే బడేటి చంటి ఏలూరు అశోక్ నగర్ లోని అతడి ఇంటికి వెళ్లి వీరా సాయేశ్ మాతృమూర్తి, ఇతర కుటుం బసభ్యులను పరామర్శించారు. కుమారుని మృతితో తీవ్ర మనస్థా పానికి గురై కన్నీరు మున్నీరు అవుతున్న వీరా సాయేశ్ మాతృమూర్తిని ఓదార్చారు. ఉన్నత చదువులు కోసం అమెరికా వెళ్లిన వీరా సాయేశ్ గ్యాస్ స్టేషన్లో పార్ట్ టైం ఉద్యోగం చేస్తున్నాడని. అన్యం పుణ్యం తెలియని అతనిపై దుండగులు కాల్పులు జరిపి హత్య చేయడం దారుణమని బడేటి చంటి తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినే టర్ మాజీ మంత్రి మాకినేని పెద్ద రత్తయ్య ఆదేశాల మేరకు మరియు 46వ డివిజన్ కార్పొరేటర్ క్లస్టర్ 2 ఇన్చార్జ్ నూకవరపు బాలాజీ ఆదేశాల మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ 48వ డివిజన్లోని ఎన్టీఆర్ కాలనీ నందు జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.



ప్రకాశం జిల్లా ఎర్రగొండ పాలెంలో నారా చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డు కున్న ఆదిములపు సురేష్ చర్యలకు నిరసనగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని గుజ్జనగుండ్ల సర్కిల్ లో కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో టీఎన్ఎస్ఎఫ్, దళిత సంఘాలు అర్ధ నగ్న నిరసన ప్రదర్శన చేపట్టటం జరిగింది.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింద ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/

> లోకేష్‌కి ఆధార్ ఎక్కడ ఉందో చెప్పాలని అనడం హాస్యాస్పదంగా ఉంది. అభివృద్ధి గురించి మాట్లాడకుండా ఒక సీనియర్ నాయకుడైన చంద్ర బాబు నాయుడుని విమర్శించే స్థాయి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎవ్వరికీ లేదు.
> – పీతల సుజాత, మాజీ మంత్రి



## మే 14న ఎన్టీఆర్ శతజయంతోత్సవ జిల్లా మహాసభ



పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ నర్సాపురం పార్లమెంట్ సమన్వయ కమిటీ సమావేశం భీమవరంలోని టిడిపి జిల్లా కార్యాలయం నందు జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిలు రాష్ట్ర కమిటీ నాయకులు జిల్లా అనుబంధ సంస్థల అధ్యక్షులతో పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సమావేశం అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు. ముందుగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళ్ళం పాదయాత్ర దిగ్విజయంగా 1000 కిలో మీటర్లు పూర్తిచేసి ముందుకు వెళుతున్న సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా జిల్లా టిడిపి అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ఎన్టీఆర్ శతజయంతి జిల్లా మహాసభ నిర్వహణ గురించి టిడిపి అధినేత చంద్రబాబు జిల్లా పర్యటన గురించి ఇతర ముఖ్యాంశాలపై జరిగిన సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. టిడిపి రాష్ట్ర పాలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి అచంట నియోజకవర్గ ఇన్చార్జి పీతాని సత్యనారాయణ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతి ముగింపు ఉత్సవాల్లో భాగంగా మే 14వ తేదీన ఉండి నియోజకవర్గంలో సుమారు 10వేల మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో జిల్లా మినీ మహానాడు తరహాలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ మహాసభను నిర్వహిం చనున్నామని తెలిపారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి పాలకొల్లు శాసనసభ్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ జగన్ తన సొంత బాబాయి వివేకహత్య కేసును నీరుగారిస్తున్నారని హత్య గావించిన తన వారిని కాపాడుకోవడంకోసం అధికార దుర్వినియో గం చేస్తున్నారని విమర్శించారు. ఉండి శాసనసభ్యులు మంతెన రామరాజు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ శతజయంతి ముగింపు ఉత్సవాల్లో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో 100 శత జయంతి ఉత్సవ మహాసభలు నిర్వహించనున్నామని అందులో భాగంగా ఉండి నియోజకవర్గంలో జిల్లా శతజయంతి ఉత్సవమహాసభను మే 14న నిర్వహించనున్నామని తెలిపారు. మాజీ మంత్రి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పీతల సుజాత మాట్లాడుతూ నారా లోకేష్ 1000 కిలోమీటర్ల పాదయాత్రను పూర్తి చేసినందున ఆనందాన్ని వ్యక్తం చేస్తూ లోకేష్ పాదయాత్రకు వస్తున్న విశేష ప్రజాస్పందనకు వైసిపిలో గుబులు పుట్టిందని దళితులపట్ల లోకేష్ అనని మాటలను వక్రీకరించి దళిత వర్గాలను దూరం చేయాలనుకోవడం అవివేకమన్నారు. తణుకు మాజీ శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు కౌలు రైతులకు ధాన్యం ధరలు చెల్లించలేని జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు.

## 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్న బాలయోగి



అంబేద్కర్ కోనసీమ జిల్లా. పి. గన్నవరం నియోజకవర్గం,అయినవిల్లి మండలం, ఎన్. పెదపాలెం గ్రామంలో గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శి రాయుడు సత్యనారాయణ, ఆకుల భీమేశ్వరావు (చిన్ని) అధ్యక్షతన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అమలాపురం పార్లమెంట్ ఇంచార్జి, పి.గన్నవరం నియోజకవర్గం కన్వీనర్ గంటి హరీష్ మాధుర్ బాలయోగి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో ప్రతీ ఇంటికి తిరుగుతూ, ఈ జగన్ ప్రభుత్వంలో సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి వివరి స్తూ, రాబోయే ఎలక్షన్ లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు చిట్టూరి శ్రీనివాస్, కుడుపూడి దుర్గారావు (బుజ్జి ) ఆధ్వర్యంలో రచ్చ బండ కార్యక్రమం నిర్వహించింది. తెలుగుదేశం ప్రభుత్వంలో మనం చేసిన అభివృద్ధి గురించి. సంక్షేమ పథకాల గురుంచి ప్రజలకు వివరించారు. సైకో పోవాలి - సైకిల్ రావాలని నినాదాలు చేసారు.

## 29న టీడీపీ అధ్వర్యంలో బీసీల రౌండ్ టేబుల్ సమావేశం



ఈ నెల 29వ తేదీన బీసీ నాయకులతో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం కాకినాడలోని సూర్యకళామందిరంలో జరుగుతుందని దీనికి టీడీపి జోన్ - 2 పరిధిలో గల ఐదు పార్లమెంటు నియోజకవర్గల స్థాయిలోని బీసీ నేతలు, కాకినాడ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గంలకు చెందిన నేతలు పాల్గొంటారని కాకినాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయి ముఖ్య నేతలు హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ శుక్రవారం కాకినాడలోని జిల్లా టిడిపి కార్యాలయంలో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. అలాగే బీసీల సమస్యలపై లోతుగా చర్చించి, పలు తీర్మానాలు ఆమోదించే అవకాశం ఉంటుందన్నారు. ఈ అఖిలపక్ష సమావేశానికి వైకాపా మినహా అన్ని పార్టీలకు ఆహ్వానం పంపుతున్నట్లు చెప్పారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా లోకేష్ యువగళం పాదయాత్ర దిగ్విజయంగా 1000 కిలోమీటర్లు పూర్తయిందని, తాను కూడా పలు పర్యాయాలు పాల్గొన్నానని వెల్లడించారు.

## గొల్లపల్లి సమక్షంలో టిడిపిలోకి చేరిన యువకులు



గోగన్నమఠం గ్రామంలో జరిగిన నారా చంద్రబాబు నాయుడు జన్మదినో త్సవ కార్యక్రమంలో. మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు సమక్షంలో గోగన్న మఠం గ్రామం వైస్సార్సీపీ పార్టీ కి చెందిన దాకే చిరంజీవి, గెద్దాడ శ్రీనివా స్, యలమంచిలి చందు, కోరుకొండ నాగేంద్ర, దాకే సాయి, సేరు సతీష్, పెస్సింగి స్వామి, దాకే ప్రకాష్, పెస్సింగి సత్యనారాయణ, కట్టా నర్సింహ, మెడబాల శ్రీనివాస్ తదితర యువకులు తెలుగుదేశం పార్టీలో చేరినారు.

## గాడి శైలజ ఆధ్వర్యంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



తుని నియోజకవర్గం, కోటనందురు మండలం, కే.ఎ మల్లవరం గ్రామంలో మండల టీడీపీ ప్రెసిడెంట్ గాడి రాజుబాబు, రాష్ట్ర డ్వాక్రా సాధికార కమిటీ ఉపాధ్యక్షులు గాడి శైలజ ఆధ్వర్యంలో మన ప్రియతమ నాయకులు మాజీ ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి అంకంరెడ్డి రమేష్ , మాజీ జడ్పీటీసీ పెంటకోట భాస్కర సత్యనారాయణ, మండల నాయకులు.కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.



జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడూ జన్మదినం పురస్కరించుకుని భీమడోలు టిడిపి కాంపు కార్యాలయంలో జరిగిన చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలకు ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు హాజరైనారు.

## రైతులకు సంఘీభావం తెలియజేసిన చింతమనేని



ఉంగుటూరు నియోజకవర్గం పూళ్ళలో రైతులు తమ పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనడం లేదు అంటూ నేషనల్ హైవే ధర్నా నిర్వహించారు. ఆటుగా వెళ్తున్న చింతమనేని రైతుల వద్దకు వెళ్ళి సంఘీభావం తెలియజేసి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. లేకపోతే జిల్లా మొత్తం మేము పండించిన ధాన్యం బస్తాలతో రోడ్డు పై కూర్చుంటాం అంటూ ప్రభుత్వ అధికారులను చింతమనేని హెచ్చరించారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

వైసిపి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నీరుగారుస్తూ, రాష్ట్ర ప్రజలను పన్నుల భారం మోపుతూ రాష్ట్రాన్ని దివాలా తీయించారు.

- యరపతినేని శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే



## ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్లలు మట్టి తరలింపు: కొల్లు రవీంద్ర



మచిలీపట్నం శారదానగర్ వద్ద అక్రమ మట్టి రవాణాని అడ్డుకున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మట్టి అక్రమ రవాణాని అడ్డుకున్న టీడీపీ నేతలపై మట్టి మాఫియా మూకుమ్మడి దాడి పాల్పడ్డి. మా ట్రాక్టర్లను అడ్డుకునే అధికారం మీకెవరిచ్చారంటూ టీడీపీ నేతలపై ఎదురుదాడి దిగ్గారు. ఈ విషయం తెలుసుకునేందుకు వచ్చిన వీఆర్ఓపై కూడా దాడికి పాల్పడ్డారు. టీడీపీ నగర కార్యదర్శి కాంతారావుపై దౌర్జన్యానికి దిగిన మట్టి మాఫియాను కొల్లు రవీంద్ర తీవ్రంగా ఖండించారు.

## సామాజిక న్యాయ చైతన్యయాత్రకు ప్రజలు బ్రహ్మరథం



తాడికొండ మాజీ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్‌కుమార్ నియోజకవర్గంలో చేపడుతున్న సామాజిక న్యాయ చైతన్యయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పాదయాత్ర చేపట్టిన శ్రావణ్ కుమార్‌కు పలువురు టీడీపీ నేతలు తమ సంఘీభావాన్ని తెలియజేస్తున్నారు. అందులో భాగంగా గత గురువారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహనకృష్ణ తన సంఘీభావం తెలియజేసి పాదయాత్రలో పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం సర్వనాశమైందని, చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. సామాజిక న్యాయ చైతన్యయాత్ర ద్వారా ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు.



లోకేష్ యువగళం పాదయాత్ర 1000కి.మీ మైలురాయి చేరుకున్న సందర్భంగా దేవినేని అపర్ణ, దేవినేని చంద్రశేఖర్ (చందు) తెలుగుదేశం యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో దేవాలయాలకు మసీదులకు చర్చలకు మంచినీటి కూలింగ్ వాటర్ మినీ ఫ్రిడ్జ్ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు మాజీ ఎంపీ కొనాకళ్ల నారాయణరావు పలువురు గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు 15000 ఆర్థిక సాయం

పెడన మండలం ఈదుమూడి గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురైన రెండు కుటుంబాల వారికి టీడిపి తరపున 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శు క్రవారం అందజేశారు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ గ్రామానికి వెళ్లి బాధ్యత కుటుంబానికి ఈ సాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అర్జ వెంకట నగేష్ మండల టిడిపి అధ్యక్షుడు తలపాటి వీరప్రసాద్ ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు పోలగాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తిరువూరు నియోజకవర్గంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం మండలం సొబ్బాల గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి శావల దేవదత్, చెరుకూరి రాజేశ్వరరావు, రేగళ్ల వీరారెడ్డి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రోడ్లు, తాగునీటి వసతి, డ్రైనేజీ, ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వంటి సమస్యల, ప్రజాఅభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్లపల్లి మంగారావు, ఉన్నం కృష్ణయ్య మాజీ సర్పంచ్ దాసు, పొంగులేటి రాంబాబు, కొత్త రజనీకాంత్, మానికొండ రామకృష్ణ, ఉన్నం రమేష్, విమడమ్మ, ఉప సర్పంచ్ గొల్లమందల రామకృష్ణ, ఎడ్లపల్లి అంజయ్య, సులోచన, గొల్లమందల నాగమణి, కొమ్మినేని శాంతకుమారి, కానుకుర్తి వెంకటరత్నం, బత్తిని కృష్ణారావు, కొమ్మినేని రాజేష్ ఖన్నా, కొమ్మినేని ఆచారి, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



వైసీపీ ప్రభుత్వం వచ్చిన ఈ మూడున్నర సంవత్సరాల్లో వైసీపీ వాళ్ళు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి, ప్రజలకు వైసీపీ చేస్తున్న అక్రమాలను, అన్యాయాలను తెలియజెప్పి, ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి అండగా నిలిచి వెన్ను తట్టి మేమున్నాం అంటూ గట్టి భరోసా ఇచ్చేందుకు తెలుగుదేశం పార్టీ "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమన్ని గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు నిర్వహించారు.



**గుంటూరు లక్ష్మీ పిక్చర్ ప్యాలెస్‌లో వీర సింహారెడ్డి 100 డేస్ విజయోత్సవాలు హాజరైన మాజీ మంత్రివర్యులు కన్నా లక్ష్మీనారాయణ**



గుంటూరు పట్టాభిపురం మెయిన్ రోడ్, స్వామి థియేటర్ గ్రౌండ్‌లో టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకచారి, సీనియర్ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ, రాయపాటి శ్రీనివాస్, డేగల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త పన్నులతో జగన్ చెత్త పాలన: ప్రత్తిపాటి



నాదెండ్ల మండలంలోని, సంకురాత్రిపాడు, మాజీ టిడిపి మామిళ్లపల్లి పోతురాజు, గ్రామ తెలుగుదేశం పార్టీ నేతల ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని" నిర్వహించడం జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి, సంకురాత్రిపాడులో గల బీసీ, ఎస్టీ, ఎస్సీ, సెంటర్లలో ప్రతి ఇంటికి వెళ్లి జగన్ ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాల గురించి, ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి గ్రామా ప్రజలకు వివరించారు. ఎస్సీ కాలనీ నందు "ఇదేమి ఖర్మ కార్యక్రమంలో" భాగంగా "రచ్చబండ కార్యక్రమంలో" పాల్గొని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ, ఏడుసార్లు కరెంట్ బిల్లులు పెంచారని.. చెత్త పన్నులతో జగన్ చెత్త పాలన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. యువతను జగన్ దగా చేశారని విమర్శించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నీరుగారుస్తూ, ప్రజల నుంచి పన్నుల భారం మోపుతూ రాష్ట్రాన్ని దివాలా తీసేలా చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మద్దూరి వీరారెడ్డి,బండారుపల్లి సత్యనారాయణ, మురుకుంట్ల సాంబశివరావు, మామిళ్లపల్లి పోతురాజులు, తోట శ్రీరాములు, బాలినేని సీతారామయ్య, మక్కిన హనుమంతరావు, ప్రకాష్ రావు, కుంభ వెంకటప్పయ్య, తప్పేట రామయ్య, దాసు, పుల్లయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తీవ్రంగా నష్టపోయారు. నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు అవస్థలు పడుతున్నారు. నియంత్రించాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుంది.

- దామచర్ల జనార్ధన్ రావు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే

# ముస్లింలను నట్టేటా ముంచిన జగన్ : సయ్యద్ రఫీ

ముస్లింలకు రంజాన్ పండుగ చాలా ముఖ్యమైనదని, తెలుగుదేశంప్రభుత్వం ముస్లింలు అందరూ సంతోషంగా పండుగ చేసుకోవాలని రంజాన్ తోఫా, మసీదుల్లో ఉండే మౌజన్ లకు రూ.3వేలు, ఇమామ్ లకు రూ.5వేల చొప్పున నెలనెలా గౌరవవేతనం ఇచ్చిందని, జగన్ వచ్చాక పరిస్థితి తలకిందులైందని, ఇమామ్ లకు రూ.10వేలు, మౌజన్ లకు రూ.5వేలు ఇస్తాననిచెప్పి, అప్పుడప్పుడుఇస్తూ, వారిని దారుణంగా మోసగిస్తున్నాడని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ "నేను కొన్ని రోజులుగా ఇమామ్, మౌజన్ లతో మాట్లాడాను. వారు మూడునెలలనుంచీ ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటిసాయం అందడంలేదనిచెప్పి, వాపోయారు. రంజాన్ నెలలో ఇమామ్, మౌజన్ లను పస్తులుంచిన ఘనత జగన్ కే దక్కింది. ఇది ఏం న్యాయమో జగన్ సమాధానం చెప్పాలన్నారు. ఇమామ్, మౌజన్ లు ఎలా చల్లగాఉంటారో, ప్రభుత్వ ఇఫ్తార్ విందు లో అందరూ చల్లగాఉండాలన్న జగన్ సమాధానంచెప్పాలి. పండుగ నాడు పరమాన్నం తినాల్సిన మత పెద్దలు పస్తులుండటానికి జగన్మోహన్ రెడ్డే కారణం ఆయన అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక రద్దుచేసిన తొలి పథకం రంజాన్ తోఫానే. చంద్రబాబు ముస్లింలకు చేసినసాయం, మేలు ఆకాశం లో ఉంటే, జగన్ చేసింది గాల్లో కూడా లేదున్నారు. ఇఫ్తార్ విందుల్లో టోపీలు పెట్టి, ముస్లింలు చల్లగా ఉండాలంటే సరిపోదని జగన్ రెడ్డి తెలుసుకోవాలి. ముస్లింల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్, వారిని ఉద్ధరిస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్నాడు తప్ప, వారికి చేసిందేమీలేదు. కనీసం ఇమామ్, మౌజన్ లకు ఇవ్వాల్సిన గౌరవ వేతనం కూడా వారికి ఇవ్వకపోవడం దారుణం. జగన్ నిర్వాకంతో 10వేలమంది ఇమామ్, మౌజన్ లు దీనావస్థలో ఉన్నారు. చంద్రబాబు 6రకాల వస్తువులతో ప్రతి పేద ముస్లిం కుటుంబానికి రంజాన్ తోఫా ఇచ్చారు. జగన్ అధికారంలోకి వచ్చీరాగానే తొలి వేటు రంజాన్ తోఫాపైనే వేశాడు. తానురద్దుచేసిన మొదటిపథకం రంజాన్ తోఫానే. రంజాన్ పండుగ సమయంలో ఇచ్చేతోఫాతో పాటు, ముస్లింలకు చంద్రబాబునాయుడు సంక్రాంతి కానుక సరుకుల్నికూడా అందించాడు. రంజాన్ సమయంలో మసీదులకు సున్నాలు వేయిం చుకోవడానికి చంద్రబాబు ప్రతిజిల్లాకు నిధులు కేటాయించారు. ప్రతి మసీదుకు కనీసంగా రూ.6వేలవరకు వచ్చేది. జగన్ వచ్చాక మసీదుల మరమ్మతులు ఎక్కడా మచ్చుకైనా జరిగిందిలేదు. ఇఫ్తార్ విందుల్లో టోపీలు పెట్టుకోవడమేగానీ జగన్, ఒక్క మసీదుకి రూపాయి ఇచ్చిందిలేదు. ఒక్కముస్లింకు పైసా సాయం చేసిందిలేదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో 1365 మసీదులకు, 316 దర్గాలకు, 66 ఈద్గాలు, 164 ముస్లిం ప్రార్థనామందిరాలు, 43 ఖబరిస్తా న్ లకు, 1540 అషూర్ఖానాలకు మరమ్మతులు జరిగాయని ప్రభుత్వ రికార్డులే చెబుతున్నాయి. ఇతర భవనాలకు కూడా చంద్రబాబు మరమ్మతులకోసం నిధులిచ్చారు. మరమ్మతులకోసమే ఒక్కోజిల్లాకు రూ.2.50కోట్లు కేటాయించిన ఘనత చంద్రబాబుది. వాటితో పాటు మండలానికొక షాదీఖానా నిర్మించారు. పేదముస్లింల కోసం చంద్రబాబు దుకాన్-మకాన్ పథకం తీసుకొచ్చి, లక్షలాదిమంది ముస్లింలకు ఆర్థిక సాయంచేశారు. విదేశీ విద్య పథకంతో వందలాది మంది ముస్లిం యువకుల్ని చంద్రబాబు విదేశాలకు పంపారు. విదేశీవిద్యసహా, దుకాన్-మకాన్, దుల్హాన్ వంటి గొప్పపథకాల్ని కూడా జగన్ రద్దుచేశాడు. చంద్రబాబు ముస్లింలకు చేసినసాయం, మేలు ఆకాశంలోఉంటే, జగన్ చేసింది గాల్లో కూడా కనిపించడం లేదు. సొంతంగా వ్యాపారంచేసుకునేముస్లింలకు జగన్ చిల్లిగవ్వ ఇచ్చిందిలేదు. చంద్రబాబు ఇళ్లు కట్టుకోవడానికి ముస్లింలకు డబ్బులిస్తే, జగన్ నివాసయోగ్యం కానిప్రాంతాల్లో పనికిరాని సెంటుపట్టాలిచ్చి వారిని మోసగించాడు. నవరత్నాలంటూ అన్ని వర్గాల పథకాలకు కోత పెట్టి, వారిని పన్నులరూపంలో దండుకుంటూ వేధిస్తున్నాడు. వక్ఫ్ ఆస్తుల్ని వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులే కైంకర్యంచేస్తుంటే, జగన్ ఒక్కమాట కూడా మాట్లాడటంలేదు. ఎక్కడా తనపార్టీ వారినుంచి వక్ఫ్ ఆస్తుల్ని తిరిగి రాబట్టింది లేదు. వక్ఫ్ బోర్డ్ లో అనర్హుల్ని పెట్టి, తనఆటలుసాగిస్తున్నాడు. ముస్లింల సంక్షేమాన్ని, వారికి చంద్రబాబు అందించిన పథకాల్ని అటకెక్కించిన జగన్ ఏ ముఖం పెట్టుకొని ముస్లిం



సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు చెప్తాడు జగన్ అని దుయ్యబట్టారు. జగన్ అధికారంలోకి వచ్చిన కొత్తల్లో షాదీఖానాలకోసం కేవలం రూ.10కోట్లు కేటాయించి, తరువాత చేతులు దులుపుకున్నాడు. వైసీపీప్రభుత్వం వచ్చాక ఎక్కువగా దెబ్బతిన్నది ముస్లింలే. చేతివృత్తులు, చిన్నిచిన్నపనులు చేసుకునే ముస్లిం కుటుంబాలు ఉపాధికోల్పోయి పస్తులున్నా కూడా జగన్ ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. జగన్‌ను ముస్లింలు ఏరకంగా నమ్మాలి, నమ్ముతారు అని ప్రశ్నిస్తున్నా. చంద్రబాబు, లోకేశ్ సభలు, సమావేశాలకు ముస్లింలు పెద్దసంఖ్యలో హాజరవుతున్నారు అంటే దానికి కారణం టీడీపీ ప్రభుత్వం వారికి చేసిన మంచి, మేలే. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నవారిలో ముస్లింలే అగ్రభాగంలో ఉన్నారు. తిరిగి రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రతిష్టిస్తేనే ముస్లింలకు, మరీ ముఖ్యంగా ముస్లిం యువతీ, యువకులకు మంచి రోజులు వస్తాయి." అని రఫీ స్పష్టంచేశారు.

# వాల్మీకి వర్గానికి జగన్ చేస్తున్న ద్రోహం కనిపించడంలేదా ? : ఎమ్ఎస్ రాజు



వాల్మీక వర్గం నుంచి మంత్రి జయరామ్ కు, తనవర్గానికి జగన్ చేస్తున్న ద్రోహం కనిపించలేదా? మంత్రిగా చేసిన కబ్జాలు, అవినీతికి భయపడి జయరామ్ నోరెత్తడంలేదా? లోకేశ్ అడిగిన సమాధానంచెప్పకుండా జయరామ్ బూతులు మాట్లాడితే, దానికి పదింతలు మాట్లాడతామని ఎమ్మెల్సీ జీ.టీ.నాయుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్ ఎస్ రాజు హెచ్చరించారు. ఆదోని మండలం సైట్ నుంచి వారు విలేకరులతో మాట్లాడుతూ బూతులుమాట్లాడటం గొప్పకాదని బెంజి మంత్రి తెలుసు కోవాలి. మేం కూడా మంత్రికి అదే స్థాయిలో సమాధానం చెప్పగలం. మంత్రి వాడిన భాషకంటే దారుణమైన భాషను తాము మాట్లాడగలం. కానీ మానాయకుడు మంత్రిచేసిన అవినీతి, తప్పుల్నేఎత్తిచూపాలని చెప్పారు. బాబాయ్ ని చంపిన కేసులో త్వరలోనే జగన్ జైలుకెళ్ల బోతున్నాడని, అలాంటి వ్యక్తి చెబితే జయరామ్ నోటి కొచ్చినట్టు మాట్లాడుతున్నాడా అని ప్రశ్నించారు. జయరామ్ భాష, పద్ధతి, ప్రవర్తన చూశాక, రాష్ట్రంలోని వాల్మీకి వర్గం మొత్తం సిగ్గుపడుతోంది. జయరామ్ ఇప్పటికైనా భాషకు పనిచెప్పకుండా, సంప్రదాయ బద్ధంగా, ప్రజాస్వామ్యబద్ధంగా మాట్లాడాలన్నారు. చంద్రబాబు రాష్ట్రంలోని వాల్మీకులందరినీ ఎస్టీల్లో చేరుస్తూ జీవోఇస్తే, జగన్ కేవలం 4 జిల్లాల్లోని వాల్మీకులనే ఎస్టీల్లో చేర్చడం ఏమిటి? దానిపై జగన్ ను జయరామ్ ఎందుకు ప్రశ్నించలేదన్నారు. చంద్రబాబు రాష్ట్రంలోని వాల్మీకులందరినీ ఎస్టీల్లో చేరుస్తూ 2017, డిసెంబర్ 2న జీవో ఇచ్చారు. దానికి సపోర్టెడ్ డాక్యుమెంట్లుగా సత్యపా ల్ కమిటీ నివేదికను, కారెం శివాజీ కమిటీ నివేదికను జతచేశారు. ముఖ్యమంత్రి హెూదాలో దాదాపు 16 నిమిషాలు దానిపై చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడారు. ఆ తీర్మానాన్ని ఆయన కేంద్రానికిపంపించి, కేంద్రం లేవనెత్తిన అభ్యంతరాలకు కూడా సమాధానమిచ్చారు. గుమ్మనూరు జయరామ్ అవినీతి అక్రమాలు, దుర్మార్గా లని బహిర్గతంచేస్తూ టీడీపీ యువనేత లోకేశ్ సవాల్ విసిరితే, దానిపై స్పందించకుండా, కేవలం నోటికొచ్చిన విధంగా బూతులు మాట్లాడటం మంచిది కాదని మంత్రికి సూచిస్తున్నామని ఎమ్మెల్సీ జీడీ నాయుడు రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్మెల్యే పాదయాత్ర ప్రదేశం నుంచి విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. జయరామ్ కు ఉన్న భూములెన్ని, అప్పనంగా కాజేసినవి ఎన్ని ప్రశ్నించారు. వ్యవసాయంలో లాభపడితే జయరామ్ ప్రభుత్వం నుంచి పంట నష్ట పరిహారం ఎందుకు తీసుకున్నాడు అని అన్నారు. 180 ఎకరాలు రూ.2కోట్లకు ఎలా వచ్చాయో మంత్రి చెప్పాలి. రిజిస్ట్రేషన్ లో అక్రమాలకు పాల్పడి మరీ భూముల్ని తక్కువధరకు కొట్టేసింది నిజంకాదా? తనవద్ద ఉన్నభూములకు సంబంధించి ఎవరైనా వచ్చి మావి అంటే మార్కెట్ ధరకే వారికి తిరిగిస్తాను అని జయ రామ్ అన్నాడు. దాన్నిగుర్తుచేస్తూ మార్కెట్ ధరను తానిస్తాను.. ఆ భూముల్ని రైతులకు ఇవ్వండి అని లోకేశ్ అంటే జయరామ్ కు ఉలుకెందుకు? తనభూముల్లో తాను వ్యవ సాయం చేసి లాభపడితే, జయరామ్ ప్రభుత్వం నుంచి పంట నష్ట పరిహారం ఎందుకు తీసుకున్నాడు అని ప్రశ్నించారు. అసలు ఆయనకున్న భూములెన్ని.. అప్పనంగా కాజేసినవి ఎన్ని అని ప్రశ్నించారు. కర్నూలుజిల్లాలో చాలామంది పేద వాల్మీకులకు ఎకరా భూమి లేదు. జయరామ్‌కు ఇంత భూమి ఎక్కడిదని లోకేశ్ ప్రశ్నించారు. దానికే జయరామ్ ఎగిరెగిరి పడుతున్నాడు. ఈఎస్ఐ విభాగానికి సంబంధించి, మందులకొనుగోళ్లలో జయరామ్ అవినీతికి పాల్పడబట్టే ఫార్మా కంపెనీకి చెందిన కార్తీక్ అనే వ్యక్తి బెంజికారు ఇచ్చాడని తెలుగుదేశం ఎప్పుడో బహిర్గతం చేసింది. మంత్రి కుటుంబం బెంజికారులో తిరుగుతుంటే పేద వాల్మీకులు పనిలేక అల్లా డుతున్నారని లోకేశ్ అన్నారు. దానికి జయరామ్ మీసాలు తిప్పితే ఇక్కడ భయపడేవాడు ఎవడూలేడు. లోకేశ్ ను ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే జయరామ్ ఇంటిపైకి వెళ్లి, ఆయనకు చెప్పాల్సిన విధంగా సమాధానంచెబుతాం. ఇప్పటికైనా జయరామ్ స్పందించి లోకేశ్ సవాల్ కు స్పందించి రిజిస్ట్రేషన్ కార్యాలయానికివస్తే, ఇటీనా కంపెనీకి భూములమ్మిన రైతుల్ని తీసుకొస్తాం. అక్కడే మంత్రి వారికి భూముల్ని రిజిస్టర్ చేయాలి. లోకేశ్ ను బూతులు తిట్టే ముందు జయరామ్ తన జన్మరహస్యాన్ని తెలుసుకోవాలి." అని అన్నారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/

వైసిపి శ్రేణుల ఆరచాకాలకు అంతు లేకుండా పోయింది. చంద్రబాబునాయుడు పర్యటనలకు అడ్డంకులు కల్పిస్తే పర్యవశానాలు తీవ్రంగా ఉంటాయని గ్రహించాలి.

- పరిటాల సునీత, మాజీ మంత్రి



# కాలవ అరెస్ట్‌ను ఖండిస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా



నిన్నటి రోజున గడప గడపకు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, మాట్లాడుతూ ఎవరి హయాంలో అభివృద్ధి జరిగింది అని మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు సవాల్ విసిరారు. ఆ సవాల్‌ను స్వీకరించి ఆయన చెప్పిన సమయం కన్నా ముందే ఎన్ హనుమపురం గ్రామానికి చేరుకొని ఎమ్మెల్యే కాపు కోసం ఎదురు చూస్తే సవాల్ విసిరిన కాపు రాకపోగా వందల సంఖ్యలో పోలీసులను పంపించి కాలవ అక్రమంగా అరెస్టు చేసి కళ్యాణదుర్గం టౌన్ పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ విషయం తెలుసుకుని కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, సీనియర్ నాయకుడు మోరెపల్లి మల్లికార్జున, అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వై పి రమేష్, కాలవ అక్రమ అరెస్టును ఖండిస్తూ, కాలవ వెంటనే విడుదల చేయాలని పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కళ్యాణదుర్గం టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ధర్నా నిర్వహించారు.

# నారా లోకేష్ పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుంది:పరిటాల సునీత

### 1000 కిలోమీటర్ల పాదయాత్రతో వైసిపి పతనం కూడా ప్రారంభం



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఆయన అత్యంత సునాయాసంగా 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్నారన్నారు. లోకేష్ పాదయాత్ర వేయికిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో ఏ నాయకుడు కూడా ఇలా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ.. ప్రజల మధ్య పాదయాత్ర చేసిన పరిస్థితి లేదన్నారు. ఆయన చేస్తున్న పాదయాత్రతో వైసిపి నాయకుల్లో వణుకు పుట్టుకుందని. కేవలం మూడు జిల్లాలకే ఆయన పాదయాత్ర ప్రకంపనలు సృష్టిస్తోందన్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ ప్రభావం స్పష్టంగా కనిపించిం దన్నారు. ఆయన ఇలాగే దిగ్విజయంగా అన్ని జిల్లాల్లో పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ పాదయాత్ర 4000 కిలోమీటర్లు దాటే అవకాశం కూడా కనిపిస్తోందన్నారు. ఎంతో ఉన్నతమైన కుటుంబంలో పుట్టి కేవలం ప్రజల కోసం ఇలా కుటుంబ సభ్యులందరి నీ వదిలేసి మండుటెండని లెక్కచేయకుండా పాదయాత్ర చేయడం ఒకింత బాధగా ఉందని సునీత అన్నారు. కచ్చితంగా లోకేష్ పాదయాత్ర తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఇప్పటికే వైసీపీ పతనం ప్రారంభమైందని స్పష్టంచేశారు.

# చంద్రన్న ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తాం

### చంద్రన్న రంజాన్ తోఫా పంపిణీలో: టీడీపీ నేత చమర్తి జగన్ రాజు



నేడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ప్రముఖ విద్యావేత్త, రాజంపేట నియోజక వర్గ సీనియర్ నాయకులు జగన్ రాజు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ప్రతి రంజాన్ పండుగ నాడు చౌక దుకాణాల ద్వారా ముస్లింలకు రంజాన్ తోఫా అందజేసేవారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వంలో సంతోషంగా పండుగ జరుపుకు నేందుకు కూడా లేకుండా రంజాన్ తోఫా రద్దు చేశారని విచారణ వ్యక్తం అయన చేశారు. అందుకే చంద్రన్న ఆశయాలకు తాను తన శక్తి మేరకు పట్టణంలోని ముస్లింలకు రంజాన్ తోఫా కానుకలను ఆయా మసీదు కమిటీల ద్వారా కానుకలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. గురువారం నూనెవారి పల్లె రోడ్డు లోని ఆల్-బదర్ మసీదు, జానీ బాషాపురం, జిఎంసి క్లబ్ మసీద్, రైల్వే స్టేషన్ మసీద్, ఈడిగ పాలెం మసీదు, ఉస్మానగర్, మసీదుల పరిధిలో ఆయా కమిటీల ద్వారా చంద్రన్న రంజాన్ తోఫా జగన్ రాజు కమిటీలతో కలిసి చంద్రన్న తోఫా కానుకలను పంపిణీ చేశారు. టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సమ్మెట శివప్రసాద్ ఆధ్వర్యంలో బలిజపల్లె గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, టెంకాయలను కొట్టి, కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సీనియర్ నాయకులు, మాజీ కల్లుగీత కార్మిక రాష్ట్ర డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సమ్మెట శివప్రసాద్, ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ నాయుడు,సిద్ధవటం మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, నియోజకవర్గ తెలుగు యువత నాయకులు తోట శివశంకర్, శివారెడ్డి పివి రమణ,రాజంపేట టిడిపి ఉపాధ్యక్షులు సతీష్ రాజు, సీనియర్ నాయకులు జీ.వి సుబ్బరాజు,సిద్ధవటం బీసీ నాయకులు గాలి సుబ్బయ్య, తాళ్లపాక అంజన్ రాజు,విజయ్ కుమార్ నాయుడు, బ్రాహ్మణపల్లి సాంబశివ నాయుడు,రామారావు నాయుడు,వెంకటేష్ యాదవ్, గురు నాయుడు, పార్లమెంట్ ముస్లిం మైనారిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మండెం కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ ముస్లింలుకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు : షేక్ సాలార్ బాష



రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షులు, మైనార్టీ కమిటీ జిల్లా అధ్యక్షులు షేక్ సాలార్ బాష జిల్లాలోని మైనార్టీ ముస్లింలు కు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాలార్ బాష మాట్లాడుతూ వైస్సార్ పార్టీ మైనార్టీ ఓట్లు వేపించుకుని, పేదలకు కన్నీరు తెప్పించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ పార్టీ అన్ని వర్గాల మద్దత్తుతో పాటి, మైనార్టీ ఓట్లతో ఖచ్చితముగా గెలుస్తుందని పేర్కొన్నారు



ఎన్నికల సమయంలో దేవుని కడప చెరువును హైదరాబాద్ ట్యాంక్ బండ్ లాగా అభివృద్ధి చేస్తామని అబద్ధాలు చెప్పిఇపుడు అధికారం లోకి వచ్చి న తరువాత మూడు సార్లు టెంకాయ కొట్టి,ఇంతవరకు పనులు మొదలు పెట్టని వైనంని వైసిపి ప్రభుత్వానికి సెల్ఫీ ద్వారా ఛాలెంజ్ విసురుతున్న నియోజకవర్గ ఇంచార్జ్ అమీర్ బాబు



పాణ్యం నియోజకర్గం ఓర్వకల్లు మండలం హుస్సేనపురం గ్రామంలో మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ మల్లెల రాజశేఖర్ ఆధ్వర్యంలో పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరీమణులకు రంజాన్ తోఫ సరుకుల కిట్లను పంపిణి చేసిన పాణ్యం మాజీ శాసన సభ్యురాలు టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి



హిందూపురం నియోజకవర్గం శాసనసభ్యులైనా నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకువేవన హాల్లి గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మండల కన్వీనర్ అస్వర్థ నారాయణరెడ్డి, ప్రదీప్, శ్రీనివాసులు, కేఎల్ ఆదినారాయణ, బేవనహాల్లి ఆనంద్, గోపాల్ రెడ్డి, రామకృష్ణ డిష్ మూర్తి ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



జాతీయ అధ్యక్షులు మాన్య నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా పార్లమెంటు హిందూపురం పెనుకొండ రొద్దం మండలం క్లస్టర్ 1లో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షులు బికే పార్థసారథి ఆదేశాల మేరకు గ్రామ నాయకులు కె నారాయనప్ప, కె రాజప్ప,బి క్రిష్టప్ప బి వెంకటేసులు బి సుబ్బారాయుడు బి శ్రీ రాములు కె తిమ్మయ్య కె నారాయనప్ప టి వెంకటేసులు బి వడసాలప్ప, హేచ్.కదిరప్ప, బి.రాము, బి.శ్రీనివాసులు కె ముత్యాలప్ప కె మాదవయ్య, హేచ్.రాజప్ప సి.శంకరప్ప కె బాబు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం



జగన్‌లా మాయమాటలు చెప్పి మోసగించడం మా విధానం కాదు. టీడీపి అధికారంలోకి రాగానే 2025 జనవరిలోగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలతో జాబ్ నోటిఫికేషన్ ప్రకటిస్తామని యువగళం సాక్షిగా మాట ఇస్తున్నా.

- నారా లోకేశ్, టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శి

https://www.telugudesam.org/

# మార్గదర్శిపై సీఎం జగన్మోహన్ రెడ్డి కుట్ర




మార్గదర్శిపై సీఎం జగన్మోహన్ రెడ్డి కక్ష కట్టారని, ఎన్ని కుట్రలు పన్నినా మార్గదర్శిని ఈనాడు ఫిలిం సిటీని ఏమీ చేయలేరని టీడిపి యువ నాయకులు, సర్పంచ్‌ల సంఘు జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఏడు రోడ్ల కూడలిలో సర్పంచ్‌ల సంఘు జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి కృషి, పట్టుదలతో రామోజీరావు పైకి ఎదిగారని ఆయన జీవిత చరిత్ర నవతరానికి ఆదర్శమని తెలిపారు. రామోజీరావు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించి పెట్టుబడిదారులు, ఖాతాదారుల్లో నమ్మకం ఏర్పరచుకున్నారని చెప్పారు. రామోజీరావుపై తప్పుడు కేసులు పెట్టి హింసించాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని అన్నారు. మార్గదర్శిని ఆర్థికంగా దెబ్బతీయడం, యాజమాన్యం, మేనేజ్మెంట్, సిబ్బందిని బెదిరించడం, చందాదారులకు ఆందోళన గురించి చేయడమేనని స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రాథమిక హక్కులు ప్రమాదంలో పడింది అన్నారు. ఉండవల్లి అరుణ్ కుమార్‌ను పాముగా వాడుకుంటున్నారని చెప్పారు. ఈ దుర్మార్గాన్ని ప్రజల సైతం ఖండిస్తున్నారని పట్టణాలకు పరిమితమైన పత్రిక రంగానే పల్లెఈ దుర్మార్గాన్ని ప్రజల సైతం ఖండిస్తున్నారని. పట్టణాలకు పరిమితమైన పత్రికరంగాన్ని పల్లెలో ఇంటికి వెళ్లేలా పత్రిక చదివేలా చేసిన ఘనత రామోజీరావుకి దక్కుతుందన్నారు. ఈనాడులో వాస్తవాలు రాస్తున్నందుకే జగన్మోహన్ రెడ్డి పగ పెంచుకుంటున్నారని చెప్పారు. చంద్రబాబు నాయుడు, కిరణ్ కుమార్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే తప్పు జరిగితే ఈనాడు పత్రిక ఎత్తి చూపిందన్నారు. ఇకనైనా సీఎం జగన్మోహన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలు మానుకొని ప్రజా సంక్షేమ పాలనపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా గొండు శంకర్ హితవు పలికారు.

60 సంవత్సరా లుగా ఖాతాదారుల నమ్మకాన్ని మార్గదర్శి చూరగొందన్నారు. 3 లక్షలకు పైగా ఖాతాదారులు, 4500 మంది ఉద్యోగులు, 16, 000 మంది ఏజెంట్లు ఉన్న గొప్ప సంస్థ మార్గదర్శని అన్నారు. ఒక్క ఖాతాదారు ఫిర్యాదు చేయకపోయినా దర్యాప్తు పేరుతో బెదిరించడం తగదు అన్నారు. వైసిపి నాయకులు వాట్సాప్ మెసేజ్ ల ద్వారా మార్గదర్శి ఈనాడు పై విషం చిమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## కాలువ అక్రమ అరెస్టుకు ఖండన



అనంతపురం జిల్లా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు కాలువ శ్రీనివాసులు అక్రమ అరెస్టుని తీవ్రంగా ఖండిస్తున్నామని దండు శ్రీనివాసులు తెలియజేశారు. శుక్రవారం గార్లదిన్నె మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలువ శ్రీనివాసులను పోలీసులు అక్రమ అరెస్టు చేయడం అన్యాయమని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కాలువను కళ్యాణదుర్గం పోలీస్ స్టేషన్‌కి అక్రమంగా తరలించడం పై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ కాపు సవాల్‌ను స్వీకరించి కాలువ మగాడిగా ఏన్. హనుమాపురం వెలుతుంటే దమ్ము, ధైర్యం లేక ఇంట్లో దాక్కుని పదుల సంఖ్యలో పోలీసులు అడ్డుపెట్టుకొని పోలీసుల చేత అక్రమ అరెస్ట్ చేయిస్తావా, సవాల్ విసిరితే ధైర్యంగా రావాలి కానీ పోలీసుల చేత కాలువను అక్రమ అరెస్ట్ చేయడం చాలా దుర్మార్గపు చర్యని అభివర్ణించారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్చరించారు. కాలువ శ్రీనివాసులుని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## అవినాష్ రెడ్డి ఆరోపణలను డైవర్షన్ చేయడానికి యత్నం



వైఎస్ వివేకా హత్య కేసులో ఎంపీ అవినాష్రెడ్డిపైన వస్తున్న ఆరోపణలు డైవర్షన్ చేయడానికి సీఎం జగన్మోహన్రెడ్డి రాజధానిని విశాఖకు తీసుకెళ్తామంటున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాసరెడ్డి అన్నారు. కడపలో ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలోని మూలపేట అనే కుగ్రామాన్ని మహానగరంగా చేస్తామనడం ప్రజలను మభ్యపెట్టడమేనని చెప్పారు. ఏ విధంగా రాజధానిని విశాఖకు తీసుకెళతారని ప్రశ్నించారు.

# గోనెగండ్ల టీడీపీ నాయకులు సెల్ఫీ ఛాలెంజ్

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు సెల్ఫీ ఛాలెంజ్ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ జీవీ జయనాగేశ్వర రెడ్డి సారథ్యంలో 21-07-2017 న గోనెగండ్ల మండలంలోని 11 గ్రామాలకు మంచి నీటి పథకం ఎస్డీపీ (నిధులు)13 కోట్ల 50 లక్షలతో ప్రజల త్రాగునీటి కలను నిజం చేయాలి అనే ఏకైక సంకల్పంతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకర్లు నేడు అలంకారం ప్రాయంగా దిష్టి బొమ్మల వలే వున్నాయని మండల టీడీపీ నాయకులు అన్నారు. 11 గ్రామాల ప్రజలకు ఎందుకు త్రాగునీరు ఇవ్వలేదు అని వైసిపి ప్రభుత్వానికి సెల్ఫీ ద్వారా ఛాలెంజ్ విసురుతున్నా గోనెగండ్ల టీడీపీ సీనియర్ నాయకులు బేతల బడేసాబ్, ఎన్. వి. శ్రీధర్ నాయుడు, పూజారి చంద్రశేకర్, నూరహమ్మద్, రంగస్వామినాయుడు, మందకల్లు, మదీనా, పోల్ కల్ వెంకటేశ్వర్లు, అహమ్మద్, పూజారి లక్ష్మి కాంత్ స్వామీ, బేతల బాషా మరియు అలంకారం గా ఉన్నా నీటి ఓవర్ హెడ్ ట్యాంకుల దగ్గర సెల్ఫీ ఛాలెంజ్ విసిరిరారు. ఈ కార్యక్రమంలో హెచ్. ఖైరవడి గ్రామ అధ్యక్షులు తిమ్మారెడ్డి, రాజేష్, శ్రీనివాసుల, పుట్టపాశం నుండీ తెలుగు యువత మండల సహాయ కార్యదర్శి గోవర్ధన్ నాయుడు పాల్గొన్నారు.



## రంజాన్ తోఫా పంపిణీ



రంజాన్ పండుగను పురస్కరించుకొని శుక్రవారం పల్లూరు మండల పరిధిలోని పెద్దపుత్త గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు తాడిగొట్ల రాఘవరెడ్డి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ముస్లింలకు అతి పవిత్రమైన పండుగ రంజాన్ అని ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. రంజాన్ మాసంలో నెల రోజులు ముస్లిం సోదర సోదరీమణులు ఉపవాసంతో ఉండి ఎంతో పవిత్రంగా ప్రార్థన చేస్తారు అని అన్నారు.

## మల్లాడిని పరామర్శించిన టిడిపి నాయకులు

చెన్నై వద్ద రోడ్డు ప్రమాదానికి గురైన మాజీ మంత్రి, తితిదే పాలక మండలి సభ్యులు, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లాడి కృష్ణారావును టిడిపి నాయకులు శుక్రవారం పరామర్శించారు. యానాంలో ఆయన ఇంటికి వెళ్ళి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద, మాజీ మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు, నాయకులు దండుప్రోలు సత్యం, పి. రవికుమార్ తదితరులు ఉన్నారు.



## టీడీపిలో చేరిన వైసిపి శ్రేణులు



మామిడికుదురు మండలం గోగన్నమఠం గ్రామంలో గురువారం జరిగిన కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు సమక్షంలో గోగన్నమఠం గ్రామంలో వైస్సార్సీపీ పార్టీ కి చెందిన పలువురు యువ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపాదకీయం



పార్టీ పాటలు

## జగన్ మొండి నిర్ణయాలతో బేజారు

ఎమ్మెల్యేల అవినీతి, అక్రమాలు, అంతర్గత కుమ్ములాటలు, దీనికి తోడు జగన్ పాలన, అడ్డదిడ్డమైన విధానాలు, అర్థం పర్థం లేని నిర్ణయాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో శాపాలుగా మారనున్నాయి. మించిన అవకాశాలు కనిపిస్తున్నాయి. వీటన్నింటికి ముఖ్యమంత్రిగా జగనే బాధ్యుడు. అధికారంలోకి రాగానే ప్రజావేదిక కూల్చివేతతో కర్కశ మనస్తత్వాన్ని చాటి చెప్పి తన పాలన ఎలా ఉంటుందో సంకేతాలు పంపారు. రాష్ట్ర రాజధాని అమరావతి పై మూడు ముక్కలాట ప్రారంభించారు.రాష్ట్ర అభివృద్ధిని తీవ్రంగా దెబ్బతీశారు. శరవేగంగా సాగుతున్న పోలవరం పనులకు బ్రేకులు వేశారు. ఉద్యోగుల నిరసనలపై ఉక్కు పాదం మోపారు. టీచర్లను హింసించి, వేధించి బద్ధ శత్రువులుగా చేసుకున్నాడు. గ్రామీణ అభివృద్ధికి సంబంధించిన నిధులను లాగేసుకొని సొంత పార్టీ సర్పంచ్లను నానా తిప్పలు పెడుతున్నారు. మున్సిపాలిటీలలో కూడా ఇదే తతంగం. బిల్లులచెల్లింపులు అంతకంటే లేవు. దీనితో సొంత పార్టీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు మండిపోతున్నారు. ఇలా ఒకటే రెండు కాదు కర్ణుడికి శాపాల్లా సీఎం జగన్ ను వేధిస్తున్నాయి ప్రజల్లో తీవ్ర ఆ గ్రహం వ్యక్తం అవుతుంది. గతంతో పోలిస్తే ఉప్పు, పప్పు, బియ్యం, వంటలు నెలలతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. పెట్రోల్ పై వేస్తున్న వాతలను జగన్ సర్కార్ తగ్గించుకుంటే నిత్యవసర సరుకుల ధరలు దారిలోకి వచ్చే అవకాశం ఉంది. ఆ దిశగా ఆలోచించే విషయమే జగన్ మర్చిపోయారు. బటన్ నొక్కి కోట్లు ప్రేమ ధ్యాస పెట్టిన జగన్ ఇవన్నీ చిన్నపాటి విషయాలు కనిపిస్తున్నాయి. బొంతో ఒరియా కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలన్న అంశంపై అధ్యయనం చేయడానికి ప్రభుత్వం జారీ చేసిన జీవో 52 తో ఏజెన్సీ పరిధిలోని స్థానిక గిరిజనులు మండిపోతున్నారు. ఇకపోతే రైతుల సంగతి చెప్పనక్కర్లేదు. ధాన్యానికి మద్దతు ధరలు దక్కడం లేదన్న ఆందోళన నెలకొంది. రైతు భరోసా కేంద్రాల్లో దోపిడీ జరుగుతున్నది. ధాన్యం సేకరణలో 80 కేజీలకు నాలుగు కేజీలు, 100 కేజీలకు5 కేజీలు తీసుకుంటాం అదనంగా తీసుకోవడంతో ఆవేశంతో ఊగిపోతున్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, గంగవరం పోర్టు అదానికి అప్పగింత, రైల్వే జోన్ ఉద్యమాలు ఉత్తరాంధ్రలో జోరు అందుకున్నాయి. కార్మికుల ఆందోళన ప్రభావం ఇతర వర్గాలపై కూడా తప్పకుండా ప్రభావం చూపే అవకాశం ఉంది. జీతాలు, పెన్షన్లు సకాలంలో చెల్లించకపోవడం, వేతన సవరణపై ఉద్యోగ సంఘాలు వెలిబుచ్చుతున్న అసంతృప్తి సమాజంలోని మిగతా వర్గాలను సైతం ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఇవన్నీ తెలిసినా జగన్ ఇంకా మొండి గానే వ్యవహరిస్తున్నారంటే 151 సీట్లు గెలుచుకున్న తనుకు డోకా లేదని ఆయన భావిస్తున్నట్టు కనిపిస్తోంది. తేదీ మారకుండా నొక్కుతున్న బ టన్లు తనను కాపాడుతాయని ఆయన గట్టి నమ్మకంతో ఉన్నట్టు భావించవలసి వస్తుంది.

# వణుకుతున్న తాడేపల్లి ప్యాలెస్: బొండా ఉమా

చిన్నాన్నను చంపిన హంతకుల పక్షాన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొమ్ముకాయుడం, నిందితులకు అండగా ఉండటంవల్లే, హత్యకేసు విచారణ జాప్యం జరిగిందని, సీబీఐ దోషుల్ని శిక్షించడానికి ప్రయత్నిస్తుంటే, తన అన్నే అడ్డుకుంటున్నాడని వివేకానందరెడ్డి కుమార్తె సునీతారెడ్డి కోర్టుల్నిఆశ్రయించిందని, ఆమెచేస్తున్న అసమాన పోరాటం వల్లే తాడేపల్లి ప్యాలెస్‌లో అలజడి మొదలైందని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు . ఆ వివరాలు క్లుప్తంగా ఆయన మాటల్లోనే మీకోసం...! "వివేకాహత్యకేసు నిందితుల్ని కాపాడటానికే జగన్ తనలండన్ పర్యటన రద్దుచేసుకున్నా డు. జగన్ లాబీయిస్ట్ ను రంగంలోకి దించడంవల్లే, అవినాశ్ రెడ్డి అరెస్ట్ కాలేదు. బాబాయ్ హత్యకేసులో నిందితుల్ని జగనే కాపాడుతున్నాడని చిన్నపిల్లలకు కూడా అర్థమైంది. కానీ జగన్ సొంతపత్రిక, అవినీతిపత్రిక సాక్షిలో మాత్రం ఇప్పటికీ పనికిమాలిన కథనాలు వండి వారుస్తున్నారు. 'వివేకాహత్యకేసులో హంతకుల్ని నడిపిస్తున్నదెవరు' అని సాక్షిలో అచ్చేసి న కథనానికి జవాబు జగన్మోహన్ రెడ్డే అనడంలో ఎలాంటి సంశయంలేదు. సుప్రీంకోర్టు ఈ నెలాఖరు లోపు వివేకాహత్యకేసు విచారణను ముగించమని ఆదేశిస్తే, జగన్మోహన్ రెడ్డి లాబీయిస్ట్ లను రంగంలోకి దించి, నిందితుల్ని కాపాడుతున్నాడు. వివేకా కుమార్తె సునీత అవి నాశ్ రెడ్డి బెయిల్ పై సుప్రీంకోర్టుని ఆశ్రయిస్తే, దానిపై వాదనలు విన్న సుప్రీంకోర్టు న్యాయ మూర్తి తెలంగాణ హైకోర్టు అవినాశ్ రెడ్డికి ఇచ్చిన మధ్యంతర బెయిల్‌పై స్టే విధించారు. వివేకాహత్య జరిగిన నాడు సాక్షి మీడియాలో వండివార్చిన తప్పుడుకథనాలు, విషపురాతలు.. ఇప్పుడు సాక్షిలో రాసినరాతలు చూశాక, సదరు బ్లూమీడియా నిర్వాహకులకు సిగ్గుశరం, మానం మర్యాద, ఇంగితజ్ఞానం ఉన్నాయా అనిపిస్తోంది. 2019 మార్చి15న సాక్షిటీవీలో మొట్టమొదటిసారి వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపో యాడని చెప్పారు. తరువాత విజయసాయి మాట్లాడుతూ గుండెపోటు అన్నాడు. జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రక్తపువాంతులతో చనిపోయాడని, మరలా చంద్రబాబు చంపాడని ఇష్టానుసారం మాట్లాడాడు. వివేకాహత్యపై సాక్షిపత్రికలో వండివారు స్తున్న తప్పుడు కథనాలకు అంతేలేదు. 2019 మార్చి 23న సాక్షిపత్రికలో నారాసుర రక్తచరిత్ర అని బ్యానర్ ఐటమ్ వేశారు. వివేకానంద రెడ్డిని చంద్రబాబే చంపాడని నీతిమాలిన రాతలు రాసింది. ఈరోజున 'వివేకాహత్యకేసులో హంతకుల్ని నడిపిస్తున్నదెవరు' అంటూ దిగజారుడు రాతలకు తెరలేపింది. సాక్షి మీడియాకు, దానినిర్వాహకులకు ఇంగితజ్ఞానం, మానం మర్యాద, సిగ్గులజ్జ ఉన్నాయా అనే అనుమానం కలుగుతోంది. అనుమానం కాదు, లేవనే చెప్పాలి. హత్యకేసు విచారణలో భాగంగా వివేకా హత్యకు ఎక్కడ, ఎప్పుడు బీజంపడింది, ఎవరు హ త్యకు పథకరచన చేశారు. ఎవరు చంపారు అనేవివరాలపై సీబీఐ స్పష్టంగా తన ఛార్జ్ షీట్లో పే ర్కొంది. వివేకానందరెడ్డి బతికుంటే తనకు రాజకీయ భవిష్యత్ ఉండదని అవినాశ్ రెడ్డి, వివేకా బతికుంటే, తన తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలకు కూడా ఆస్తిలో సమానభాగం ఇవ్వా ల్సి వస్తుందని జగన్మోహన్ రెడ్డి భావించారు. ఆక్రమంలో ఇద్దరూ కలిసే క్రైమ్ థ్రిల్లర్ సినిమాను మించిపోయేలా హత్యకు పథకరచనచేసి అమలుచేశారు. తరువాత ఏమీ తెలియనట్టు ఆస్కార్ నటుల్ని మించిపోయేలా అమాయకంగా నటిస్తున్నారు. ఎన్నోహత్యకేసుల్ని దర్యాప్తుచేసిన సీబీఐ సంస్థే జగన్ తీరుకి నివ్వెరపోతోంది. వైసీపీతరుపున పోటీచేసిన వివేకానందరెడ్డిని ఓడించింది అవినాశ్ రెడ్డి, అతని తండ్రి భాస్కర్ రెడ్డే. వివేకా బతికుంటే తమకు రాజకీయమనుగడ లేదనిభావించే ఆ ఇద్దరూ ఆయన్ని లేపేయాలని నిర్ణయించు కున్నారు. కడపఎంపీ టిక్కెట్ మనకుటుంబంలోని వారికే ఇవ్వాలని, అవినాశ్ రెడ్డికి ఇవ్వవ ద్దని వివేకా పట్టుబట్టడంకూడా అవినాశ్ రెడ్డిలో వివేకాపై ఆగ్రహావేశాలు రేకెత్తాయి. వివేకాహత్యకేసులో సీబీఐ రోజుకో నిజం బయటపెడుతుంటే, జగన్ అతని దిక్కుమాలిన ప్రభుత్వం, అవినీతి మీడియా సిగ్గులేకుండా బుకాయింపులకు పాల్పడుతోంది. హత్యజరిగినప్పుడు వివేకాను చంపినవారిని కఠినంగా శిక్షించాలని, సీబీఐతో దర్యాప్తు జరి పించాలని హైకోర్టులో జగన్ పిటిషన్ వేశాడు. ముఖ్యమంత్రి అయ్యాక ఆ పిటిషన్ వెనక్కు తీసుకున్నాడు? ఎందుకు వెనక్కుతీసుకున్నాడనే ప్రశ్నకు జగన్ ఇప్పటికీ సమాధానం చె ప్పడంలేదు. సాక్షిమీడియాలో వివేకాహత్యపై రోజుకోరకంగా వండివారుస్తున్న నీతిమాలిన కథనాలపై కూడా జగన్ నోరువిప్పడం లేదు. వివేకాహత్యపై రోజుకోకట్టుకథ చెబుతున్న జగన్, అతని సాక్షిమీడియా సీబీఐ బయటపెడుతున్న అంశాలపై ఎందుకు స్పందించడం లేదు? వివేకా చనిపోయినప్పుడు అతనిశవానికి కట్లుకట్టించి, గాయాలకు కుట్లువేయించింది ఎవరు? వివేకా కుమార్తె సునీత, అల్లుడు వచ్చేవరకు ఆగకుండా మృతదేహానికి తూతూ మంత్రంగా పోస్ట్ మార్టమ్ ఎందుకుచేయించారు? చనిపోయినవ్యక్తికి ముస్లిం మహిళతో అక్రమసంబంధం అంటగట్టడం.. అతని వ్యక్తిగతజీవితాన్ని భ్రష్టుపట్టించేలా దుష్ప్రచారం చేయడం చేశారు. సునీల్ యాదవ్ తల్లితో వివేకాకు అక్రమసంబంధం ఉందని చెప్పడం ఏమిటివన్నీ. ఇలా నీతిమాలినప్రచారాలతో ఎన్నాళ్లు ముఖ్యమంత్రి, అతని అవినీతి మీడి యా దోషుల్ని కాపాడటానికి ప్రయత్నాలుచేస్తుంది? సీబీఐ గూగుల్ టేకౌవుట్ ద్వారా తిరుగులేని సాక్ష్యాధారాలు సంపాదించి, నిందితుల్ని విచారిస్తూ, అసలుదోషుల్ని శిక్షించడా నికి ముందుకెళ్తున్నాకూడా ముఖ్యమంత్రి, అతని దిక్కుమాలిన అవినీతి మీడియా ఇప్పటికీ బుకాయిస్తోంది? హత్యజరిగినరోజు రాత్రి జగన్మోహన్ రెడ్డి ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డికి అవినాశ్ ఎందుకు ఫోన్ చేశాడు? జగన్మోహన్ రెడ్డితో ఏంమాట్లాడాడు? అదేవిధంగా భారతి రెడ్డి అటెండర్ నవీన్ కు ఫోన్ చేసి భారతిరెడ్డితో ఏంమాట్లాడాడు? కాల్ లిస్ట్ ద్వారా సీబీఐ ఈ విషయం బయటపెట్టింది నిజమా...కాదా? సీబీఐ రోజుకో నిజాన్ని బయటపెడు తుంటే, వాటికి సమాధానం చెప్పకుండా, ముఖ్యమంత్రి అతనిదిక్కుమాలిన సాక్షిమీడియా, అతని ప్రభుత్వంలోని కొందరు నీతిమాలినవ్యక్తులు ఇప్పటికీ సిగ్గులేకుండా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. సీబీఐకి దొరికింది చిన్నచేపలే... అసలైన కిల్లర్ ఫిష్ ఇంకా చిక్కలేదు. వివేకాహత్యకేసులో నిందితుల్ని కాపాడుతున్నది జగన్మోహన్ రెడ్డేనన్న ప్రజలకు తెలిసిన పచ్చినిజం.. సాక్షి మీడియాకు తెలియదా? వివేకాహత్యకేసులో సీబీఐ విచారిస్తున్నది, ఇప్పటివరకు అదుపులోకి తీసుకుంది చిన్నచేప ల్నే, అసలైన కిల్లర్ ఫిష్‌లు ఇంకా సీబీఐవలకు చిక్కలేదు. వివేకాహత్యజరిగిన రాత్రి అవినాశ్ రెడ్డి జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డికి ఫోన్ చేసి ఎవరితో ఏం మాట్లాడాడో తెలియాలి. అలానే భారతి రెడ్డి అటెండర్ కు ఫోన్ చేసి ఆమెతో ఏంమాట్లాడాడో తేల్చాలి. అధికారంలో ఉండి వివేకాహత్యకేసును ఎందుకు పరిష్కరించలేకపోయారో సాక్షి పత్రిక ఏనాడైనా జగన్ ను ప్రశ్నించిందా? ప్రజలపొట్టలుకొట్టి సంపాదించిన అవినీతిసొమ్ము ఉందికదా అని సుప్రీంకోర్టు లో, తెలంగాణ హైకోర్టులో వివేకాహత్యకేసు విచారణను అడ్డుకోవడానికి ఇప్పటికి 7 కేసులు వేశారు. అవి ఎవరువేశారో సాక్షిమీడియా ఎందుకు బయట పెట్టదు? కోట్లాది రూపాయలు ఫీజులుగాఇస్తూ, నిందితుల తరపున ప్రముఖ లాయర్లని బరిలో దించుతున్నది ఎవరో ఎందుకు సాక్షిలో రాయరు? సొంతపేపర్లో తప్పుడుకథనాలు వండివారుస్తూ, హత్యకేసు విచారణను అడ్డుకుంటూ, నిందితుల్ని కాపాడటానికి సీబీఐవిచారణను అడ్డుకుంటున్నది జగన్మోహన్ రెడ్డే అనేవాస్తవం సాక్షిమీడియాకు తెలియదా? ప్రజలకు తెలిసిన పచ్చినిజం పత్రికాయాజమాన్యానికి తెలియదంటే నమ్మాలా? అన్నీతెలిసినా జగన్ ఎప్పుడూ నోరు విప్పడు? సర్వంతెలిసిన సకలశాఖలమంత్రి సజ్జల ఏమీతెలియనట్టే నటిస్తుంటాడు. వివేకా హత్యకేసు నిందితుల్ని నడిపిస్తున్నదెవరో అందరికి తెలుసని ఆయన అన్నారు.



ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ముఖ్యమంత్రి జగన్ నుంచి కార్పొరేటర్ స్థాయి వరకు అందరికి పబ్లిసిటీ పిచ్చి పట్టింది. "మా నమ్మకం నువ్వే" అని స్టికర్లు అంటిస్తుంటే ప్రజలు " మా దరిద్రం నువ్వే " అని అంటున్నారు.
– బోండా ఉమామహేశ్వరరావు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు

# కష్టం మాది... రంగులు మీవా?

## సగంచెరువు బ్రిడ్జిపై నిమ్మల రామానాయుడు ఫైర్





అందరి చిరకాల కోరిక సగంచెరువు బ్రిడ్జి అని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. బ్రిడ్జి ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణానికి ఎన్నో కష్టాలు పడ్డామన్నారు. సగంచెర్వుకు దగ్గరలోనే అయ్యప్ప స్వామి గుడి వద్ద నిర్మాణం చేసిన బ్రిడ్జి 20 సంవత్సరాలు పట్టిందని ,పిలికి మట్టి /లూజ్ సాయిల్ అని, హైవేను ఎత్తు చేయడం సాధ్యం కాదన్నారన్నారు, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడ నిర్మాణం సాధ్యం కాదని ఆర్ - బి ఉన్నతాధికారులు అడ్డంగా సగంచెరువు బ్రిడ్జను వ్యతిరేకించారన్నారు.ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మా సొంత గ్రామమని రిక్వెస్ట్ చేసి, మా గ్రామానికి పూలపల్లి నుండి అగర్తిపాలెం వరకు 10 కోట్లు రహదారికి. సగం చెర్వు బ్రిడ్జి నిర్మాణానికి 10 కోట్లు కలిపి మొత్తం 20 కోట్ల నిధులు మంజూరు చేయించుకొన్న 2సార్లు ఫైనాన్సు డిపార్ట్మెంట్ త్రిప్పి పంపిందన్నారు. ఈ డిజైన్‌లో నిర్మాణం కుదరదని, క్రిందికి నీటి ప్రవాహానికి అడ్డంకులు కలుగుతాయని ఎన్ని అభ్యంతరాలు వచ్చినా, హైవే వారు ఇబ్బంది పెట్టినా, అన్ని ఇబ్బందులను అధిగమించి. కాంట్రాక్టు పనులకు కూడా ముందుకు ఎవరు రాకపోతే, కాంట్రాక్టర్‌ను రిక్వెస్ట్ చేశామన్నారు. ఆ రోజు నిధులు ఇచ్చి సహకరించిన ఫైనాన్స్ మినిస్టర్ యనమల రామకృష్ణుడుతో శంకుస్థాపన చేసి, దగ్గరుండి పనులను పర్యవేక్షించి బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే వైఎస్ఆర్సిపి పార్టీ రంగులు, జండాలు కట్టుకొని మాకు సంబంధం లేకుండా ప్రారంభించుకోవడం ఎంత సబబు అని ఆయన డిమాండ్ చేశారు. అందుకే అడుగుతున్నాం ఈ 4 సంవత్సరాలలో నర్సాపూర్ కెనాల్ మీద చాలా గ్రామాల్లో బ్రిడ్జిల కోసం డిమాండ్ ఉంది. కనీసం అత్యవసరమైన లారీ స్టాండ్ దగ్గరైనా మీరు ఒక బ్రిడ్జి అయినా శాంక్షన్ చెయ్య గలిగారా ? మీరు బ్రిడ్జి తెచ్చుకుని నిర్మాణం చేసి అప్పుడు మీ రంగులు, మీ జెండాలు, మీ డప్పులతో ప్రారంభించుకుంటే అభ్యంతరం ఉండదన్నారు. రోడ్డు గుంతలు పూడ్చలేని వారు బ్రిడ్జీల నిర్మాణం చేస్తారంటే నమ్మేవాళ్ళు కూడా లేరన్నారు. కానీ మా గ్రామం, మా కష్టార్జితంపై కూడా మీరు దాడి చేస్తానంటే సహించమని హెచ్చరించారు.



జక్కంపూడి కాలనీలో రంజాన్ తోఫా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు. రంజాన్ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

## మైనింగ్ మాఫియాకు పాల్పడుతున్న అధికార పార్టీ : ధూళిపాళ్ల



చేబ్రోలు మండలంలో అధికార పార్టీకి చెందిన నాయకులు పెద్ద ఎత్తున మైనింగ్ మాఫియాకు పాల్పడుతున్నారని టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ దళిత భూములలో అక్రమ తవ్వకాలు జరిపినప్పుడు అధికారులకు ఫిర్యాదు చేశామని. పోలీసులు. అధికారులు అక్రమ మైనింగ్‌కు సహకరిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే కిలారి రోశయ్య, పోలీసులు కుమ్మక్కై అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నారన్నారు. ఎన్నిసార్లు సంబంధిత అధికారులను కలిసిన ప్రయోజనం లేదని. గ్రామ అవసరాల పేరుతో గ్రావెల్ అక్రమంగా అమ్ముకుంటున్నారని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. జగనన్న కాలనీ కోసం తీసుకున్న భూమిలో సైతం అధికార పార్టీ నాయకులు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అక్రమ మైనింగ్‌పై త్వరలో టీడీపీ ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. అధికార పార్టీ నాయకులు అక్రమాలను ప్రజల ముందు ఉంచుతామని, అధికార పార్టీకి కొమ్ముకాసే అధికారులపై పోరాటం చేస్తామని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ స్పష్టం చేశారు.

## నిమ్మలపాలెంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

కొత్తవలస మండలం నిమ్మలపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రాన్ని కార్యక్రమానికి మాజీ శాసనసభ్యురాలు %డ% శృంగవరపుకోట నియోజకవర్గం ఇన్చార్జి కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ, అప్పల రాంప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం కొత్తవలస మండలం, నిమ్మలపాలెం గ్రామంలో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను పట్టణంలోని ప్రజలకు వివరిస్తూ, 2024 సంవత్సరంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని, ఈ ఎన్నికలలో టీడీపీ గెలిపించేలా కృషి చేసి చంద్రబాబు నాయుడు కి 2024 లో రాష్ట్ర ముఖ్య మంత్రి ని చేసి బర్త్ డే గిఫ్ట్ గా ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## జగన్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యింది: గంటా, బండారు



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ మూర్తి . మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ మండుటెండలో సైతం లోకేష్ పాదయాత్ర విజయవంతంగా నిర్వహిస్తున్నారని, ఇప్పటికే 1/4 పూర్తయిందన్నారు. పాదయాత్రలో లోకేష్ పరిపూర్ణమైన నాయకుడిగా రూపు దిద్దుకుంటున్నారని కొనియాడారు. జగన్ ప్రభుత్వాన్ని కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని.. 356 రోజులు మాత్రమే ఈ ప్రభుత్వానికి సమయం ఉందని గంటా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఇక రోజులు లెక్క పెట్టుకోవడమే తరువాయి అని అన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఢిల్లీ వెళ్లి.. లోపాయి కారీగా స్వప్రయోజనాల కోసం మాట్లాడుకుంటున్నారని విమర్శించారు. విశాఖలో పేర్లు మార్పిడి పరంపర. కొనసాగుతోందన్నారు. సీత కొండ వ్యూ పాయింట్‌కు, వైఎస్సార్ వ్యూ పాయింట్‌గా మార్చడం సరైనది కాదన్నారు. ఆ ప్రాంత మనోభావాలు దెబ్బ తీసే విధంగా ఉందని, అవసరమైతే జాతి నాయకుల పేర్లు పెట్టాలని కోరుతున్నామన్నామని గంటా శ్రీనివాసరావు అన్నారు. బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ అందరి ఆశీస్సులు లోకేష్‌కు ఉండాలని కోరుతున్నానన్నారు. చేసిన అభివృద్ధిపై సెల్ఫీ చాలెంజ్ పెడుతున్నారని. బాబాయి వివేకా హత్య ఉదంతం. బయటపడుతుందని సీఎం జగన్ లండన్ టూర్ రద్దు చేసుకున్నారని అన్నారు. విశాఖపట్నం, రాజమండ్రి జైళ్లలో ఏం అవసరమైతే అవి ఇప్పుడే మరమ్మతులు చేయించుకుంటే మంచిదని బండారు సత్యనారాయణ మూర్తి సూచించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

> సూడాన్‌లో సైన్యానికి, పారామిలిటరీ దళమైన ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్‌కు మధ్య జరుగుతున్న పోరాటంలో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో పరిస్థితులు తెలుసుకోనేందకు అత్యవసర సమీక్ష ప్రధాని నిర్వహించారు.
>
> \- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి



# ముష్కరుల కోసం ముమ్మర గాలింపు

- డ్రోన్లు, స్నిఫర్ డాగ్స్‌తో శోధన
- నియంత్రణ రేఖ వెంబడి గట్టి నిఘా



ఆర్మీ వాహనంపై దాడి తర్వాత ఉగ్రవాదుల జాడ కోసం భారీ శోధన ఆపరేషన్ జరుగుతోంది. నియంత్రణ రేఖ వెంబడి గట్టి నిఘా నేపథ్యంలో జంట సరిహద్దు జిల్లాలైన రాజౌరీ, పూంచ్‌ల్లో హై అలర్ట్ విధించినట్లు అధికారులు తెలిపారు. గురువారం ఆర్మీ వాహనంపై దాడులకు పాల్పడిన జైషే టెర్రరిస్టుల కోసం ఆ రెండు జిల్లాల్లోను సైనికవర్గాలు జల్లెడ పడుతున్నాయి. పూంచ్ జిల్లాలోని మెంధార్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత మంటల్లో ఆర్మీ వాహనం. సమ్మెలో ఐదుగురు సైనికులు మరణించారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఘటన జరిగిన వెంటనే భద్రతా బలగాలు బటా-డోరియా ప్రాంతంలోని దట్టమైన అడవుల్లో భారీ శోధన ఆపరేషన్ ప్రారంభించాయని అధికారులు శుక్రవారం తెలిపారు. ఆ ప్రాంతంలో దాక్కున్న ఉగ్రవాదులను పసిగట్టేందుకు డ్రోన్లు, స్నిఫర్ డాగ్‌లను ఉపయోగిస్తున్నామని, ఆ ప్రాంతమంతా చుట్టుముట్టామని వారు తెలిపారు. నియంత్రణ రేఖ వెంబడి గట్టి నిఘా నేపథ్యంలో జంట సరిహద్దు జిల్లాలైన రాజౌరీ, పూంచ్‌ల్లో హై అలర్ట్ విధించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో భీంబర్ గలి-పూంచ్ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయిందని, ప్రజలు మెంధార్ మీదుగా పూంచ్‌కు వెళ్లాలని సూచించామని వారు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, తనిఖీ కోసం త్వరలోనే ఆ ప్రాంతానికి ఎన్ఐఏ బృందం రానుందని తెలిసింది. ఈ ఘాతుకంలో మరణించిన వారు తీవ్రవాద వ్యతిరేక కార్యకలాపాల కోసం మోహరించిన రాష్ట్రీయ రైఫిల్స్ విభాగానికి చెందిన సైనికులు. సైనికులు ప్రయాణిస్తున్న వాహనంపై గుర్తు తెలియని ఉగ్రవాదుల నుంచి కాల్పులు జరిగాయని, గ్రెనేడ్లను ఉపయోగించే అవకాశం ఉన్నందున మంటలు చెలరేగాయని ఆర్మీ తెలిపింది. మృతి చెందిన సైనికులను గుర్తించారు. హవ్ మన్‌దీప్ సింగ్, ఎల్/ఎన్‌కే దేబాశిష్ బస్వాల్, ఎల్/ఎన్‌కే కుల్వంత్ సింగ్, సెప్ హరిక్రిషన్ సింగ్, సెప్ సేవక్ సింగ్‌ల అత్యున్నత త్యాగానికి ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ మనోజ్ పాండేలకు ఘననివాళు లర్పిస్తూ అడిషనల్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ (ఏడీజీపీఐ) ఒక ట్వీట్‌లో పేర్కొన్నారు. జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మాట్లాడుతూ వీర జవాన్లు ప్రాణాలు కోల్పోయినందుకు విచారం వ్యక్తంచేశారు. దాడిని రాజకీయ పార్టీలు ఖండించాయి. గురువారం సాయంత్రం జమ్మూ నగరంలోని తావి వంతెనపై విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి), భజరంగ్‌దళ్‌లు నిరసన ప్రదర్శన నిర్వహించి పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశాయి.

## దర్యాప్తును ప్రభావితం చేస్తున్న సిసోడియా మనుషులు

ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌ను సీబీఐ వ్యతిరేకించింది. ప్రభుత్వ ఉన్నత పదవుల్లో ఉన్న ఆయన పార్టీ సహచరులు దర్యాప్తును ప్రభావితం చేసేందుకు తప్పుడు వాదనలు చేస్తున్నారని పేర్కొంది. ఆయన పార్టీ సహచరులు దర్యాప్తును ప్రభావితం చేయడానికి, దరఖాస్తుదారుని రాజకీయ ప్రతీకార బాధితునిగా క్లెయిమ్ చేయడానికి తప్పుడు వాదనలు చేస్తూనే ఉన్నారని సిబిఐ తెలిపింది.

## లక్ష కోట్ల జీఎస్‌టీ ఎగవేత

2022-23 ఆర్థిక సంవత్సరంలో 101,000 కోట్ల విలువైన జీఎస్‌టీ ఎగవేతను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్‌టీ ఇంటెలిజెన్స్ (డీజీజీఐ) గుర్తించింది. మునుపటి సంవత్సరంతో పోలిస్తే దాదాపు రెట్టింపు. 21,000 కోట్లకు పైగా పన్నును డీజీజీఐ రికవరీ చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 14,000 జీఎస్‌టీ ఎగవేత కేసులు గుర్తించింది. ఇదిలా ఉండగా, నిబంధనలు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

## ట్విటర్ బ్లూ టిక్కుల మాయం జాబితాలో అమితాబ్, రాహుల్ ప్రభృతులు

ఎలాన్ మస్క్ మైక్రోబ్లాగింగ్ సైట్ తొలగించడం ప్రారంభించిన తర్వాత బాలీవుడ్ మెగా స్టార్లు అమితాబ్ బచ్చన్, షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ నుంచి కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, పలువురు ముఖ్యమంత్రుల వరకు భారతీయ సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు తమ ట్విట్టర్ ఖాతాల్లో వెరిఫైడ్ బ్లూ టిక్‌లను కోల్పోయారు. నెలకు రూ. 650 సబ్‌స్క్రిప్షన్ ఫీజు చెల్లించని ఖాతాల నుంచి ఈ గుర్తులు తొలగింపును ట్విటర్ చేపట్టింది. గురువారం వేలాది మంది ప్రముఖులు, రాజకీయ నాయకులు, జర్నలిస్టుల ప్రొఫైల్ నుంచి ఖాతా వెనుక ఉన్న వినియోగదారు గుర్తింపును ధ్రువీకరించింది. బ్లూ టిక్‌ని స్టేటస్ సింబల్‌గా పరిగణిస్తారు. అయితే అక్టోబర్‌లో 44 బిలియన్ డాలర్లకు ట్విట్టర్‌ని కొనుగోలు చేసిన మస్క్ కింద, సోషల్ మీడియా సర్వీస్ ఇప్పుడు వ్యక్తులను నిర్వహించడానికి వెబ్‌లో రూ. 650, మొబైల్ పరికరాలపై నెలవారీ రుసుము రూ. 900 వసూలు చేస్తోంది.

## 30 రోజుల్లో ఉగ్రవాది అప్పగింత

2008 ముంబై ఉగ్రదాడిలో తన ప్రమేయంపై స్టేటస్ కాన్ఫరెన్స్ కోసం జైలు శిక్ష అనుభవిస్తున్న వ్యాపారవేత్త తహవ్వూర్ రాణా చేసిన పిటిషన్‌ను యుఎస్ కోర్టు కొట్టివేసింది. పాకిస్థానీ సంతతికి చెందిన కెనడియన్ అయిన రాణా కేసు వివరాలు, అభ్యర్థన బేరం గురించి చర్చించడానికి ప్రాసిక్యూషన్, డిఫెన్స్ మధ్య సమావేశం కావాలని కోరా డు. అయితే, రాణాను భారత్‌కు అప్ప గించడంపై 30 రోజుల్లోగా తీర్పు వెలువరించవచ్చని కోర్టు అంచనా వేస్తోంది.

## జాతీయ ప్రయోజనాలకే ప్రాముఖ్యం : బ్యూరోక్రాట్లకు మోదీ పిలుపు

దేశం తమపై విశ్వాసం ఉంచిందని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని బ్యూరోక్రాట్‌లు తమ ప్రతి నిర్ణయానికి జాతీయ ప్రయోజనాలే ఆధారం కావాలని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం కోరారు. ఇక్కడ సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా బ్యూరోక్రాట్లనుద్దేశించి మోదీ మాట్లాడుతూ, పాలక రాజకీయ పార్టీ పన్ను చెల్లింపు దారుల సొమ్మును తన ప్రయోజనాల కోసం ఉపయోగిస్తుందా లేదా దేశం కోసం వినియోగిస్తుందా అని విశ్లేషిం చడం సివిల్ సర్వెంట్ల కర్తవ్యమని అన్నారు. దేశ నిర్మాణానికి సివిల్ సర్వెంట్ల సహకారాన్ని కూడా ప్రధాని ప్రశంసించారు. వారి చురుకైన భాగస్వామ్యం లేకుండా భారత దేశం వేగంగా అభివృద్ధి చెందడంసాధ్యంకాదని అన్నారు.

## అమెరికాలో ఆంధ్రా యువకుడి హత్య

24 ఏళ్ల ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ విద్యార్థి అమెరికాలోని ఒక ఫ్యూయల్ స్టేషన్‌లో జరిగిన తుపాకీ కాల్పులల్లో మరణించాడు. మృతుడిని సాయిష్ వీరగా గుర్తించారు. ఈ సంఘటన రాష్ట్రంలోని కొలంబస్ డివిజన్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అమెరికాలో మాస్టర్స్ డిగ్రీ చదువుతున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 24 ఏళ్ల వ్యక్తి, బాధితుడు పనిచేస్తున్న ఫ్యూయల్ స్టేషన్‌లో కాల్పులు జరపడంతో తుపాకీ గాయాలతో మరణించాడు. ఈ సంఘటన గురువారం రాష్ట్రంలోని కొలంబస్ డివిజన్‌లో జరిగిందని వారు తెలిపారు. కొలంబస్ అగ్నిమాపక సిబ్బంది వచ్చి బాధితుడిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రాణాలు రక్షించే చర్యలు తీసుకున్నప్పటికీ బాధితుడు తెల్లవారు జామున 1.27 గంటలకు మృతి చెందినట్లు వారు తెలిపారు. ఈ ఘటనపై విచారణ కొనసాగుతోందని, బంధువులకు సమాచారం అందించా మని పోలీసులు తెలిపారు. అతడు కేవలం 10 రోజులలో హెచ్1జీ వీసా కింద ఎంపికయ్యాడు.

## ఢిల్లీ సాకేత్ కోర్టులో కాల్పుల కలకలం

దేశ రాజధాని నగరమైన ఢిల్లీలోని సాకేత్ కోర్టులో శుక్రవారం కాల్పుల ఘటన కలకలం రేపింది. కాల్పుల్లో ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి గాయపడిన మహిళను ఆసుపత్రికి తరలించారు. కోర్టులో లాయరు దుస్తులతో మారువేషంలో వచ్చిన షూటర్ కాల్పులు జరిపాడని తెలుస్తోంది. కోర్టు ఆవరణలో నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు. మహిళ పరిస్థితి విషమంగా ఉంది.

## కోయంబత్తూర్ పేలుళ్ల వెనుక భారీ కుట్ర : ఎన్ఐఏ

కోయంబత్తూరు కారు బాంబు పేలుళ్ల కేసుకు సంబంధించి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఛార్జిషీట్ దాఖలు చేసింది. కోయంబత్తూర్‌లోని ఓ పురాతన దేవాలయం సమీపంలో గతేడాది అక్టోబర్‌లో పేలుడు సంభవించింది. జమేషా ముబిన్ అనే వ్యక్తి నడుపుతున్న ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్‌తో కూడిన వాహనం ఆలయం ముందు పేల్చివేశారు. ఈ పేలుడులో ముబీన్ చనిపోయాడు.

## గోద్రా రైలు దహనం కేసు 8 మంది దోషులకు సుప్రీం బెయిల్

2002 నాటి గోద్రా రైలు దహనం కేసులో గుజరాత్‌ను మత కలహాల్లో ముంచెత్తిన కేసులో జీవిత ఖైదు పడిన ఎనిమిది మందికి సుప్రీంకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్, జస్టిస్ పి.ఎస్. నరసింహలతో కూడిన ధర్మాసనం వారికి ఉపశమనాన్ని మంజూరు చేస్తున్నప్పుడు వారి అప్పీళ్లు దీర్ఘకాలం పెండింగ్‌లో ఉండడాన్ని గమనించింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యుల సంఖ్యను పది నుంచి తొమ్మిది మందికి డ్యూయిష్ బ్యాంక్ నిర్ణయించింది. అంతేగాక ఖర్చులు ఆదా చేయడానికి మౌలిక సదుపాయాలు, దాని ప్రైవేట్ బ్యాంకింగ్ వ్యాపారంలో కొన్ని ఉద్యోగాలను తగ్గించాలని యోచిస్తోంది.




# సంధిగ్ధంలో బిలావల్ పర్యటన

## పూంచ్ ఘటన నేపథ్యం పాక్ గడ్డపై అనేక టెర్రరిస్టు గ్రూపులు

ఇస్లామాబాద్/లాహోర్ - జమ్మూ కశ్మీర్‌లో గురువారం జరిగిన ఉగ్రదాడి పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో భారత పర్యటనపై నీలినీడలు కమ్ముకునేలా చేసింది. వచ్చే నెలలో జరిగే షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ) విదేశాంగ మంత్రుల సమావేశానికి పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ భారత్‌కు రావలసి ఉన్నది. కానీ జమ్మూ కశ్మీర్‌లోని పూంచ్‌లో జరిగిన ఘోరమైన ఉగ్రదాడిలో ఐదుగురు ఆర్మీ జవాన్లు మృతి చెందడం మంత్రి పర్యటన సంధిగ్ధతకు కారణంగా ఉంది. మేలో షాంఘై సహకార సంస్థ (%ఉజు%) శిఖరాగ్ర సమావేశానికి భారతదేశానికి విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ నాయకత్వం వహిస్తారని పాకిస్థాన్ ప్రకటించిన కొన్ని గంటల తర్వాత జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో ఐదుగురు భారతీయ సైనికులు మరణించారు. ఈ దారుణమైన దాడి ఇప్పుడు బిలావల్ పర్యటన ప్రశ్నార్థకంగా మారింది. 2011లో హీనా రబ్బానీ ఖర్ తర్వాత పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిల్వాల్ పర్యటన ఇదే తొలిసారి. 2014లో నవాజ్ షరీఫ్ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారోత్సవం కోసం భారత్‌కు వెళ్లిన తర్వాత పాక్ అధికారి ఒకరు అత్యున్నత స్థాయి పర్యటన చేయడం కూడా ఇదే తొలిసారి. ఇప్పటికే



రెండు దేశాల మధ్య సంబంధాలను అగాథంలోకి నెట్టిన నేపథ్యంలో గురువారం నాటి పూంచ్ దాడి ఉద్రిక్తతలను మరింత పెరిగేందుకు దోహదం చేయవచ్చునని దౌత్యవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

జైష్ మద్దతుగల ఉగ్రవాద సంస్థ, పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫ్రంట్ (పీఏఎఫ్ఎఫ్) పూంచ్ దాడికి బాధ్యత వహిస్తున్నట్లు వర్గాలు తెలిపాయి. ఈ ఘటనలో నలుగురు ఉగ్రవాదులు పాల్గొన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. జైషే మహ్మద్ పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తోంటీ ఉగ్రవాద సంస్థ. ఘటనా స్థలం నుంచి వచ్చిన దృశ్యాలు వాహనం మంటల్లో కాలిపోయినట్లు చూపించాయి. కాగా, మే 5న గోవాలో భారత్ నిర్వహించనున్న ఎస్‌సిఓ విదేశాంగ మంత్రుల సమావేశంలో పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ పాల్గొంటారని ఇస్లామాబాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. అయితే బిలావల్ పర్యటనపై పాకిస్థాన్ ప్రకటనను ప్లేడౌన్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించింది. బహుపాక్షిక కార్యక్రమంలో ఒక దేశం మాత్రమే పాల్గొనడంపై దృష్టి పెట్టడం సరికాదని పేర్కొంది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) ప్రతినిధి అరిందమ్ బాగ్చి మాట్లాడుతూ ఎస్‌సీఓ సభ్య దేశాలన్నింటికీ ఇదే విధమైన ఆహ్వానాలు పంపామని, ఏదైనా ఒక నిర్దిష్ట దేశం భాగస్వామ్యాన్ని చూడటం నిజంగా సరైనది కాదన్నారు. అనేక తీవ్రవాద గ్రూపులు పాకిస్తాన్ నేల నుంచి పనిచేస్తాయి. పౌరులు, భద్రతాసిబ్బందిని గురువారం నాటి పూంచ్ దాడి లక్ష్యంగా చేసుకున్నాయి. ముఖ్యంగా లోయలో. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని భారతదేశం పదే పదే ఆరోపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వేతర వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చింది.

పూంచ్ దాడికి కొద్ది రోజుల ముందు మీడియా నివేదికలు ఇంటెలిజెన్స్ మూలాలను ఉటంకిస్తూ, జమ్మూ కశ్మీర్‌లోని నిర్దిష్ట లక్ష్యాలపై గ్రెనేడ్ దాడులు, ఈద్ తర్వాత హత్యలు, జి-20 సమావేశం సమయంలో శ్రీనగర్‌లో దాడులకు పాకిస్థాన్ ప్లాన్ చేస్తోందని పేర్కొంది. భద్రతా బలగాలు, రాజకీయ కార్యకర్తలు, కేంద్ర పాలిత ప్రాంతంలో ఉన్న జమ్మూ కశ్మీర్ వెలుపలి వ్యక్తులు ప్రధాన లక్ష్యంగా ఉండే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది.

## 15 శాతం ఉద్యోగుల కోత

### బజ్‌ఫీడ్ వార్తావిభాగం మూత




న్యూయార్క్ - ఆన్‌లైన్ మీడియా అవుట్‌లెట్ బజ్‌ఫీడ్ సంస్థ ఉద్యోగుల్లో కోత విధిస్తున్నట్లు ప్రకటించింది. ఖర్చులు తగ్గించుకునేందుకు, మూలధనాన్ని ఆదా చేసే ప్రయత్నాల్లో భాగంగా 15 శాతం ఉద్యోగులకు ఉద్వాసన చెబుతున్నట్లు కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ జోనా పెరెట్టి గురువారం సిబ్బందికి పంపిన ఇమెయిల్‌లో తెలిపారు. అలాగే కంపెనీ వార్తా విభాగాన్ని కూడా మూసివేస్తున్నామని ప్రకటించారు. తొలగింపులు కంపెనీ కంటెంట్, అడ్మినిస్ట్రేషన్, బిజినెస్, టెక్నాలజీ టీమ్‌ల్లో దాదాపు 180 మంది ఉద్యోగులపై ప్రభావం ఉంటుంది. ఐదు నెలల్లో ఇది రెండవ రౌండ్ తొలగింపులు. డిసెంబర్‌లో కంపెనీ తన ఉద్యోగులను 12 శాతం తగ్గించే ప్రణాళిక ప్రకటించింది. కంపెనీ తన 2023 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం చివరి నాటికి తన ఉద్యోగుల తగ్గింపును పూర్తి చేయాలని భావిస్తోంది. 2006లో స్థాపించిన న్యూయార్క్ ప్రధాన కార్యాలయం కలిగిన బజ్‌ఫీడ్ డిజిటల్ మీడియాపై దృష్టి సారించే మీడియా, వార్తలు, వినోద సంస్థ.



కువైట్‌లో ఎన్‌ఆర్‌ఐ టీడీపీ ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి



ఉజ్బెకిస్తాన్ లో చంద్రబాబు నాయుడు పుట్టినరోజును కోలాహలంగా జరుపుకున్న మెడిసిన్ విద్యార్థులు

## సుడాన్‌లో 72 గంటల 'ఈద్' సంధి



ఖార్టూమ్ - ముస్లింల సెలవుదినమైన ఈద్ అల్-ఫితర్‌తో సమానంగా శుక్రవారం ఉదయం 6 (0400జీఎంటీ) నుంచి మానవతా ప్రాతిపదికన 72 గంటల సంధికి అంగీకరించినట్లు సూడాన్ పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (ఆర్ఎస్ఎఫ్) తెలిపింది. రాజధాని ఖార్టూమ్ శుక్రవారం తెల్లవారుజామున బాంబు దాడులు, షెల్లింగ్‌లతో దద్దరిల్లింది. సైన్యం నుంచి తక్షణ వ్యాఖ్య లేదు. దాని చీఫ్ జనరల్ అబ్దేల్ ఫత్తా అల్-బుర్హాన్, సైన్యం ఫేస్‌బుక్ పేజీలో పోస్ట్ చేసిన ముందుగా రికార్డ్ చేసిన ప్రసంగంలో కాల్పుల విరమణ గురించి ప్రస్తావించలేదు. ఆర్ఎస్ఎఫ్ తిరుగుబాటు ప్రయత్నంగా అభివర్ణించిన దానిని తిప్పికొట్టడానికి ఆత్మ రక్షణలో పనిచేయవలసి ఉందని, యుద్ధ విరమణ కాలంలో "పూర్తి కాల్పుల విరమణ"కు కట్టుబడి ఉన్నామని పేర్కొంది. అధికార మిలిటరీ జుంటాకు చెందిన ఇద్దరు మిత్రపక్షాల నాయకులు, ఆర్మీ చీఫ్ బుర్హాన్, ఆర్ఎస్ఎఫ్ నాయకుడు జనరల్ మొహమ్మద్ హమ్దాన్ దగాలో మధ్య జరిగిన ఆధిపత్య పోరులో కనీసం 350 మంది మరణించారు. ఈ వివాదం సుడాన్‌లో ప్రజాస్వామ్యం వైపు పురోగమించాలనే ఆశలను దెబ్బతీసింది. దాని పొరుగువారిని ఆకర్షించే ప్రమాదం ఉంది. రష్యా, యునైటెడ్ స్టేట్స్ మధ్య ప్రాంతీయ పోటీకి దారితీయవచ్చు.

# వ్యవసాయం

చైతన్యరథం
https://www.telugudesam.org/



దానిమ్మ ఉష్ణ మండలం , శీతాకాలం చల్లగా, ఎండాకాలం వేడిగా ఉండే మెట్ట ప్రదేశాలలో బాగా పండుతుంది. ఇది అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుంటుంది.

## ఎల్లో కలర్ వాటర్ మిలన్!



తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పలువురు రైతులు ఎల్లో కలర్ వాటర్ మిలన్ పండిస్తూ లాభాలు ఆర్జిస్తున్నారు. ఎకరాకు సుమారు 15 టన్నుల దిగుబడి వస్తున్నట్లు తెలిపారు. పైన పసుపు రంగులో కనిపించే ఈ కాయ లోపల ఎరుపు రంగులో రుచిగా కూడా ఉంటుందని రైతులు వెల్లడించారు. ఎక్కువగా రిలయన్స్, ఫ్యూర్ నేచర్, మోర్ వంటి కార్పొరేట్ షాపింగ్ మాల్స్ నిర్వాహకులు వీటిని రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు.

## పసుపు రంగు మిర్చి



మిర్చి ఆకుపచ్చ రంగులో, ఎండుమిర్చి ఎరుపు రంగులో ఉండడం చూశాం. కానీ, పసుపు రంగులో మిర్చిని తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా తిప్పారెడ్డిగూడేనికి చెందిన రైతు ఉపేందర్ సాగు చేశారు. ఔషధ గుణాలున్న ఈ మిర్చి కొనుగోలుకు వ్యాపారులు పోటీ పడుతున్నారు. ప్రస్తుతం క్వింటా రూ.70 వేలు పలుకుతుండగా, గత అక్టోబర్, నవంబర్‌లో క్వింటా రూ.1.25 లక్షలు పలికినట్లు చెప్పారు. ఈ క్రమంలో ఈ మిర్చి సాగుకు ఇతర ప్రాంతాల రైతులు సాగు చేస్తున్నారు.

## వేసవిలో పండ్ల తోటల్లో జాగ్రత్తలివే.!

వేసవిలో భూగర్భ జలాలు అడుగంటి పండ్ల తోటలు పూర్తిగా ఎండిపోతాయి. ఈ క్రమంలో చెట్లపాదుల్లో సేంద్రియ ఎరువు, వర్మీ కంపోస్ట్, ఆముదం, వేప, కానుగపిండి వంటివి వేయాలని నిపుణులు పేర్కొంటున్నారు. వ్యవసాయ వ్యర్థాలైన ఎండిన ఆకులు, వేరుశనగ కాయల పొట్టు వంటివి 4 అంగుళాల ఎత్తు వరకు వేసి మల్చింగ్ చేయాలి. దీని ద్వారా పాదుల నుంచి తేమ తొందరగా ఆరిపోదని అంటున్నారు. బిందు సేద్యం ద్వారా నీటి వృథా అరికట్టొచ్చంటున్నారు.



# పందిరి బీరతో అధిక లాభాలు



కూరగాయల సాగు.. రైతులకు ప్రతిరోజూ ఆదాయం తెచ్చిపెడుతుంది. వ్యాపారులు, ఉద్యోగుల కన్నా ఎక్కువ సంపాదించే అవకాశం కల్పిస్తున్నది. అలాంటి కూరగాయల పంటలలో.. 'బీరకాయ'ముఖ్యమైంది. తక్కువ సమయంలోనే పంట చేతికి వస్తున్నది. అంతేకాకుండా, ఈ కూరగాయకు మార్కెట్‌లో 365 రోజులూ మంచి డిమాండ్ ఉంటుంది. కాబట్టి, పందిరి విధానంలో సాగు చేస్తూ, సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే.. భారీ లాభాలు అందుకొనే అవకాశం ఉన్నది. బీరకాయల్లో జగిత్యాల లాంగ్, పూసా నస్దర్, జైపూర్ లాంగ్, నేతిబీర ముఖ్యమైన రకాలు. కరీంనగర్ జిల్లాకు చెందిన రకం జగిత్యాల లాంగ్. ఈ రకానికి చెందిన కాయలు 50 నుంచి 60 సెంటీమీటర్ల పొడవుతో సన్నగా ఉంటాయి. ఎక్కువ దిగుబడిని ఇస్తుంది. అయితే అధిక ఉష్ణోగ్రతను ఈ రకం తట్టుకోలేదు. కాబట్టి, వేసవిలో సాగు చేయకపోవడమే మంచిది.

## పశువులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం



వేసవిలో పశువుల విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని పాడి నిపుణులు సూచిస్తున్నారు. పశువులు తాగే నీరు పరిశుభ్రంగా ఉంచాలి. పశువులకు వడదెబ్బ తగలకుండా పాక చుట్టూ పాతగోనెలు కట్టి వాటిని అప్పుడప్పుడూ తడుపుతూ ఉండాలి. పశువులను ఉదయం, సాయంత్రం మాత్రమే మేత మేసేందుకు బయటకు వదలాలి. వీలైనంత పచ్చని మేత ఇవ్వాలి. ఏవైనా వడదెబ్బకు గురైతే పశు వైద్యున్ని సంప్రదించాలంటున్నారు.

## మునగ ఆకుతో అధిక లాభాలు

మునగ కాయతోనే కాకుండా, మునగ ఆకుతోనూ రైతులు అధిక లాభాలు పొందుతున్నారు. ఔషధ తయారీలో విస్తృతంగా వినియోగించడం, ఎప్పుడూ మంచి ధర పలకుతుండడంతో రైతులు మునగ సాగు చేయడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు. ఈ మొక్కలు ఎప్పుడు నాటినా వేసవిలోనే పూతకు వస్తుంది. ఈ దశలో చెట్లకు కాయగూడు, కాయతొలుచు ఈగ సమస్యలు వస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ చీడలను సకాలంలో గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం



'దసరా' విజయం మాటల్లో వర్ణించలేని అనుభూతినిస్తున్నది. వెన్నెల పాత్రను ప్రేక్షకులు ఎంతగానో ఇష్టపడ్డారు. గతంలో నేను కొన్ని రస్టిక్ అండ్ రియలిస్టిక్ కథల్లో నటించాను. అయితే తెలుగులో తొలిసారి ఈ తరహా క్యారెక్టర్ చేయడం ఎంతో సంతృప్తినిచ్చింది.' - కీర్తి సురేష్



3

దర్శకుడు సుకుమార్ 'పుష్ప-3' (ది రూల్ బిగిన్స్) పేరుతో మూడో భాగానికి కూడా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి.



## మణిరత్నం, కమల్ సినిమాలో నయనతార?

దాదాపు 36 ఏళ్ల విరామం తర్వాత కమల్‌హాసన్-మణిరత్నం కలయికలో ఓ సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'కమల్‌హాసన్ 234' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్ర నిర్మాణంలో కమల్‌హాసన్, మణిరత్నం సైతం భాగస్వాములవుతున్నారు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతున్నది. కథానుగుణంగా ఈ చిత్రంలో ఇద్దరు నాయికలకు చోటుందని తెలిసింది. అందులో ఓ హీరోయిన్‌గా త్రిష పేరును ఖరారు చేశారు. గతంలో కమల్‌హాసన్, త్రిష కలిసి రెండు చిత్రాల్లో నటించిన విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో నయనతారను మరో నాయికగా ఎంపిక చేశారని తెలిసింది. ఈ విషయమై త్వరలో అధికారిక ప్రకటన రానుందని సమాచారం. మణిరత్నం దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'పొన్నియన్ సెల్వన్-2' ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకురానుంది.



## వెయ్యిమంది ఫైటర్స్‌తో 'గేమ్ చేంజర్' క్లైమాక్స్!

రామ్‌చరణ్‌తో శంకర్ పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్' రూపొందిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో రామ్‌చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారు. త్వరలో ఈ సినిమాకు సంబంధించిన క్లైమాక్స్ ఘట్టాలను తెరకెక్కించబోతున్నట్లు తెలిసింది. దాదాపు వెయ్యిమంది ఫైటర్స్ పాల్గొనగా భారీ స్థాయిలో యాక్షన్ ఎపిసోడ్‌కు రూపకల్పన చేస్తున్నారని సమాచారం. ఇందుకోసం హైదరాబాద్ శివారు ప్రాంతంలో రెండు భారీ సెట్స్‌ను తీర్చిదిద్దారని, దాదాపు నెల రోజుల పాటు క్లైమాక్స్‌ను చిత్రీకరించబోతున్నారని చెబుతున్నారు. శంకర్ శైలి లావిష్ మేకింగ్, భావోద్వేగాలతో ఈ క్లైమాక్స్ సినిమాకు ప్రధానాకర్షణగా నిలుస్తుందని చెబుతున్నారు.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## మాడ్రిడ్ ఓపెన్‌కు రఫెల్ నాదల్ దూరం

తుంటి గాయం నుంచి కోలుకుంటున్న స్పెయిన్ టెన్నిస్ స్టార్ రఫెల్ నాదల్ వచ్చే వారం ఆరంభం కానున్న క్లే కోర్టు టోర్నీ మాడ్రిడ్ ఓపెన్ నుంచి కూడా వైదొలిగాడు. గతంలో మాడ్రిడ్ ఓపెన్‌ను నాదల్ అయిదుసార్లు గెలిచాడు. "తుంటి గాయం వల్ల ఆరు నుంచి ఎనిమిది వారాలు ఆటకు దూరం అవుతాననుకున్నా. కానీ 14 వారాలు పట్టబోతోంది. వైద్య సిబ్బంది సలహాలను అనుసరిస్తున్నా. అయితే అనుకున్నంత వేగంగా కోలుకోలేకపోయా" అని నాదల్ చెప్పాడు. ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్లో ఆడుతుండగా గాయపడిన రఫా.. ఇండియన్‌వెల్స్, మియామి, మాంటెకార్లో, బార్సిలోనా టోర్నీల్లో బరిలో దిగలేకపోయాడు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

| లఖ్‌నవూ x గుజరాత్ | ముంబై x పంజాబ్ |
|---|---|
| లఖ్‌నవూ- మ.3.30 | ముంబై- రా.7.30 |

# కోహ్లీ మరో రికార్డ్

## ఐపీఎల్‌లో వందోసారి 30కి పైగా పరుగులు




ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అరుదైన రికార్డ్‌ని నమోదు చేశాడు. పంజాబ్ కింగ్స్‌తో మొహాలి వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో 47 బంతులాడిన కోహ్లీ 5 ఫోర్లు, ఒక సిక్స్ సాయంతో 59 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ మ్యాచ్‌కి ఆర్సీబీ కెప్టెన్‌గా కూడా వ్యవహరిస్తున్న కోహ్లీ.. ఓపెనర్ డుప్లెసిస్ (84)తో కలిసి తొలి వికెట్‌కి 137 పరుగుల భాగస్వామ్యం కూడా నెలకొల్పాడు. దాంతో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన బెంగళూరు టీమ్ 4 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ నమోదు చేసిన కోహ్లీ.. ఐపీఎల్‌లో 100 సార్లు 30+ స్కోరు చేసిన తొలి ప్లేయర్‌గా నిలిచాడు. 2008 నుంచి ఐపీఎల్ జరుగుతుండగా.. ఈ 16 ఏళ్లలో ఏ ప్లేయర్‌కీ కూడా ఈ రికార్డ్ సాధ్యం కాలేదు. సుదీర్ఘ ఐపీఎల్ కెరీర్‌లో 229 మ్యాచ్‌లాడిన విరాట్ కోహ్లీ 129.63 స్ట్రైక్‌రేట్‌తో 6903 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ కూడా కోహ్లీనే కావడం విశేషం. 2008 నుంచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్‌కి విరాట్ కోహ్లీ ఆడుతున్నాడు. ఇలా ఒకే జట్టుకి 16 ఏళ్ల పాటు ఆడిన ఏకైక ప్లేయర్‌గా ఇప్పటికే కోహ్లీ కొనసాగుతున్నాడు. ఆర్సీబీ తరఫున ఐదు సెంచరీలు బాదిన కోహ్లీ.. 603 ఫోర్లు, 229 సిక్సర్లు కొట్టాడు. అలానే బౌలింగ్ చేసి 4 వికెట్లు కూడా తీయడం కొసమెరుపు. కానీ.. బెంగళూరు టీమ్‌కి టైటిల్‌ని మాత్రం అందించలేకపోయాడు.

## రావుల చంద్రశేఖర్ రెడ్డి అద్వర్యంలో ఇఫ్తార్ విందు



నాగర్ కర్నూల్ పార్లమెంటు వనపర్తి నియోజకవర్గం ఉమ్మడి పెబ్బేరు మండలంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి ముస్లిం సోదరులకు స్థానిక జామియా మసీదులో ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , నాగర్ కర్నూల్ పార్లమెంటు టిడిపి అబ్జర్వర్ జక్కలి ఐలయ్య, నాగర్ కర్నూల్ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి.రాములు, అచ్చంపేట నియోజకవర్గ అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ టి. మోపతయ్య, నాయకులు గోల్డ్ బాలస్వామి, రాజశేఖర్, మాధవరెడ్డి, సీతార వెంకటేశ్వర్లు, డాక్టర్ ఆనంద్, డాక్టర్ అలిపీర్,పి. సుధాకర్ నాయుడు, నాగరాజు చారి, సీతారాం గౌడ్, కిషోర్ కుమార్ రెడ్డి,పి. యాదయ్య సాగర్, అఖిల్ చారి,రాము, ఆంజనేయులు, వనపర్తి టిడిపి నాయకులు నందిమల్ల అశోక్, అచ్యుత రామారావు, ఏర్పుల వెంకటయ్య, మహమ్మద్ దస్తగిర్, టిడిపి గౌస్, సయ్యద్ ఫజల్, బాలు నాయుడు, కొత్త గొల్ల శంకర్, అనిల్ , కమ్మరి శ్రీనివాసులు, ఘనపురం యాదయ్య , అమరేందర్, కొత్తకోట బాలయ్య నాయుడు, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



నాతో కలిసి 30సంవత్సరాలు పార్టీ కోసం ప్రయాణించిన రిజ్వాన అక్క మనవడు అబ్దుల్ వాహిద్ దారుణ హత్య నన్ను ఎంతగానో కలచివేసిందని సనత్ నగర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాట్రగడ్డ ప్రసూన అవేదన వ్యక్తం చేశారు. సనత్‌నగర్ లోని అల్లాపుద్దీన్, కోటి ప్రాంతంలోని కాలువలో అబ్దుల్ వాహిద్ అనే ఎనిమిదేళ్ల బాలుడి అతి కిరాతకంగా హత్య చేయడం చాలా దారుణం. నిన్న అమావాస్య రోజు కావడంతో బాలుడిని బలి ఇచ్చినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలంలో కూడా ఇలాంటి ఘాతకాలకు పాల్పడుతున్న వారినీ కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు.

రంజాన్ మాసం చివరిరోజున కోదాడ పెద్దమసీదులో ముస్లిం సోదరులకు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరి ముత్తినేని సైదేశ్వరావు ఇఫ్తార్ ఏర్పాటు చేసి ముస్లిం సోదరులకు పండ్లు, స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఉన్నం హన్మంతరావు, ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, పిడతల శ్రీనివాసరావు, సోమపంగు సహదేవ్, జోర్డాన్, చాంద్ పాషా, శేఖర్, ప్రసాద్, రమేష్‌లు పాల్గొన్నారు.





ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా అశ్వరావుపేట మండలంలో కావిడి గుండ్ల గ్రామాలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం చేయడం జరిగింది టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కట్రం స్వామి దొర, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి అంకుల్ వెంకటేశ్వరరావు, కావడి గుండ్ల గ్రామ శాఖ అధ్యక్షులు కొంచెం బుచ్చిరాజు, ఆ గ్రామం పెద్దకాపు సున్నం బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కాన్వాయ్‌పై వైసీపీ అల్లరిమూకల దాడి గర్హనీయం: కాసాని జ్ఞానేశ్వర్

ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌పై వైసీపీ అల్లరిమూకల దాడిని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ తీవ్రంగా ఖండించారు. చంద్రబాబును లక్ష్యంగా చేసుకొని చేసిన ఈ రాళ్ల దాడి నుంచి ఆయన తృటిలో తప్పించుకున్నా, రక్షణగా ఉన్న ఎన్ఎస్జీ కమెండో తీవ్రంగా గాయపడటం దారుణమన్నారు. ప్రతిపక్ష నేతపై దాడికి వైసీపీ ప్రభుత్వమే కారణమని, శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులు విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జడ్ ప్లస్ కేటగిరి భద్రత మధ్య ఉన్న మాజీ ముఖ్యమంత్రిపై వైసీపీ కార్యకర్తలు రాళ్లు విసిరి దాడికి దిగడం అధికార పార్టీ దౌర్జన్యానికి నిదర్శనమన్నారు. చంద్రబాబు పర్యటన సజావుగా సాగేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన పోలీసులు అల్లరిమూకలు వీరంగం సృష్టిస్తుంటే అదుపు చేయకపోవడం సహించరాని నేరమన్నారు. స్వయంగా మంత్రి మంత్రి ఆదిమూలపు సురేష్, ఆయన అనుచరులు రోడ్లపైకి వచ్చి చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్లు రువ్వుతూ దూసుకురావడం హింసాకాండను ప్రోత్సహించడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజని జ్ఞానేశ్వర్ విమర్శించారు.

## భక్తి శ్రద్ధలకు, నియమ నిష్ఠలకు రంజాన్ ప్రతీక

- కాసాని జ్ఞానేశ్వర్ శుభాకాంక్షలు



రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముస్లిం సోదరసోదరీ మణులకు శుభాకాంక్షలను (ఈద్ ముబారక్) తెలియజేశారు. భక్తి శ్రద్ధలకు, నియమ నిష్ఠలకు రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ పండగ మాసంలో చేపట్టిన నెల రోజుల ఉపవాస దీక్షల ద్వారా క్రమశిక్షణ, సహనం, దాతృత్వం, పవిత్ర జీవనం, సర్వమానవ సౌభ్రాతృత్వం లాంటి ఉత్తమ గుణాలు అలవర్చుకుంటారన్నారు. ఆధ్యాత్మిక, జీవన సాఫల్యానికి అవసరమైన సమస్త అంశాలు రంజాన్ మాసంతో ముడిపడి ఉన్నాయని అన్నారు. శనివారం జరిగే రంజాన్ పండుగను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం సోదరులకు కాసాని జ్ఞానేశ్వర్ సూచించారు.



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎన్నికైన సంధ్య పోగు రాజశేఖర్‌కు తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వల్లారపు శ్రీనివాస్ కుమార్ తన నివాసానికి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి మరోన్నో పదవులు పొందాలని అభినందించారు. సపోర్ట్ చేసిన శ్రీనివాస్ అన్న కృతజ్ఞతలు తెలియజేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో 5వ డివిజన్‌లలో ఉన్న తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కాత విజయ్ కుమార్, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షుడు చందర్ ముదిరాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర నాయకులు మహేందర్, డివిజన్ నాయకులు ప్రసాద్ రావు, మురళీకృష్ణ, లక్ష్మణ్ ముదిరాజ్, రాజేష్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రజల ముంగిట నాటి తెలుగుదేశం ప్రభుత్వ పాలన.. ఆగయ్య

కరీంనగర్ లోని 9,31వ డివిజన్ల నియోజకవర్గం కో ఆర్డినేటర్ కళ్యాడపు ఆగయ్య అద్వర్యంలో, ఎలిమిల్ల కిషన్, నందాల రాజయ్య ఆధ్వర్యాంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమ నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్ టి.రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు జరిగిన తీరును ప్రజలకు వివరించారు. అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి పంచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ ముఖ్యనాయకులు, కళ్యాడపు ఆగయ్య ఎలిమిల్ల కిషన్, నందాల రాజయ్య,ఏ.వరుణ్ కుమార్, సందబోయిన రాజేశం, ఇట్ల మల్లేశం, పుదరి మునేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.